# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



# వార్త

సోమవారం 22, మే 2023 16 పేజీలు




## వేసవి దుక్కులతో ప్రయోజనాలెన్నో

సారవంతంకానున్న నేల

భూ పొరల్లో పెరగనున్న తేమ శాతం

భూమికోతకు గురికాకుండా అడ్డుకట్ట

ముందస్తు ప్రణాళికతో పెరగనున్న పంట దిగుబడి

8లో..

## ఈ సర్కార్‌కు.. సమాధి కడదాం



**ప్రభాతవార్త ప్రతినిధి, ఖమ్మం:** స్కీముల పేరుతో భారీ స్కాములకు పాల్పడుతున్న సీఎం కేసీఆర్ సర్కారుకు సమాధి కట్టడానికి ప్రజలంతా కలసి రావాలని ఖమ్మం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి పిలుపునిచ్చారు. జిల్లా ప్రజల దీవెనలతో ఒక్క బీఆర్ఎస్ ఎమ్మెల్యేను కూడా అసెంబ్లీ గేటు తాకనివ్వమన్న మాటకు ఇప్పటికీ కట్టుబడి ఉన్నామని పునరుద్ఘాటించారు. ఆదివారం రాత్రి ఖమ్మంలో జరిగిన పొంగులేటి అభిమానుల ఆత్మీయ సమ్మేళన సభలో ప్రొఫెసర్ కోదండరాం, జూపల్లి కృష్ణారావులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పొంగులేటి మాట్లాడుతూ.. అటు సీఎం కేసీఆర్‌పై ఇటు జిల్లా మంత్రిపై ధ్వజమెత్తారు.

స్కాముల సీఎంను ఇంటికి పంపుదాం

కేసీఆర్ టక్కరి మాటలను బీసీలు నమ్మొద్దు

మట్టిని కూడా వదలని మంత్రి ఉండడం దురదృష్టకరం

మంత్రిని ఓడించడానికి నేనే అవసరం లేదు

ఖమ్మం ఆత్మీయ సమ్మేళన సభలో పొంగులేటి

2 లో..



## మెగా జాబ్ మేళాను ప్రారంభించిన.. మంత్రి పువ్వాడ

మొత్తం 150 కంపెనీలు, 8200 ఉద్యోగాలు

పలువురికి నియామక పత్రాలు అందజేత

సీపీ విష్ణును అభినందించిన మంత్రి పువ్వాడ



9లో..

## మంత్రిగా ఇదే గొప్ప.. సంతృప్తి

రెండు దశాబ్దాల కలను సాకారం చేసుకున్నాం

ఆశించి కాదు.. ఆలోచనతో చేశా

జర్నలిస్టు కాలనీకి రెండు కోట్ల నిధులు కేటాయింపు

అన్నిసౌకర్యాలు కల్పిస్తాం

టీయూడబ్ల్యూజే ఐజేయు అభినందన సభలో మంత్రి అజయ్



ఖమ్మం,ప్రభాతవార్త సీఎం కేసీఆర్ సహకారంతో జిల్లాలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని, కాగా మంత్రిగా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వడం గొప్ప సంతృప్తినిచ్చిందని మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ అన్నారు.

2 లో..



8లో..

## పట్టా భూముల్లో ట్రెంచ్ కొట్టారు

తమ పట్టా భూముల్లో ఫారెస్టు అధికారులు ట్రెంచ్ కొట్టారని 50 యేళ్లుగా గిరిజనులం సాగు చేసుకుని జీవనోపాధి పొందుతున్నామని మణుగూరు మండలం తొగ్గూడెం గిరిజనులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు వాళ్లు స్థానిక తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో తమ ఆవేదన వ్యక్తం చేశారు.



9లో..

## ఖమ్మం నగరంలో 27న నిరుద్యోగ మార్చ్

హాజరుకానున్న బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్

## గ్రూప్ 4 పరీక్ష నిర్వహణకు పరీక్షా కేంద్రాలు ఏర్పాటుపై ప్రతిపాదనలు అందజేయాలి

16లో..




# ఈ సర్కారుకు సమాధి కడదాం

**(మొదటి పేజీ తరువాయి..)**

స్కీముల పేరుతో భారీ స్కాములకు పాల్పడుతున్న సీఎం కేసీఆర్ సర్కారుకు సమాధి కట్టడానికి ప్రజలంతా కలసి రావాలని ఖమ్మం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి పిలుపునిచ్చారు. జిల్లా ప్రజల దీవెనలతో ఒక్క బీఆర్ఎస్ ఎమ్మెల్యేను కూడా అసెంబ్లీ గేటు తాకనివ్వమన్న మాటకు ఇప్పటికీ కట్టుబడి ఉన్నామని పునరుద్ఘాటించారు. ఆదివారం రాత్రి ఖమ్మంలో జరిగిన పొంగులేటి అభిమానుల ఆత్మీయ సమ్మేళన సభలో ప్రొఫెసర్ కోదండరాం, జూపల్లి కృష్ణారావులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పొంగులేటి మాట్లాడుతూ.. అటు సీఎం కేసీఆర్‌పై ఇటు జిల్లా మంత్రిపై ధ్వజమెత్తారు.

స్కాముల సీఎంను ఇంటికి పంపడానికి యువత తెలంగాణ ప్రజలు కంకణ బద్దులు కావాలని పిలుపునిచ్చారు. యువతకు నిరుద్యోగ భృతి, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ళ మాయమాటలు ఎన్నో చెప్పిన ముఖ్యమంత్రి ఇప్పుడు బీసీల పేర మాటల గారడీ చేస్తున్నారని విమర్శించారు. నిరుద్యోగులకు ఇస్తానన్న భృతి రూ. 3016 ముందు ఇచ్చిన తర్వాత ముఖ్యమంత్రి కొత్త పథకాల గురించి చెబితే ప్రజలు నమ్ముతారని అన్నారు. 2015లో డబుల్ బెడ్‌రూం ఇళ్ళకు ఐదు లక్షల రూపాయలు ఇస్తామన్న ముఖ్యమంత్రి ఇప్పుడు కేవలం మూడు లక్షల మాత్రమే ఇస్తానని చెప్పడం యువత నిరుపేద






ప్రజలను మోసగించడమేనని అన్నారు. రైతుబంధు వంటి సర్కార్ ముష్టికి రైతాంగం ఎదురుచూడటం లేదని పండిన పంటలకు కనీస గిట్టుబాటు ధరలు కావాలని కోరుకుంటున్నారని అన్నారు. కేసీఆర్ ప్రభుత్వం ప్రారంభించని ధరణి స్కీమ్ ఓ పెద్ద స్కామని, ప్రభుత్వ భూములను దోచుకోవడానికి కేసీఆర్ కుటుంబం కోసమే ధరణి పథకాన్ని పెట్టుకున్నారని విమర్శించారు. సీఎం కేసీఆర్ మాయమాటలు నమ్మి నిరుపేదలెవరూ ఉన్న గుడిసెలు కూల్చుకోవద్దని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే తమ బతుకులు మారుతాయని తెగించి పోరాడిన యువతకు పేపర్ లీకేజీ ద్వారా ఈ ప్రభుత్వం వెన్ను విరిచిందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలు మరోసారి సీఎం కేసీఆర్ టక్కరి మాటలు నమ్మడానికి సిద్ధంగా లేరని సర్కార్‌కు సమాధి కట్టడానికి ప్రజలంతా మానసికంగా సిద్ధమై ఉన్నారన్నారు.

జిల్లాకు చెందిన మంత్రి మట్టి గుట్టలను కూడా వదలలేదని, ఆయన అనుచరుల ఆగడాలతో ఖమ్మంలో స్థలాలకు కూడా భద్రత లేకుండా పోయిందని విమర్శించారు. మంత్రిని ఓడించాలంటే శ్రీనివాసరెడ్డే అవసరం లేదని, సమాన్య కార్యకర్తను నిలబెట్టినా ఖమ్మంలో గెలిపించుకుంటామని అన్నారు. అభివృద్ధి అంటే రోడ్లు, లైట్లు మాత్రమే కాదని ఎద్దేవా చేశారు. మంత్రి మాటలు విని తమ కార్యకర్తలను ఇబ్బంది పెడుతున్న అధికారులను రాష్ట్రంలో ఏ మూలన ఉన్నా వదలబోమని హెచ్చరించారు. మద్దినేని బేబీ స్వర్ణకుమారి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో నాయకులు తుళ్లూరి బ్రహ్మయ్య, మువ్వా విజయ్‌బాబు, పొంగులేటి ప్రసాద్‌రెడ్డి, పిడమర్తి రవి, పాయం వెంకటేశ్వర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జిలు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రిగా ఇదే గొప్ప సంతృప్తి

**(మొదటి పేజీ తరువాయి..)**

ఏదో ఆశించి జర్నలిస్టుల ఇండ్ల స్థలాల కోసం కృషి చేయలేదని, వారి కండ్లలో ఆనందం చూడాలని, వారి దశాబ్దాల కలను నెరవేర్చాలని పట్టుదలతో 23 ఎకరాలు కేటాయించడం జరిగిందని రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ తెలిపారు. దశాబ్దాల కాలంగా ప్రత్యక్ష, పరోక్షంగా జర్నలిస్టుల ఇబ్బందులను అతి దగ్గర నుంచి చూశానని వారి రెండు దశాబ్దాల కోరికను నెరవేర్చేందుకు సహకరించిన ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రులు కేటీఆర్, హరీష్‌రావులకు కృతజ్ఞతలు తెలుపుతున్నానని మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ తెలిపారు. ఆదివారం టీయూడబ్ల్యూజే ఐజెయు ఖమ్మం నగర కమిటీ ఆధ్వర్యంలో స్థానిక జడ్పీ సమావేశ మందిరంలో మంత్రి అజయ్ కృతజ్ఞతా పూర్వక అభినందన సత్కార సభ జరిగింది. సభకు ముందుగా మంత్రి అజయ్‌కు జర్నలిస్టులు ఘన స్వాగతం పలికారు. ఇల్లందు క్రాస్ రోడ్డు సమీపం నుంచి కోయ నృత్యాలు, డప్పు బృందాలతో వందలాది మంది జర్నలిస్టులు పూలాభిషేకం చేస్తూ సభా వేదిక వద్దకు తీసుకువచ్చారు. జిల్లా పరిషత్ ఆవరణలో ఉన్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్, జాతిపిత మహాత్మ గాంధీ విగ్రహాలకు మంత్రి అజయ్, జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్‌రాజ్ తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం నగర కమిటీ అధ్యక్షులు మైసా పాపారావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో మంత్రి అజయ్‌కుమార్ మాట్లాడుతూ ఖమ్మంలో అనేక దశాబ్దాలుగా పనిచేస్తున్న జర్నలిస్టులు కనీస స్థలానికి నోచుకోకపోవడం ఇబ్బందిగా భావించానని ఎలాగైనా నివాస స్థలాన్ని ఇప్పించాలని గత సంవత్సర కాలంగా వివిధ రూపాల్లో ప్రయత్నించానన్నారు. బీపీఎల్ కింద నివాస స్థలాలను కేటాయిస్తే కేవలం 70 గజాలు మాత్రమే వస్తుందని, అందుకనే దూరదృష్టితో కేసీఆర్ పేరిట సొసైటీని ఏర్పాటు చేయడం



జరిగిందన్నారు. తొలి దశలో ఐదు ఎకరాలను కేటాయించామని ముఖ్యమంత్రి కేసీఆర్ ఖమ్మం బహిరంగ సభలో జర్నలిస్టులకు ఇచ్చిన హామీ మేరకు మంత్రులు కేటీఆర్, హరీష్‌రావుల సహాయ సహకారాలతో ఈ నెల 18న కేబినెట్‌లో 23 ఎకరాల కేటాయంపుకు ఆమోదం లభించిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతాకుమారి, రెవెన్యూ ఇరిగేషన్ ఉన్నతాధికారులు కూడా పూర్తి సహాయ సహకారాలు అందించారని తెలిపారు. ఇండ్ల స్థలాల కోసం మూడు దశాబ్దాలుగా టీయూడబ్ల్యూజే ఐజెయు చేస్తున్న కృషి అభినందనీయమని అన్నారు. పలుమార్లు ఐజెయు నాయకులు ఇండ్ల స్థలాల సమస్యను తన దృష్టికి తీసుకువచ్చారని ఆయన తెలిపారు. సుడా నిధుల నుంచి రెండు కోట్ల రూపాయలను జర్నలిస్టుల కాలనీకి కేటాయిస్తున్నామని కార్పొరేషన్ నుంచి మౌళిక వసతుల కల్పన జరుగుతుందన్నారు. నిరభ్యతంరంగా జర్నలిస్టులు ఇండ్లు నిర్మిచుకోవచ్చని ఆయన తెలిపారు. ప్రభుత్వం కేటాయించిన ఇండ్ల స్థలాలను సద్వినియోగం చేసుకోవాలని మంత్రి అజయ్‌కుమార్ కోరారు. భవిష్యత్‌లో సైతం ఖమ్మం నగరాభివృద్ధిలో ఇదే రీతిలో కొనసాగుతుందని జర్నలిస్టులకు అన్ని విధాల ఈ ప్రభుత్వంఅండగా నిలబడుతుందని ఆయన తెలిపారు. రాష్ట్రంలో తొలిసారి జర్నలిస్టులకు 23 ఎకరాలు కేటాయంపజేయడం అది తన నియోజకవర్గం నుంచి జరగడం అత్యంత సంతోషాన్ని ఇచ్చిందన్నారు.

### అసాధ్యాన్ని సుసాధ్యం చేసిన ఘనుడు మంత్రి అజయ్ : రాంనారాయణ

అసాధ్యాన్ని మంత్రి అజయ్ సుసాధ్యం చేశారని యావత్ జర్నలిస్టు సమాజం ఆయనకు రుణ పడి ఉంటుందని టీయూడబ్ల్యూజే ఐజెయు రాష్ట్ర ఉపాధ్యక్షులు కె. రాంనారాయణ తెలపారు. మంత్రి అభినందన సభలో రాం నారాయణ మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో జర్నలిస్టులకు ఈ విధమైన భూ కేటాయింపులు జరగలేదని తెలంగాణ ఏర్పడిన తొలిసారి ఖమ్మం జిల్లా జర్నలిస్టులకు దక్కడం వెనుక మంత్రి ఆవిరళ కృషి, నిరంతర శ్రమ దాగి ఉన్నాయని, తాము ఆందోళనలు చేశామని గతంలో ఏ ప్రభుత్వం, ఏ మంత్రి కూడా ఈ విధంగా స్పందించలేదని మాటలో చూపారని రాంనారాయణ తెలిపారు. టీయూడబ్ల్యూజే ఐజెయు మంత్రికి అన్ని వేళలా వెన్నంటి నిలుస్తుందని, జీవితకాలం గుర్తుంచుకుంటామని రాంనారాయణ తెలిపారు. ఏనుగు వెంకటేశ్వర రావు అతిథులను వేదికపైకి ఆహ్వానించి ఈ సభలో జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు, మేయర్ పునుకొల్లు నీరజ, డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం, సుడా చైర్మన్ బచ్చు విజయ్‌కుమార్, యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యులు మాటేటి వేణుగోపాల్, జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్ష, కార్యదర్శులు ఆవుల శ్రీనివాసన, కనకం సైదులు, చెరుకుపల్లి శ్రీనివాస్, పరిటాల సత్యనారాయణ, గోగిరెడ్డి శ్రీనివాసరెడ్డి, అప్పారావు, శ్రీనివాస్, శ్రీనివాసరెడ్డి, యూనియన్ బాధ్యులు, వివిధ పత్రికల ప్రతినిధులు, వందలాది మంది జర్నలిస్టులు పాల్గొన్నారు. మంత్రి అజయ్‌కుమార్‌ను, రాష్ట్ర ఉపాధ్యక్షులు రాంనారాయణను జర్నలిస్టులు గజమాలతో సత్కరించారు.

# నేడు సీఎం ఛాంపియన్షిప్ క్రీడాట్రోఫీ జిల్లాస్థాయి పోటీలు

## జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

జనగామ పట్టణంలోని ధర్మకంచ మినీ స్టేడియంలో నేడు(సోమవారం) ముఖ్యమంత్రి జిల్లాస్థాయి పోటీలు ప్రారంభించనున్నట్లు జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య తెలిపారు. ఈనెల 15నుంచి 17వరకు మండలాల్లో నిర్వహించిన సీఎం కప్ క్రీడా పోటీలలో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు జిల్లాస్థాయి క్రీడలను నేటి నుంచి మూడురోజుల పాటు నిర్వహించి ఇందులో అత్యుత్తమ ప్రతిభ కనరబరిచిన క్రీడాకారులను గుర్తించి రాష్ట్రస్థాయి క్రీడలకు పంపించనున్నట్లు తెలిపారు. మండలాల్లో నిర్వహించిన చాంపియన్షిప్‌లో సెలెక్ట్ అయిన క్రీడాకారులు తమ ఆధార్‌కార్డు, పుట్టిన తేదీతో సహా ఉదయం 9గంటలకు స్టేడియంలో రిపోర్టు చేయాలన్నారు. నుటి నుంచి నిర్వహించే జిల్లాస్థాయి క్రీడా పోటీల్లో స్విమ్మింగ్, బాక్సింగ్, రెజ్లింగ్, హ్యాండ్‌బాల్, బాస్కెట్‌బాల్, తదితర క్రీడల్లో ఆసక్తి ఉన్న యువత ధర్మకంచలోని మినీస్టేడియంలో నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ క్రీడల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, స్టేషన్‌గన్‌పూర్ ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య, జడ్పీచైర్మన్ పాగాల సంపత్‌రెడ్డి హాజరవుతారని తెలిపారు.

# జీవో నెంబర్ 76 ప్రకారం పట్టాల పంపిణీ



## పారదర్శకంగా డబుల్ బెడ్ రూం ఇండ్ల పంపిణీ

## మున్సిపాలిటికి 30 కోట్లు మంజూరు

**భూపాలపల్లి, మే21, ప్రభాతవార్త**

భూపాలపల్లి పట్టణ అభివృద్ధి కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రూ. 30 కోట్లను విడుదల చేసినట్లు ఎంఎల్ఏ గండ్ర వెంకటరమణారెడ్డి తెలిపారు. పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా అద్యక్షురాలు గండ్ర జ్యోతితో కలసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ మాట్లాడుతూ భూపాలపల్లి నియోజక వర్గంలో పర్యటన సందర్భంగా రాష్ట్ర ఐటీ, మున్సిపల్ శాఖ మంత్రి కేటిఆర్‌ను మున్సిపాలిటి అభివృద్ధి పనుల కోసం రూ. 50 కోట్లు విడుదల చేయాలని కోరటం జరిగిందన్నారు. ఈ మేరకు స్పందించిన మంత్రి కేటిఆర్ రూ. 30 కోట్లు మంజూరు చేసినట్లు ఉత్తర్వులు జారీ చేయటం జరిగిందని వెల్లడించారు. భూపాలపల్లి నియోజక వర్గంను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో తీసుకుపోయేందుకు సహకరిస్తున్న సీఎం కేసిఆర్, మంత్రి కేటిఆర్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. భూపాలపల్లి జిల్లా కేంద్రంలో మెడికల్ కాలేజి, ఆయుష్ కాలేజి ఏర్పాటు చేసేందుకు సహకరించారని, అదే విధంగా పట్టణ అభివృది కోసం ఇప్పటికే నాలుగు కోట్లను విడుదల చేయగా మరో రూ. 30 కోట్లను కేటాయించటం జరిగిందని వివరించారు. భూపాలపల్లి ఔటర్ రింగ్ రోడ్డు కోసం ప్రవేట్ ఏజన్సీ ద్వారా సర్వే నిర్వహించటం జరుగుతుందని, త్వరలోనే వివరాలు వెల్లడిస్తామని ప్రకటించారు. ఆగస్టు చివరి నాటికి జిల్లా కలెక్టర్ కార్యాలయంను సీఎం కేసిఆర్ చేతుల మీదుగా ప్రారంభించుటకు పనులను వేగవంతం చేస్తున్నామని అన్నారు. జీవో నెంబర్ 76 ప్రకారం భూపాలపల్లి మున్సిపాలిటి పరిధిలోని సుభాస్‌కాలనీ, యాదవకాలనీ వాసులకు పట్టాలు పంపిణీ చేస్తామని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర శతాబ్ధి ఉత్సవాలను జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో జూన్ 2 నుండి 21వ తేదీ వరకు ఘనంగా నిర్వహించుటకు ఏర్పాట్లు చేస్తున్నామని వెల్లడించారు. సింగరేణి క్వార్టర్స్‌ను ఇతరులకు 400 క్వార్టర్స్ కేటాయిస్తున్నట్లు కొంత మంది చేస్తున్న ప్రచారంలో ఏ మాత్రం నిజం లేదని అన్నారు. డబుల్ బెడ్ రూం ఇండ్ల విషయంలో మొదటి దశ విజయవంతం అయినందున రెండవ దశ ఇండ్లను పారదర్శకంగా పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. కుల వృత్తులను ప్రోత్సహించటంలో భాగంగా తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించటం జరిగిందని, త్వరలో అట్టి కార్యక్రమం రాష్ట్రంలో చేపట్టడం జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అద్యక్షుడు కటకం జనార్ధన్, మున్సిపల్ చైర్‌పర్సన్ సెగ్గెం వెంకటరాణిసిద్ధూ, వైస్ చైర్మన్ కొత్త హరిబాబు, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్ తదితరులు పాల్గోన్నారు.

# కమ్యూనిష్టుగా మందడపు ప్రజల్లో చిరస్మరణీయుడు

**-మల్లారంలో వర్ధంతివేడుకల్లో సిపిఐ రాష్ట్రకార్యదర్శి'కూనంనేని'-చింతకాని,బోనకల్,మధిర మండలాల్లో పర్యటించిన కూనంనేని**



**మధిర,మే21ప్రభాతవార్త**

పేద బడుగువర్గాలు రైతులు కార్మికుల సమస్యలపై అలుపెరుగని ఉద్యమపోరాటాలను నిర్వహించి కమ్యూనిష్టు సిద్దాంతానికి కట్టుబడి తుదివరకు పనిచేసిన మందడపు నాగేశ్వరరావు ఈప్రాంత ప్రజల మనుసుల్లో సుస్థిరస్థానం పొందారని సిపిఐ రాష్ట్రకార్యదర్శి, మాజీ ఎమ్మెల్యేకూనంనేనిసాంబశివరావు పేర్కొన్నారు. మాజీ సిపిఐ జిల్లా నాయకుడు స్వర్గీయ మందడపు నాగేశ్వరరావు ద్వితీయవర్ధంతిసభ ఆదివారం మండల పరిధిలోని మల్లారం గ్రామంలో నిర్వహించారు. గ్రామంలో ఏర్పాటుచేసిన మందడపు కాంశ్యవిగ్రహానికి కూనంనేనితో పాటు రాష్ట్రనాయకుడు బాగంహేమంతరావు, జిల్లా కార్యదర్శి పోటుప్రసాద్, బెజవాడరవిబాబు లతో పాటు పలువురు హాజరై నివాళులర్పించారు. అనంతరం వర్ధంతిసభలో లో వారు మాట్లాడుతూ దేశంలో ప్రజల హక్కులను కాపాడుతూ, పేదవర్గాలకు, కార్మికకర్షకులకు రైతుకూలీలకు అండగా బూర్జువా ప్రభుత్వవిధానాలకు, ప్రజావ్యతిరేక చర్యలకు, చట్టాలకు వ్యతిరేకంగా కమ్యూనిష్టు పార్టీలు చేసిన చేస్తున్న పోరాటాల ఫలితంగానే ప్రస్తుతం అరకొరగానైనా ఆయా వర్గాలకు మేలు జరుగుతోందన్నారు. రాజ్యంలో ప్రజావ్యతిరేక పాలన, ప్రజలకు సమస్యలు ఉత్పన్నమైనంతకాలం కమ్యూనిష్టు పార్టీలు తమ పోరాటాన్ని కొనసాగిస్తాయన్నారు. కమ్యూనిష్టులు లేకుంటే పాలించే ప్రభుత్వాల నియంతృత్వం ఎలా ఉంటుందన్న దానికి నేడు దేశంలో రాష్ట్రంలో కొనసాగుతున్న ప్రభుత్వపాలనా విధానాలే నిదర్శనమన్నారు. కమ్యూనిష్టు ఉద్యమాలకు దేశస్వాతంత్ర్యపోరాటాలకు, తెలంగాణ సాయుధపోరాటం, మలిదశ తెలంగాణ ఉద్యమాలకు కేంద్రంగా ఉన్న మధిరప్రాంతంలో ముప్పయి ఏండ్లపాటు విద్యార్ధిదశ నుండి కమ్యూనిష్టు పార్టీ కార్యకర్తగా అంచలంచెలుగా ఎదిగిన మందడపు నాగేశ్వరరావు, ఆయన సతీమణి మందడపురాణి ఈప్రాంతంలో జరిగిన అనేక ప్రజాపోరాటాల్లో నిర్వహించిన పాత్ర అనిర్వచనీయమైనదన్నారు. ఆయన అడుగుజాడల్లో ప్రజాక్షేత్రంలో తుదివరకు కమ్యూనిష్టుగానే ఆయన ఆశయసాధనకు, ఈప్రాంత ప్రజలకు అండగా ముందుకుసాగేందుకు సిద్దమైన నాగేశ్వరరావు సతీమణి రాణి, కుమారులు ధర్మతేజ, ఫణితేజలకు ఎల్లవేళలా అండగా ఉంటామని నాయకులు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో సిపిఐ నాయకులు జమ్ములజితేంతర్‌రెడ్డి, పెరుమాళ్ళ పల్లిప్రకాశరావు, మడుపల్లిలక్ష్మన్, యంగల ఆనందరావులతో పాటు పలువురు పాల్గొన్నారు. గ్రామాల్లో పర్యటించిన కూనంనేని :చింతకాని, బోనకల్, మధిర మండలాల పరిధిలో నేరెడ, బ్రాహ్మణపల్లి, కలకోట, సిరిపురం, మధిర, మడుపల్లి, మల్లారం గ్రామాలలో కూనంనేని పర్యటించారు. పార్టీ కార్యకర్తలతో సమావేశాలను నిర్వహించిన ఆయన జూన్4న కొత్తగూడెంలో నిర్వహించనున్న పార్టీ మహాసభను విజయవంతం చేయాలని, భవిష్యత్ ఎన్నికల దృష్ట్యా పార్టీనిర్మాణాత్మక బలోపేతంపై దృష్టిసారించాలని ఆయన శ్రేణులను కోరారు.

# ఘనంగా రాజీవ్‌వర్ధంతి వేడుకలు



**మధిర,మే21ప్రభాతవార్త**

మాజీ ప్రధాని దివంగత రాజీవ్‌గాంధి వర్ధంతివేడుకలను శనివారం మండల, పట్టణ కాంగ్రెస్‌పార్టీ కమిటీల ఆధ్వర్యంలో మధిరపట్టణంలో గ్రామగ్రామాన ఘనంగా నిర్వహించారు. మధిరలోని పార్టీ కార్యాలయం కేశవ్‌భవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఆపార్టీ మండల కమిటి అధ్యక్షుడు సూరంశెట్టి కిశోర్‌తో పాటు నాయకులు రాజీవ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాలులర్పించారు. యువతే దేశానికి భవిష్యత్ అన్న నినాదంతో దేశంలో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీకి బాటలు వేసిన ఘనత రాజీవ్‌గాంధీదేనన్నారు. దేశ ప్రధానిగా ఐటి రంగంతో పాటు పారిశ్రామీకరణ, ఉపాధిరంగాలను అభివృద్ధి చేసే

ప్రణాళికాయుత నిర్ణయాలతో పాటు ప్రజాసంక్షేమానికి దేశభద్రతకు ఆయన తీసుకున్న పాలనాపర నిర్ణయాలు నేటి ప్రభుత్వాలకు మార్గదర్శకాలుగా నిలిచాయన్నారు. దేశం కోసం ప్రాణాన్ని కూడా త్యాగం చేసిన మహోన్నత వ్యక్తి రాజనీతిజ్ఞుడు రాజీవ్‌గాంధి అన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు కోనాధనికుమార్, తిరువేదులవెంకటేశ్వర్లు, దారాబాలరాజు, తలుపులవెంకటేశ్వర్లు, కర్నాటిరామారావు, మాగంప్రసాద్, జహంగీర్, పులిబండ్ల చిట్టిబాబు, పారుపల్లివిజయ్‌కుమార్, తూమాటినవీన్‌రెడ్డి, ఆదిమూలంశ్రీను, రాజేందర్, సందీప్, చక్రి, బిట్రఉద్దండయ్యలతో పాటు పలువురు పాల్గొన్నారు. జిలుగుమాడులో : మున్సిపాలిటీ పరిధిలోని జిలుగుమాడు గ్రామంలో మండల కాంగ్రెస్‌మాజీఅధ్యక్షుడు జవ్వాజిఆనందరావు, యూత్ నాయకుడు దొర్నాలవెంకట్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో సీనియర్ నాయకుడు జవ్వాజిఆనందరావు పాల్గొని నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన చేసిన సేవలను నాయకులు ప్రస్తుతించారు. రాజీవ్‌గాంధి తన చివరిశ్వాస వరకు దేశప్రగతికోసం కృషిచేసారన్నారు. గ్రామంలోని ప్రజలు రాజకీయాలకు అతీతంగా ఈకార్యక్రమానికి హాజరై రాజీవ్‌గాంధి విగ్రహానికి

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**తిరుమలగిరి 21 ప్రభాతవార్త**

తిరుమలగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదివిన 1984 పదవ తరగతి పూర్వ విద్యార్థులు సమ్మేళనాన్ని ఎస్ఎస్ఆర్ ఫంక్షన్‌హాల్లో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. చనిపోయిన తోటి విద్యార్థులకు శ్రద్ధాంజలి ఘటించి వారి కుటుంబాలకు ఆర్థికసాయం అందించారు. అనంతరం అప్పటి గురువులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు హుస్సేన్, భూపాల్‌రెడ్డి, అశోక్, దీనదయాళ్, మణికుమార్, చోల్లేటి రాములు, కాంతయ్య, వెంకన్న, గోవర్ధన్, పూర్వ విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో మహిళ మృతి

**కల్లూరు, మే 21, ప్రభాతవార్త**

కల్లూరు మండల పరిధిలోని ముచ్చవరం శివారు బాలాజీ నగర్‌లో ఆదివారం ఉదయం చింతపల్లి రామలక్ష్మి (45) అనే మహిళ ఆదివారం ఉదయం ఇంటి ముందు ఉన్న విద్యుత్ మోటార్‌కు ఆనుకుని ఉన్న జీ వైర్‌కు విద్యుత్ ఎర్త్ కావడంతో మంచినీటి కోసం మోటర్ వేయగా విద్యుత్‌షాక్‌కు గురై అక్కడికక్కడే మృతిచెందింది. ఆమెకు భర్త, ముగ్గురు పిల్లలు ఉన్నారు. భర్త ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. రామలక్ష్మి కుటుంబాన్ని సర్పంచ్ గంగవరపు శ్రీనివాసరావు, పంచాయితీ పాలకవర్గం, ప్రముఖులు సరాబు వెంకటేశ్వరరావు తదితరులు పరామర్శించి కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## రైలుకింద పడి గుర్తుతెలియని వ్యక్తిమృతి

**మధిర,మే21ప్రభాతవార్త**



మధిర జీఆర్‌పి రైల్వే పోలీస్‌స్టేషన్ పరిధిలోని తొండల గోపవరం-ఎర్రుపాలెం రైల్వేస్టేషన్ల మద్య కట్లేరుబ్రిడ్జి ప్రాంతంలో గుర్తుతెలియని రైలుకిందపడి గుర్తుతెలియని వ్యక్తి మృతిచెందిన సంఘటన ఆదివారం మధ్యాహ్నం జరిగింది. ఈసంఘటనకు సంబందించి అందిన సమాచారం మేరకు జీఆర్‌పి హెచ్‌సి సోపర్ల వేణుగోపాలరెడ్డి సంఘటనాస్థలానికి వెళ్ళి పంచనామా నిర్వహించారు. మృతుడు సుమారు(40) ఏళ్ల వయస్సు కలిగిన

వాడై ఉన్నాడని, ఇతని చేతిపై కృష్ణభగవానుడి పచ్చబొట్టు ఉన్నట్లు గుర్తించినట్లు తెలిపారు. ఇతనికి సంబందించిన ఎటువంటి ఆధారాలు లభించలేదని, మృతదేహాన్ని గుర్తించిన వారెవరైనా 9963641484, 9010226679 నెంబర్లకు ఫోన్‌చేసి సంప్రదించాలని హెచ్‌సి కోరారు. జీఆర్‌పి ఖమ్మం ఎస్ఐ కేసు నమోదుచేయగా, తాము దర్యాప్తు చేస్తున్నట్లు హెచ్‌సి వేణుగోపాల్‌రెడ్డి తెలిపారు.

# నేరాలు-దారుణాలు

## యువతిపై అదృశ్యం కేసు నమోదు

**గార్ల, మే21 ప్రభాతవార్త:**



కుట్టుమిషన్ వద్దకు వెళ్ళి వస్తానని ఇంటివద్ద చెప్పివెళ్ళిన ఓ యువతి అదృశ్యమైన సంఘటన మండల పరిధి పీక్లితండా గ్రామంలో ఆదివారం జరిగింది. ఎస్సై బాణోత్ వెంకన్న తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధి పీక్లితండా గ్రామానికి చెందిన గౌరిశెట్టి రమేష్ కుమార్తె ప్రత్యూష భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచలోని గురుకుల కళాశాలలో డిగ్రీ ప్రథమ సంవత్సరం చదువుతుంది. వేసవి సెలవులపై పీక్లితండా గ్రామానికి రావడం జరిగిందని, ఈక్రమంలో ఈనెల20వ తేదీ శనివారం సాయంత్రం సుమారు 4గంటల సమయంలో ప్రత్యూష కుట్టుమిషన్ వద్దకు వెళ్ళి వస్తానని ఇంట్లో చెప్పి రాత్రిసమయమైనా ఎంతకి రాకపోవడంతో తల్లిదండ్రులు గ్రామంలోని బంధువుల ఇండ్లల్లో వెతికినా ఆచూకి తెలియరాలెదని ఫిర్యాదులో పేర్కొంటు తండ్రి రమేష్ పోలీస్‌స్టేషన్ ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈమేరకు కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## మాజీప్రదాని రాజీవ్‌గాంధికి ఘననివాళి



**గార్ల, మే21 ప్రభాతవార్త:**

దివంగతనేత మాజీప్రధాని రాజీవ్‌గాంధికి మండల కాంగ్రేస్ పార్టి ఆద్వర్యంలో ఘననివాలి అర్పించారు. రాజీవ్‌గాంధి 32వ వర్ధంతి సందర్బంగా ఆదివారం మండల కాంగ్రేస్ పార్టి వర్కింగ్ ప్రసిడెంట్ తాళ్ళపల్లి కృష్ణగౌడ్ ఆద్వర్యంలో స్థానిక సీతంపేట రోడ్‌లోని రాజీవ్‌గాంధి కాంస్య విగ్రహానికి గార్ల2 ఎంపిటిసి పసుపులేటి సుజాత రామారావు, నాయకులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతు దేశప్రధాని హయాంలో రాజీవ్‌గాంధి మొట్టమొదటి సారిగా ఐటిరంగాన్ని ప్రవేశపెట్టి అభివృద్ధికి కృషిచేశారన్నారు. అంతేకాకుండా ఎన్నో ప్రభుత్వరంగ సంస్థలను స్థాపించి జాతికి అంకితం చేసి దేశాభివృద్ధికి పాటుపడటమే కాక నిరుద్యోగ నిర్మూలనకు ఎంతో కృషి చేశారని కొనియాడారు. ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని సాధనకోసం మనమందరం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో ఎంపిటిసి పసుపులేటి సుజాత, స్త్రీశక్తి జాతీయ అవార్డు గ్రహిత పార్టి నాయకురాలు శంషాద్‌బేగం, నాయకులు జెన్నయ్య, పసుపులేటి రామారావు, గంధసిరి నానిగౌడ్, వెంకటేశ్వర్లు, గుగులోత్ హరినాయక్, ఎర్రభద్రునాయక్, కొండపల్లి సత్యం, ప్రింద్రాల వెంకన్న, సుధాకర్, తదితరులున్నారు.

## ఘనంగా నివాళ్ళు అర్పించిన సిపిఐ



**గార్ల, మే21 ప్రభాతవార్త:**

మండల పరిధి రాంపురం గ్రామంలో గుండెపోటుతో మరణించిన గ్రామానికి చెందిన రేషన్ డీలర్ అజ్మీర సురేష్‌కు మండల సిపిఐ పార్టి ఆద్వర్యంలో ఘనంగానివాళ్ళు అర్పించారు. సిపిఐ జిల్లా కార్యదర్శి బి. విజయసారధి వైస్‌ఎంపిపి రాంపురం ఎంపిటిసి పార్టి రాష్ట్రసమితి సభ్యులు కట్టెబోయిన శ్రీనివాస్ నాయకులతో కలిసి ఆదివారం గ్రామంలో మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి శ్రద్దాంజలీ ఘటించి ఘనంగా నివాళ్ళు అర్పించారు. ఈసందర్బంగా కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలిపి మనోధైర్యం అందించారు. ఈకార్యక్రమంలో మండల కార్యదర్శి జంపాల వెంకన్న, వివిధ పార్టిల నాయకులు గుండా వెంకటరెడ్డి, దార్ల నగేష్, సింగు రమేష్, అమృతమ్మ, వెంకట నర్సమ్మ, ఎల్లంకి లాలు, తదితరులు ఉన్నారు.




## శ్రీభద్రకాళి అమ్మవారికి బంగారపు నేత్రాలు, కళ్యాణబొట్టు అందజేత

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం మండలప పరిధిలోని నడికూడి అడ్డరోడ్డు వద్ద ఉన్న శ్రీభద్రకాళి అమ్మవారి దేవాలయంలో వెలసి ఉన్న అమ్మవారికి భద్రాచలం వాస్తవ్యుడు రిటైర్డ్ ఎస్సై మల్లుల వెంకటరామారావు, చంద్రకళ దంపతులు ఆదివారం బంగారపు నేత్రాలు, బంగారపు కళ్యాణబొట్టు, పట్టుచీరను ఆలయ పురోహితులకు, ఆలయ సిబ్బందికి అందించారు. ఈ సందర్భంగా కుటుంబసమేతంగా రిటైర్డ్ ఎస్సై వెంకటరామారావు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పురోహితుడు యశ్వంత్‌శర్మ, అపకా శంకర్, అపకా రత్తమయ్య, రాముడు, కల్లూరివెంకటరమణ, తిరుపతిరావు, సోయం కోటేశ్వరరావు, సోయం సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## రైతుల అనుమతి లేకుండా మట్టి తోలకాలు

**-తన పొలంలో అక్రమంగా మట్టిని తరలించారంటూ ఓ రైతు ఆవేదన**

**-ఇష్టానుసారంగా సీతమ్మకరకట్ట పనులకు మట్టి తోలకాలు**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



రైతు అనుమతి లేకుండా పట్టా భూమిలో అక్రమంగా సీతమ్మకరకట్ట పనులకు మట్టిని తవ్వి తరలించడంపై ఓ రైతు ఆవేదన వ్యక్తం చేశాడు. వివరాలు ఇలా ఉన్నాయి. చిన్నబండిరేవు గ్రామానికి చెందిన పిట్ట పూర్ణచంద్రరావు అనే రైతుకు పెద్దనల్లబెల్లి రెవెన్యూ గ్రామంలో 61/6 సర్వే నెంబర్‌లో సుమారు 3 ఎకరాల విస్తీర్ణం కల భూమి ఉంది. అట్టి పొలంలో సుమారు అర ఎకరం విస్తీర్ణంలో మట్టిని 10 అడుగుల లోపు, 12 అడుగుల వెడల్పులో సీతమ్మప్రాజెక్టు కరకట్ట పనులు చేస్తున్న గుత్తేదారులు అక్రమంగా మట్టిని తవ్వి తరలించారంటూ ఆవేదన వ్యక్తం చేశాడు. మట్టితో పాటు పొలంలో ఉన్న సుమారు 20 తాటిచెట్లను తొలగించారని ఇష్టానుసారంగా మట్టిని అక్రమంగా తోలుకుండా రైతుల అనుమతి లేకుండా గుత్తే



దారులు ప్రవర్తిస్తున్నారని, రైతు తమ గోడును విలేకర్లకు వెలుబుచ్చు కున్నాడు. తన అనుమతి లేకుండా తనకు సంబంధించిన సొంత పొలంలో మట్టిని తోలడం వల్ల తీవ్రంగా నష్టపోయానని ప్రభుత్వ అధికారులు తనకు న్యాయం చేయాలంటే ఆయన విజ్ఞప్తి చేశాడు.

## రామాలయంలో నిత్యాన్నదానానికై భారీగా విరాళాలు

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించే నిత్యాన్నదాన పథకానికి శ్రీస్వామి వారి దర్శనార్థమై ఆదివారం విచ్చేసిన భక్తులు భారీగా విరాళాలు సమర్పించారు. వీరిలో ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పశ్చిమగోదావరి జిల్లాలోని తణుకుకు చెందిన అందె హరినాధబాబా రూ.1,01,116లు, హైద్రాబాద్‌లోని చందానగర్‌కు చెందిన బెల్లకొండ అలివేలమ్మ వారి కుటుంబసభ్యుల ద్వారా రూ.50వేలు దేవస్థాన అధికారులకు విరివిగా అందజేశారు. ఆదివారం శ్రీస్వామి వారి దర్శనార్థమై విచ్చేసిన వీరు దర్శనానంతరం ఈ విరాళాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా వేదపండితులు దేవస్థాన ఆవరణలోని శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో వేదాశీర్వచనం అందజేసి తీర్థప్రసాదాలు అందజేశారు.

## ప్రజాగర్జనను జయప్రదం చేయండి

**-గర్జన సభ గోడపత్రాలు విడుదల చేసిన రావులపల్లి రాంప్రసాద్**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో జూన్ 4వ తేదీన కొత్తగూడెంలో జరిగే ప్రజాగర్జన సభను విజయవంతం చేయాలని సీపీఐ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రావులపల్లి రాంప్రసాద్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. దుమ్ముగూడెం మండల పరిధిలోని రాయగట్ట గ్రామంలో ప్రజాగర్జన సభ గోడపత్రాలను ఆదివారం ఆయన విడుదల చేశారు. అనంతరం రావులపల్లి రాంప్రసాద్ మాట్లాడుతూ .. గిరిజనులు సాగులో ఉన్న పోడుభూములకు పట్టాలు ఇవ్వాలని, అర్హులైన ప్రతి కుటుంబానికి డబుల్‌బెడ్‌రూం ఇండ్లు మంజూరు చేయాలని, తెలంగాణ రాష్ట్రంలో ప్రవేశపెట్టినటువంటి సంక్షేమ పథకాలు రాష్ట్రమంతటా అమలు చేయాలని తదితర డిమాండ్‌లతో జూన్ 4వ తేదీన కొత్తగూడెంలోని ప్రకాశం స్టేడియంలో నిర్వహిస్తున్న ప్రజాగర్జన సభకు అదిక సంఖ్యలో కార్యకర్తలు తరలి రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ గర్జనతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు కనువిప్పు కలగాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు కల్లూరి వెంకటేశ్వర్లు, జిల్లా సమితి సభ్యుడు నోముల రామిరెడ్డి, బల్లా సాయికుమార్, మండల సహాయ కార్యదర్శి తాటిపూడి రమేష్, వీరమ్మ, సతీష్, రాధ, వంశీ, లక్ష్మి, జానకమ్మ, వీరయ్య, వెంకటేష్, సమ్మక్క, వెంకటమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## పాదచారులకు మజ్జిగ పంపిణీ

సారపాక, ప్రభాతవార్త ::

ఎండల తీవ్రత ఎక్కువగా ఉండడం వల్ల పాదాచారులకు ఎంతో కొంత సేవ చేయాలని అనే ఉద్ధేశ్యంతో సాకేతపురం, సారపాక గ్రామంలో ఎండల నడుస్తున్న వారికి 300ల లీటర్‌ల చల్లని మజ్జిగను ఉచితంగా పంపిణీ చేశారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్లాస్టిక్ డిస్పోజబుల్ గ్లాసులను నిషేధించారు. ఈ కార్యక్రమానికి దాతలు శ్రీశ్రీశ్రీ కనకదుర్గ దేవాలయ సేవా సమితి, గాంధీనగర్, సభ్యులు, బాధ్యులు ఎస్‌ఎస్‌కే శర్మ, శ్రీరామ్, శ్రీకాంత్, గణేష్, ఎస్.శ్రీనివాస్, గురుస్వామి, సాకేతపురి వర్తకసంఘం అధ్యక్ష, కార్యదర్శులు ఎం.వీ.సుబ్రహ్మణ్యం, వై.కామేశ్వరరావు, సిలువేరు వీరాంజనేయులు పాల్గొన్నారు.



## కన్నుల పండువగా రామయ్య కళ్యాణం

భద్రాచలంకల్చరల్ ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేలతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు.

## ఎస్సై మధుప్రసాద్‌కు పితృవియోగం

భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త :

భద్రాచలంటౌన్ ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న సి.హెచ్.మధుప్రసాద్ తండ్రి చంద్రుగొండ బాబు (67) తమ స్వగ్రామమైన వేలేరుపాడు మండలం చిగురుమామిడి గ్రామంలో అనారోగ్యంతో మృతిచెందారు. గత కొంతకాలం అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన ఇటీవల తన సోదరుడు గుండెపోటుతో మరణించడంతో తీవ్ర మనోవేదనకు లోనై శనివారం సాయంత్రం తుది శ్వాస విడిచారు. కాగా ఎస్సై మధుప్రసాద్‌ను వారి కుటుంబాన్ని పోలీసు అధికారులు, భద్రాచలం పట్టణ పురప్రముఖులు, రాజకీయ నాయకులు పరామర్శించి తమ ప్రగాఢ సంతాప సానుభూతిని తెలియజేశారు.

## రాజీవ్ గాంధీకు నివాళులు అర్పించిన కాంగ్రెస్ నాయకులు

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త:



భారతదేశ మాజీ ప్రధాని, భారత రత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని స్థానిక భద్రాచలం కూనవరం రోడ్‌లోని రాజీవ్ గాంధీ విగ్రహానికి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సరేళ్ళ నరేష్ నేతృత్వంలో పట్టణ కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఆడబాల వెంకటేశ్వరరావు, బలుసు నాగ సతీష్, సరెళ్ళ వెంకటేష్, యూత్ కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షులు చింతరేల సుధీర్, యూత్ కాంగ్రెస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎడారి ప్రదీప్, బలబద్రి మణి, కారుమంచి సతీష్, పులిదిండి సాగర్, సాయి, వెంకటేష్, మహిళా కాంగ్రెస్ నాయకులు పందాల సరిత, ఎస్‌కే వసీమా, ఎస్కే హసీనా, గౌరీ, మహిళా కాంగ్రెస్ కార్యకర్తలు, యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## మీ కోసం మేమున్నాం ఆధ్వర్యంలో 79వ వారం అన్నదానం

చర్ల ప్రభాతవార్త:

మీకోసం మేమున్నాం చర్ల వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వారాంతపు ప్రతీ ఆదివారం అన్నదానం 79వ వారం కార్యక్రమంలో భాగంగా జవ్వాది ఫణీంద్రకుమార్ నాయుడు జన్మదినోత్సవం సందర్భంగా అన్నదాతలు యామాల జగదీష్, గౌతమి సాయివల్లి, జవ్వాది వెంకటేశ్వరబాబు, భ్రమరాంబికా దేవిలతో ఆదివారం మధ్యాహ్నం పెట్టడం జరిగింది. గతంలో కూడా జవ్వాది కుటుంబం వారు ఎన్నో సేవా కార్యక్రమాలకు తన వంతు సహకారం అందిస్తుండడం ఎంతో హర్షదాయకమని పలువురు వక్తలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ నీలి ప్రకాష్, జవ్వాది మురళీకృష్ణ, ఉమ్మలేటి మల్లికార్జునరావు, దొడ్డి రమణారావు, మర్ల రాజా, దొడ్డి సూరిబాబు, సాయి, భద్రం తదితరులు తమ సేవలందించారు.

# 4న జరిగే ప్రజాగర్జనను జయప్రదం చేయండి

## -ప్రజలను ధగా చేస్తున్న బీజేపీ... మోడీ గద్దె దిగాలి...-సీపీఐ రాష్ట్రష కార్యదర్శి కూనంనేని సాంబశివరావు

<u>చింతకాని, మే 20, ప్రభాతవార్త :</u> దేశ ప్రజలను ధగా చేస్తున్న అసమర్ధత నరేంద్రమోడీ ప్రభుత్వం తక్షణమే గద్దె దిగాలని కార్పొరేట్ దిగ్గజాలకు తొత్తుగా మారి దేశ సంపదను దోచిపెడుతూ, మతం, కులం పేరుతో ప్రాంతాలు, ప్రజల మధ్య చిచ్చు పెడుతున్న బీజేపీకి 2024లో జరిగే సార్వత్రిక ఎన్నికలు చివరి ఎన్నికలని, కర్ణాటక ఎన్నికల ఫలితాలతో బీజేపీకి పతనం ప్రారంభమైందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. జూన్ 4న జరిగే ప్రజాగర్జన జయప్రదం కోరుతూ ఆదివారం మండల పరిధిలోని బస్వాపురం, కోదుమూరు, నాగిలిగొండ, నేరడ, ప్రొద్దుటూరు గ్రామాలలో కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరైన కూనంనేని మాట్లాడుతూ.... దేశంలో ప్రజలకు రక్షణ లేక ప్రమాదంలో పడ్డారని, దేశాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని, అందుకు సీపీఐ ముందు వరుసలో ఉండి ప్రజలను చైతన్యం చేస్తూ బీజేపీ హటావ్... దేశ్ కో బచావో అనే నినాదంతో పరిస్థితులను ప్రజలకు వివరించామన్నారు. అవినీతి పరులు, అక్రమార్కులు బీజేపీ పాలనలో పెరిగిపోయారని, వారంతా బీజేపీ ఆర్ఎస్ఎస్ శక్తులే అన్నారు. 40శాతం అవినీతిలో కూరుకుపోయిన కర్ణాటక ప్రభుత్వాన్ని అక్కడి ప్రజలు గద్దె దింపారని, దేశం మొత్తం ఇదే పరిస్థితి కొనసాగే పరిస్థితులు స్పష్టమవుతున్నాయని, ప్రజల్లో వ్యతిరేకత



మొదలైందని ఆయన అన్నారు. ఏటా 2కోట్ల ఉద్యోగాలు ఇస్తామని గద్దెనెక్కి బీజేపీ ఉద్యోగాలు కల్పించక పోగా ప్రభుత్వ రంగ సంస్థలను తెగనమ్మేందుకు సిద్ధమయ్యారని పేర్కొన్నారు. కార్మిక చట్టాలను రద్దు చేసి వారి హక్కులను కాలరాశారని చెప్పారు. అదాని, అంబానీల జపం చేస్తూ దేశాన్ని కారు చౌకగా కార్పోరేట్ల చేతల్లో పెట్టేందుకు కేంద్రంలో అధికారంలో ఉన్న మోడీ రంగం సిద్ధం చేసిందన్నారు. దేశాన్ని విచ్చినకర శక్తుల నుండి కాపాడుకోవాలంటే దేశవ్యాప్తంగా ఉన్న పార్టీలు ప్రజలు ఏకం కావాలని ఆయన పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులను ఆదుకోవాలని రూ. లక్ష రుణమాఫీ చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం సీపీఐ జాతీయ సమితి సభ్యులు భాగం హమంతరావు మాట్లాడుతూ... కర్ణాటక ఎన్నికలతో మార్పు మొదలైందని, ఇదే బాటలలో నడిచేందుకు దేశ ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. దేశంలో, రాష్ట్రంలో బీజేపీని తరిమికొట్టేందుకు సీపీఐ కంకణం కట్టుకుందని, అందుకు దేనికైనా సిద్ధమే అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా గత నెలలో నిర్వహించిన ప్రజాచైతన్య యాత్ర ఎంతో ఉత్సాహ భరితంగా సాగిందని, మండుటెండను సైతం లెక్కపెట్టకుండా బీజేపీ అవినీతి, అక్రమాలపై ప్రజాక్షేత్రంలో ఎండగట్టడంలో విజయం సాధించామని పేర్కొన్నారు. జూన్ 4న ప్రజాగర్జనకు చింతకాని మండలం నుండి వేలాదిగా కార్యకర్తలను కదిలించేందుకు పార్టీ శ్రేణులు శ్రమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, జిల్లా కార్యవర్గ సభ్యులు జమ్ముల జితేందర్‌రెడ్డి, కొండపర్తి గోవిందరావు, ఎస్‌కె జానిమియా, ఏపూరి రవీంద్రబాబు, మండల కార్యదర్శి పావులూరి మల్లికార్జున్, సహాయ కార్యదర్శులు దుసరి గోపాలరావు, అబ్బూరి మహేష్, జిల్లా సమితి సభ్యులు రాసాలా మోహన్‌రావు, కూచిపూడి రవి, సర్పంచ్ సుజాత, మండల నాయకులు మార్గం శ్రీను, నక్కనబోయిన కృష్ణ, చల్లగుండ్ల వెంకటేశ్వర్లు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు

<u>బోనకల్ ప్రభాతవార్త:</u>

మండల పరిధిలోని లక్ష్మీపురం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారత దేశ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 32వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. వర్ధంతి సందర్భంగా గ్రామంలో అన్నదాన కార్యక్రమం సర్పంచ్ నన్నక లక్ష్మి, సీనియర్ నాయకులు కిలారు చిన్న వెంకటేశ్వర్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. భారతదేశాన్ని అనేక రంగాల్లో అభివృద్ధి చేసిన ధృవతార, భారతదేశాన్ని ఒకే తాటిపై నిలిపిన వ్యక్తి స్వర్గీయ రాజీవ్ గాంధీ అని కొనియాడారు. తన చివరి ఊపిరి వరకు దేశం కోసం శ్రమించిన గొప్ప ధీరుడు రాజీవ్ గాంధీ అని అన్నారు. నిరుపేదలకు అండగా నిలిచిన ఆపద్భాంధవుడు, నవ భారత నిర్మాత, నవ యువతకు స్ఫూర్తి ప్రధాత రాజీవ్ గాంధీ అని కీర్తించారు. ఐటి రంగాన్ని అభివృద్ధి చేసిన మార్గదర్శకుడు అని ఈ సందర్భంగా నాయకులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు మర్రి రామారావు, యువజన కాంగ్రెస్ నాయకులు యంగళ గౌతమ్, పెద్దప్రోలు మురళి, మర్రి సీతారాములు, ఇరుగు రాజేష్, ఇరుగు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న రైతులు



<u>బోనకల్ ప్రభాతవార్త:</u>

మండలంలోని గోవిందాపురం, ఎల్ లక్ష్మీపురం, గార్లపాడు, తూటికుంట్ల గ్రామాల్లో కురిసిన అకాల వర్షాల వల్ల రైతులు కల్లలో ఆరబోసిన మొక్కజొన్నలను ఆదివారం ఉదయం లక్ష్మీపురం సొసైటీ చైర్మన్ మాధినేని వీరభద్రరావు స్వయంగా రైతులతో కలిసి పరిశీలించారు. అకాల వర్షాల వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సొసైటీ పరిదిలో సుమారు ఇప్పటికే 80 వేల బస్తాలు గన్ని సంచులు మన సొసైటీ పరిధిలోకి వచ్చాయని వీరభద్రరావు తెలిపారు. ఆదివారం వరకు 9 లారీల ద్వారా 5572 బస్తాలు ద్వారా సుమారు మూడు వేల క్వింటాలు మార్కెట్ వారికి ఎగుమతి అయినాయని తెలియజేశారు. ఇంకా ఇప్పటికి సుమారు పదివేల గల బస్తాలు కాటాలు అయ్యే కళ్ళల్లో ఉన్నాయని తెలిపారు. శనివారం రాత్రి కురిసిన అకాల వర్షాల వల్ల రైతుల ఆందోళనకు గురువుతున్నారని అన్నారు. ప్రభుత్వం, మార్క్ షేడ్ జిల్లా అధికారులకు జిల్లా ప్రజాప్రతినిధులకు ఇచ్చిన సహకారం వల్ల ఇప్పటికి అన్ని సౌకర్యాలు అందాయని సంతోషం వ్యక్తం చేసారు. కానీ అకాల వర్షాల వల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారని జిల్లా యంత్రాంగం ఇంకా లారీలు ట్రాన్స్పోర్ట్ అధికారులు కలిసి మా కేంద్రానికి ఎక్కువగా వచ్చేటట్లు కృషి చేయాలని అధికారులను కోరారు. ఈ సొసైటీ రైతులు ఏ ఇబ్బందులు వచ్చినా అందుబాటులో ఉండి పరిష్కారం కృషి చేస్తానని వీరభద్రం హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ తుళ్లూరి రమేష్, సొసైటీ డైరెక్టర్ షేక్ మదర్, పొన్నం అనంతమ్మ, తాత వీరయ్య, పాలకవర్గ సభ్యులు సొసైటీ సీఈఓ ఎన్.పుల్లారావు, కే.రవి, సిహెచ్ నాగేశ్వరరావు, మస్తాన్, నజీర్, రైతులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారం కోసమే ప్రజా గర్జన



<u>బోనకల్ ప్రభాతవార్త:</u>

రాష్ట్రంలో పేరుకుపోయిన సమస్యల పరిష్కరించడం కోసమే ప్రజా గర్జనను చేపట్టినట్టు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు తెలియజేశారు. బోనకల్ మండలంలోని బ్రాహ్మణపల్లి, రాయన్నపేట, మోటమర్రి గ్రామాల్లో పర్యటించిన ఆయన మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని అన్నారు. రాష్ట్రంలో నిరుపేదలకు ఇల్లు అందించే విషయమై రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇవ్వాల్సిన అవసరం ప్రభుత్వం మీద ఉందన్నారు. పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు పెంచి ప్రజల సొమ్మును ప్రజలకు కాకుండా కార్పొరేటర్ శక్తులకు కేంద్రం ఖర్చు చేస్తుందని, అందుకు ఆదానీ విషయమే ఉదాహరణ అన్నారు. రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకువెళ్లడానికి జూన్ 4న కొత్తగూడెంలో ప్రజా గర్జన పేరుతో భారీ బహిరంగా సభను నిర్వహించనున్నట్లు, ఆ బహిరంగ సభకు పార్టీ శ్రేణులు అందరూ హాజరై జయప్రదం చేయాలని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు భాగం హేమంతరావు, జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, జిల్లా కార్యవర్గ సభ్యులు జమ్ముల జితేందర్‌రెడ్డి, తోట రామాంజనేయులు, బోనకల్ మండల కార్యదర్శి యంగల ఆనందరావు, జిల్లా సమితి ఏనుగు గాంధీ, తూము రోషన్‌కుమార్, మండల నాయకలు కొంగర రామారావు, పారుపల్లి నరసింహరావు, జి.కృష్ణ, అకినా పవన్ పాల్గొన్నారు.

## రాజీవ్ గాంధీకు నివాళులు

<u>ఎర్రుపాలెం ప్రభాతవార్త:</u>

మండలంలోని మీనవోలు గ్రామంలో ఆదివారం భారత రత్న మాజీ ప్రధాని రాజీవ్ గాందీ వర్ధంతి సందర్భంగా వారి విగ్రహానికి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డి పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు బండారు నర్సింహారావు, శ్రీలం శ్రీనివాసరెడ్డి, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ జానీ భాషా, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు కుడుములు సుధాకర్‌రెడ్డి, నాయకులు అనుమోలు వెంకట కృష్ణారావు, దేవరకొండ శ్రీనివాసరావు, గూడేటి బాబురావు, దేవరకొండ ఏడుకొండలు, నంద్రు బాబురావు, గుంటి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## హెల్త్ కార్డుల పంపిణీ



<u>బోనకల్ ప్రభాతవార్త:</u>

మండల పరిధిలోని గోవిందాపురం గ్రామం నందు సజీవ సర్వీస్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో శ్రీరక్ష హస్పిటల్ వారి సారధ్యంలో రూ.3వేలు విలువ గల హెల్త్ కార్డులు దాదాపు 400 మందికిపైగా ఉచితంగా అందించారు. గ్రామంలో ప్రతి ఒక్కరూ సంపూర్ణ ఆరోగ్యమే ధ్యేయంగా ఈ కార్యక్రమం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ ఉమ్మనేని బాబు మాట్లాడుతూ.. గ్రామాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి అనేక మందికి ఉచితంగా హెల్త్ కార్డులు ఇవ్వడం గొప్ప విషయం అని, ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్న హస్పిటల్ సిబ్బందిని, సంస్థ కార్యక్రమాలను అభినందించారు. అనేక సేవలు చేస్తూ గ్రామంలో ఉచితంగా ఆరోగ్య సేవలు అందిస్తున్న గ్రామ నివాసి సజీవ సర్వీస్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు ఇరుగు నవీన్‌ను గ్రామస్తులు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కారంగుల చంద్రయ్య, డాక్టర్ దిషాన్, మాజీ సర్పంచ్ కళ్యాణపు వెంకటేశ్వరరావు, శ్రీరక్ష హస్పిటల్ సిబ్బంది నల్లమోతు వినయ్, కృష్ణమూర్తి, స్వాతి, సంధ్య, సజీవ సర్వీస్ ఆర్గనైజేషన్ సంస్థ సభ్యులు తగరం రమేష్, కొరివి వంశీ, ఆదిత్య, మదన్, పంచాయతీ సిబ్బంది, మంద వెంకటయ్య, నారపోగు రాము, గ్రామస్తులు తమ్మారపు లక్ష్మణ్, ఇరుగు నాగభూషణం, ఏసుపోగు బాబు, తమ్మారపు బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.



## రాజీవ్‌గాంధికి ఘననివాళి

<u>గార్ల, మే21 ప్రభాతవార్త:</u>

దివంగతనేత మాజీప్రధాని రాజీవ్‌గాంధి 32వ వర్ధంతి సందర్భంగా ఆదివారం మండల కాంగ్రేస్ పార్టి వర్కింగ్ ప్రసిడెంట్ తాళ్ళపల్లి కృష్ణగౌడ్ ఆద్వర్యంలో స్థానిక సీతంపేట రోడ్‌లోని రాజీవ్‌గాంధి కాంస్య విగ్రహానికి గార్ల2 ఎంపిటిసి పసుపులేటి సుజాత రామారావు, నాయకులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు. ఈకార్యక్రమంలో ఎంపిటిసి పసుపులేటి సుజాత, శంషాద్‌బేగం, జెన్నయ్య, పసుపులేటి రామారావు, గంధసిరి నానిగౌడ్, వెంకటేశ్వర్లు, హరినాయక్ పాల్గొన్నారు.




# ఘనంగా రాజీవ్‌గాంధీ వర్ధంతి వేడుకలు

*చండ్రుగొండ, మే 21 - (ప్రభాతవార్త):* చండ్రుగొండ మండల కేంద్రంలో స్వర్గీయ మాజీ ప్రధానమంత్రి రాజీవ్‌గాంధీ వర్ధంతి వేడుకలు ఆదివారం చండ్రుగొండ ప్రధాన సెంటర్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండలం నుంచి కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు సమక్షంలో రాజీవ్‌గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు. అదే విధంగా పులిహోర ప్యాకెట్లు అందజేసిన అనంతరం చండ్రుగొండ పీహెచ్‌సీలో రోగులకు పండ్లు, పాలు, బ్రెడ్ అందజేశారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ కొనకండ్ల వెంకటరెడ్డి మాట్లాడుతూ... పేదల కోసం తన ప్రాణాలను అర్పించిన మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్‌గాంధీ కలలను వారి కుటుంబ సభ్యులు రాహుల్‌గాంధీ ప్రియాంక గాంధీ సారథ్యంలో మళ్లీ అధికారంలోనికి రాబోతుందన్నారు. మొన్న జరిగిన కర్ణాటక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టినట్లే తెలంగాణ రాష్ట్రంలో కూడా ప్రజలు కాంగ్రెస్‌కు పట్టంకట్టబోతుందని అన్నారు. ప్రజలు మార్పు కోరుకుంటున్నారని, అధికార పార్టీ ఆగడాలను అరికట్టేందుకు ప్రజలు అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు. ఉదాహరణకు కర్ణాటకలో జరిగిన ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పే ఉదాహరణ అన్నారు. ఆ రాష్ట్రంలో నాయకులు కార్యకరనతలు పదవులు పక్కనపెట్టి కలిసికట్టుగా పార్టీని బలోపేతం చేసి గెలిపించిన విధంగానే మండలంలో కూడా నాయకులు, కార్యకర్తలు ఒకే వేదికపై చేరి పార్టీని బలోపేతం చేసి అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపిసానతమని అన్నారు. ఈ కార్యక్రమంలో గోవిందరెడ్డి, మాజీ ఎంపీపీ బాబు, నల్లమోతు రమణ, కేశబోయిన నరసింహారావు, బడుగు కృష్ణవేణి, బడుగు శంకర్, రామిశెట్టి వెంకటేశ్వర్లు, మనోహర్, రాములు, కృపాకర్, శ్రీను, సంకా శంకర్‌లు పాల్గొన్నారు.



## ట్రాక్టర్ పల్టీ ... బాలుడు మృతి
### - గ్రామంలో విషాదఛాయలు

*చండ్రుగొండ, మే 21 - (ప్రభాతవార్త):*



చండ్రుగొండ మండలంలో ట్రాక్టర్ పల్టీ కొట్టిన ఘటనలో బాలుడు మృతి చెందిన ఘటన చోటు చేసుకుంది. వివరాలిలా ఉన్నాయి... అయ్యన్నపాలెం గ్రామానికి చెందిన ఆలకుంట బాలగణేష్ (13) ఆదివారం స్నేహితులతో కలిసి బయటికి వెళ్లిన క్రమంలో అదే గ్రామానికి చెందిన ట్రాక్టర్ ఇటుక లోడుతో పోకలగూడెం పంచాయతీలో ఇటుక అన్‌లోడ్ చేసేందుకు వెళ్తున్న ట్రాక్టర్‌పై బాలగణేష్ వెళ్లాడు. అన్‌లోడ్ చేసి తిరుగు ప్రయాణంలో పోకలగూడెం గ్రామ శివారు హరిజనవాడ మూలమలుపు వద్ద ప్రమాదశాత్తు ట్రాక్టర్ అదుపుతప్పి పల్టీ కొట్టడంతో బాలగణేష్ ట్రాక్టర్ కింద పడ్డాడు. దీంతో బలమైన గాయాలు కావడంతో హుటాహుటిన కొత్తగూడెంకు తరలించారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. ఈ ఘటనపై ఎస్సై వివరణ కోరగా... ఆదివారం రాత్రి 8 గంటల వరకు పోలీస్ స్టేషన్ ఘటనపై ఎవరు ఫిర్యాదు చేయలేదని ఎస్సై తెలిపారు.

## మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ వర్ధంతి

*జూలూరుపాడు, మే 21 - (ప్రభాతవార్త):*




దేశ మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ దేశం కోసం చేసిన త్యాగాలు మరువలేనివని జూలూరుపాడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొడ్డు కృష్ణయ్య అన్నారు. ఆదివారం జూలూరుపాడు మండల కేంద్రంలో రాజీవ్‌గాంధీ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దేశం కోసం రాజీవ్‌గాంధీ చేసిన సేవలను కొనియాడారు. ఆయన అందించిన స్ఫూర్తితో ముందుకు సాగుతామన్నారు. లకావత్ లచ్చు నాయక్, చాపలమడుగు నరసింహారావు, పొందిల హరినాథ్ బాబు, తాళ్లూరు అచ్చయ్య, బానోత్ బాబు, భూక్యా హుస్సేన్, గోపు రామకృష్ణ, లకావత్ వినేష్, ధరావత్ సందా, ముత్తినేని, మాలోత్ నాగేష్, భూక్యా శ్రీను, బదావత్ సురేష్, బోడా వీరు, మాలోత్ జయరాం తదితరులు పాల్గొన్నారు.

## వెల్ఫేర్ ఆఫీసర్ ట్రైనీ పోస్టులకు రాత పరీక్ష

*కొత్తగూడెం, మే 21 - (ప్రభాతవార్త):*



సింగరేణి సంస్థలో ఖాళీగా ఉన్న 11 వెల్ఫేర్ ఆఫీసర్ ట్రైనీ ఇంటర్నల్ పోస్టుల భర్తీ కోసం ఆదివారం నిర్వహించిన రాత పరీక్ష ప్రశాంతంగా జరిగింది. పరీక్షా కేంద్రాన్ని డైరెక్టర్ (పా) బలరాం సందర్శించి పరిశీలించారు. కొత్తగూడెంలోని సింగరేణి మహిళా కళాశాల పరీక్ష కేంద్రాన్ని ఆయన సందర్శించి పరిశీలించారు. మొత్తం 672 మంది పరీక్ష రాయాల్సి ఉండగా 602 మంది పరీక్షకు హాజరయ్యారు. రాత పరీక్ష పూర్తిగా కంప్యూటర్ ద్వారా ఎటువంటి మానవ ప్రమేయం లేకుండా నిష్పక్షపాతంగా చట్టబద్ధంగా సెక్యూరిటీ, విజిలెన్స్, సీసీ కెమేరా కట్టుదిట్టమైన భద్రత నిఘా చర్యల మధ్య నిర్వహించడం జరిగిందన్నారు. ఆయన వెంట జీఎం పర్సనల్ బసవయ్య, జీఎం సెక్యూరిటీ ప్రసాదరావు, సీఎస్‌వో హనుమంతరావు, శశిధర్‌రాజు, డీజీఎం ధన్పాల్ శ్రీనివాస్, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి

*రాయపర్తి, మే 21, (ప్రభాతవార్త)*

మండలంలోని కొండూరు గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఒడె రామస్వామి, తొర్రూరు మున్సిపాలిటీ మాజీ కమీషనర్ గుండెబాబు, సోదరుడు గుండె చిరంజీవి, ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి, చికిత్స పొందుతూ మరణించగా ఆదివారం వారి అంతిమయాత్రలో రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి అండ్ ఆర్‌డబ్ల్యూఎస్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పాల్గొన్ని బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.

## విద్యుద్ఘాతంతో పంట దగ్ధం

*పర్వతగిరి, మే 21, (ప్రభాతవార్త)*

మండలంలోని చింత నెకొనకడ గ్రామంలో శనివారం రాత్రి ఈదురుగాలులు వీయడంతో కరెంటు వైర్ తెగిపడి గ్రామానికి చెందిన వీరారవు పిచ్చిరెడ్డి మొక్కజొన్న చేను దగ్ధమైంది. ఎకరంన్నర మొక్కజొన్న చేను దగ్ధమై మొక్కజొన్న కంకులు కాలిపోవడంతో సుమారు లక్ష రూపాయల వరకు నష్టం వాటిల్లిందని రైతులు తెలిపారు. ప్రభుత్వ పరంగా తనను ఆదుకోవాలని బాధితుడు కోరారు.

## నాకు న్యాయం చేయండి...
### - చీటింగ్ చేసిన చిట్‌ఫండ్ కంపెనీపై ఫిర్యాదు

*కొత్తగూడెం క్రైం, మే 21 - (ప్రభాతవార్త):* మంచి కమీషన్ వస్తుందని నమ్మించి చిట్టీలు కట్టించుకొని తీరా తాను చిట్టీ పాడిన తర్వాత తనకు రావాల్సిన నగదును ఇవ్వకుండా మోసం చేసిన అక్షర ఛిట్‌ఫండ్ కంపెనీ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని కొత్తగూడెం నేతాజీ మార్కెట్‌కు చెందిన లక్ష్మణ్ అగర్వాల్ త్రీ టౌన్ పోలీసులను ఆశ్రయించాడు. చిట్‌ఫండ్ కంపెనీలో పనిచేస్తున్న మేనేజర్ అనీల్ తమ కంపెనీలో చిట్టీలు వేస్తే మంచి లాభం ఉంటుందని చెప్పడంతో... ఆ డబ్బులు తన పిల్లలకు ఉపయోగపడతాయని ఆశపడి 2018 నవంబర్‌లో చిట్టీలు కట్టానని, 50 నెలలు అనగా రూ.25 లక్షలు వస్తుందని చెప్పారు. అదే విధంగా ప్రతీ నెలా కమీషన్ పోను రూ.50 వేలు చిట్టీలు కట్టానని, అయితే తాను 45వ నెలలో చిట్టీ పాడగా తనకు రావాల్సిన మొత్తం నగదు రూ.22,80,000 బదులు ఈ ఏడాది ఫిబ్రవరి నుంచి విడతల వారీగా 12 అక్షర చిట్‌ఫండ్ చెక్కులు, దాని మొత్తం రూ.21,45,556 తీసుకునే విధంగా ఖమనమం యాక్సిస్ బ్యాంక్ చెక్కులు ఇచ్చారు. అవన్నీ కాలం చెల్లినవి కావడం, తాను డబ్బులు డ్రా చేసేందుకు వెళ్లగా సదరు చెక్కులో సరైన నగదు లేదని చెప్పారు. దీంతో మరలా వచ్చి నిలదీయగా సదరు మేనేజర్ ఈ విషయాన్ని పర్సనల్ మేనేజర్ మనిష్, ఎండీ కొండలరావు, చైర్మన్ శ్రీనివాసరావులకు చెప్పాడు. వారు మరలా నువ్వు డబ్బుల కోసం వస్తే పెట్రోల్ పోసి తగలబెడతామని నన్ను బెదిరించారని, భయపడే తాను ఇన్ని రోజులు మౌనంగా ఉన్నానని, మరలా ధైర్యం తెచ్చుకొని ఈ నెల 20వ తేదీన మధ్యాహ్నం సమయంలో అక్షర చిట్‌ఫండ్ కంపెనీకి వెళ్లానని, అక్కడ మేనేజర్ గతంలో చెప్పినట్లుగా నాతో చెప్పి దాటవేశాడు. అయితే తనకు ఎలాగైనా న్యాయం చేయాలని, చిట్‌ఫండ్ కంపెనీ చీటింగ్ చేసిన విషయంలో అసలు దోషులైన ప్రీవియస్ మేనేజర్, ప్రజెంట్ మేనేజర్, ఆర్ఎం, ఎండీ, చైర్మన్లపై చర్యలు తీసుకోవాలని, తనకు న్యాయం చేయాలని ఫిర్యాదు చేశాడు. కొత్తగూడెం త్రీటౌన్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

### మేరు పరపతి సంఘం
## మండల కమిటీ ఎన్నిక

*రాయపర్తి, మే 21, (ప్రభాతవార్త)*

మేరు పరపతి సంఘం మండల కమిటీ ఎన్నిక ఆదివారం మండల కేంద్రంలో సభ్యుల సమక్షంలో నిర్వహించారు. మండలంలోని వివిధ గ్రామాలలో ఉండబడిన మేరు కులస్తుల మండల కమిటిని ఎన్నికల పరిశీలకుడు కే.విద్యాసాగర్, ఎన్నికల అధికారి శ్రీనివాస్, అడహాక్ కమిటీ కన్వీనర్ పెండ్యాల హరిప్రసాద్‌ల ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా బొమ్మదేని నారాయణ, ఉపాధ్యక్షులుగా గట్ల సదానందం ప్రధా కార్యదర్శి బామిదేవి కోటేశ్వర్, కోశాధికారిగా గూడూరు వెంకటేశ్వర్లు, 18 మంది కమిటీ కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఎన్నికైన అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి నారాయణ, కోటేశ్వర్‌లు మాట్లాడుతూ మా మీద నమ్మకం ఉంచి సంఘం అధ్యక్ష కార్యదర్శులుగా ఎన్నుకున్నందుకు కృతజ్ఞతలు అని సంఘం అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని వారు అన్నారు. గట్ల కిరణ్, చిన్న యాకాంబ్రం పాల్గొన్నారు.

# కార్యకర్తలే నా బలం... ప్రజలే నా దేవుళ్లు

**- సీఎం కేసీఆర్ మూడో సారి ముఖ్యమంత్రి కావడం ఖాయం**

**- ఎవరెన్ని కుట్రలు చేసినా వచ్చే ఎన్నికల్లో నేనే పోటీ చేస్తా**

**- ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు**









*కొత్తగూడెం, మే 21 - ప్రభాతవార్త:*
తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా కేసీఆర్ మూడోసారి కూడా సీఎం అవుతారని, ఎవరెన్ని కుట్రలు చేసినా కుతంత్రాలు పన్నినా వచ్చే ఎన్నికల్లో కొత్తగూడెం నుంచి పోటీ చేస్తానని కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని 4, 5, 27, 28, 29, 30, 31, 13, 14,15 వార్డుల్లోని రామాటాకీస్ ఏరియా కృష్ణ వెల్డింగ్ షాపు వదనద బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని ఆదివారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన పాల్గొని మాట్లాడుతూ... కార్యకర్తలే నా బలం అని, ప్రజలే నా దేవుళ్లని అన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ, కొత్తగూడెంలో ఎమ్మెల్యే వనమా గెలుపును ఆపే శక్తి ఎవరికీ లేదని అన్నారు. నియోజకవర్గంలో రూ.3 వేల కోట్లతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని చెప్పారు. ఈసారి జరిగే ఎన్నికల్లో కూడా తాను కొత్తగూడెం నియోజకవర్గం నుంచి పోటీ చేస్తానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వనమా రాఘవేందర్‌రావు, మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మీ, మున్సిపల్ వైస్ చైర్మన్ దామోదర్ యాదవ్, నాయకులు ఎంఏ రజాక్, కాసుల వెంకట్, కౌన్సిలర్లు కోలాపురి ధర్మరాజు, అఫ్జల్ ఉన్నిసా బేగం, అంబుల వేణు, పల్లపు లక్ష్మణ్, కో ఆప్షన్ సభ్యులు కనుకుంట్ల పార్వతి, దుంపల అనురాధ, నాయకులు కేకే శ్రీను, కొండా స్వామి, పోస్టాఫీస్ వాసు, నాగేందర్, టీబీజీకేఎస్ నాయకులు కాపు కృష్ణ, శ్రీనివాస్‌రెడ్డి, వలస కుమార్,పిల్లి కుమార్, సంధ్య, అశోక్, మున్న, ఈశ్వర్, బొందుగుల శ్రీధర్, రెహమాన్, సాబీర్, మాదా శ్రీరాములు, వరప్రసాద్, మెరుగు అనసూయ, గాయత్రి, నక్క సృజన, దుర్గాబాయి, కర్రీ అపర్ణ, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.




## కార్పోరేట్ కాలేజీల్లో ప్రవేశాలకు ధరఖాస్తుల ఆహ్వానం

*కొత్తగూడెం ఎడ్యుకేషన్, మే 21 - ప్రభాతవార్త:*
జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ జిల్లా ఆధ్వర్యంలో నిర్వహించనున్న కార్పోరేట్ కాలేజీల ప్రవేశం కోసం ఈ ఏడాది పదవ తరగతిలో 7.0 జీపీఏ, పై గ్రేడ్‌లు సాధించిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈబీసీ, మైనార్టీ, డిజేబుల్ గ్రామీణ ప్రాంత విద్యార్థులు వెబ్‌సైట్‌లో ధరఖాస్తు చేసుకోవాలని, ఈ నెల 22వ తేదీ నుంచి వచ్చేనెల 3వ తేదీ వరకు అవకాశం ఉందని జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి అధికారిణి అనసూర్య ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ ఎయిడెడ్, ఆశ్రమ, ప్రభుత్వ వసతి గృహాలు, ప్రభుత్వ గురుకుల పాఠశాలలు, కేజీబీవీ పాఠశాలలు, నవోదయ, కేంద్రీయ విద్యాలయాల్లో ఉత్తీర్ణులైన విద్యార్థులు మాత్రమే అర్హులని, అర్హత కలిగిన విద్యార్థులు తప్పనిసరిగా గడిచిన ఏడు సంవత్సరాల స్టడీ సర్టిఫికెట్‌లు అప్‌లోడ్ చేయాలని చెప్పారు.

## శిలాఫలకమే శిలలా నిలిచింది...

**- బస్టాండ్ బతుకును బాగు చేసేది ఎవరు**

**- బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్**

*కొత్తగూడెం టౌన్, మే 21 - ప్రభాతవార్త:*
నవ్వి పోతారు గాక నాకేంటి.. సిగ్గు అనే విధంగా అధికార బీఆర్ఎస్ పార్టీ తీరు ఉందని బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ ఆరోపించారు. ఆదివారం ఆయన పాల్వంచ పట్టణంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఈ ఏడాది రవాణాశాఖా మంత్రి, జిల్లా ఇంచార్జి మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ జనవరి 5వ తేదీన రూ.41 లక్షలతో పాల్వంచ బస్టాండ్ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారని అన్నారు. శంకుస్థాపన జరిగి నాలుగు నెలలు గడిచిన నేటికీ పనులు ప్రారంభించకపోవడంలోని ఆంతర్యమేంటని ప్రశ్నించారు. ఈ జాప్యం వల్ల వచ్చే వర్షాకాలంలో సైతం ప్రజలు ఇబ్బందులు పడాల్సి వస్తుందని అన్నారు. ఈ పనులను ఎప్పుడు వమోం లభిస్తుందని ఆయన సూటిగా ప్రశ్నించారు. అభివృద్ధి అంటే కేవలం శిలాఫలకాలను చూసూనత మురిసిపోతే సరిపోదని, పనులు కూడా జరగాలన్నారు. పాల్వంచ ప్రజలకు అన్ని సౌకర్యాలు ఉన్న ఒక బస్టాండ్‌ను సైతం రవాణా శాఖా మంత్రిగా, జిల్లా ఇంచార్జి మంత్రిగా ఉన్న పువ్వాడ కానీ, స్థానిక ఎమ్మెల్యే వనమా కానీ ఇవ్వలేకపోయారని ఇది ఏమీ దౌర్భాగ్యమని ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం రూ.41 లక్షల మరమ్మతు పనులకే దిక్కు దివానం లేకుండా పోయిందని, ఇది ఎంత వరకు సమంజసమన్నారు. స్థానిక ఎమ్మెల్యే వనమా ఉండే పాల్వంచ పట్టణంలోనే అభివృద్ధి దారుణంగా ఉందని, పాల్వంచ బస్టాండ్‌లో ఉన్న సమస్యలపై తాను అనేకమార్లు జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లామని చెప్పారు. పాల్వంచ బస్టాండ్‌లో నీళ్లు నిలిచి ఉండటాన్ని చూసి మొక్కలు నాటిన సందర్భాన్ని ఆయన గుర్తు చేశారు. ఇకనైనా అధికారులు సనపందించి పాల్వంచ బస్టాండ్ మరమ్మతులు చేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సాయి, కేతిని కుమారి, ఏడెల్లి మార్తమ్మ, ఎర్రంశెట్టి రాజేశ్వరి, మంజు, గుంజ సరోజ తదితరులు పాల్గొన్నారు.




## పాల్వంచ పట్టణ, మండల మున్నూరు కాపు సంక్షేమ సంఘం కార్యాలయం ప్రారంభం

**- పాల్గొన్న కాంపెల్లి కనకేష్ పటేల్**

*పాల్వంచ, మే 21 - ప్రభాతవార్త:*
పాల్వంచ పట్టణంలోని నటరాజ్ సెంటర్‌లో పాల్వంచ పట్టణ, మండల మున్నూరు కాపు సంక్షేమ సంఘం అద్యక్షుడు కాంపెల్లి కనకేష్ పటేల్ ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పాల్వంచలో మున్నూరు కాపు కార్యాలయం ఏర్పాటు చేసుకొని ప్రారంభించుకోవడం చాలా మంచి పరిణామం అని, గతంలో పాల్వంచలో 30 సంవత్సరాల క్రితం మున్నూరు కాపు కార్యాలయం ఉండేదని, తరువాత కొన్ని రోజులకే ఆ యొక్క కార్యాలయం తీసివేశారని ఇప్పుడు ఇలా ప్రారంభించుకోవడం చాలా సంతోషకరమని అన్నారు. ఈ కార్యాలయం ప్రస్తుతం కిరాయి బిల్డింగ్‌లో ఏర్పాటు చేసుకున్నామని, రానున్న రోజుల్లో అందరి సహకారంతో సొంతంగా స్థలం ఏర్పాటు చేసుకొని మున్నూరు కాపు కల్యాణ మంటపం, కార్యాలయం ఏర్పాటు చేసుకుందామని అన్నారు. ప్రతీరోజు ఉదయం 8 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు కార్యాలయం అందుబాటులో ఉంటుందని, ఎవరికి ఏ సహాయం కావాలన్నా తమ కార్యాలయానికి రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో చింతా నాగరాజు, ఆకుల ఆనంద్, మద్దుల వీరమోహన్‌రావు, బాలినేని సత్యనారాయణ, తోట మల్లేశ్వరరావు, వీసంశెట్టి విశ్వేశ్వరరావు, మేడిశెట్టి సాంబశివరావు, బాలినేని వీరయ్య, తోట ప్రవీణ్ పటేల్, ధర్మపురి నాగేశ్వరరావు, గంగారపు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా రాజీవ్‌గాంధీ వర్ధంతి వేడుకలు

*కొత్తగూడెం టౌన్, మే 21 - ప్రభాతవార్త:*



రాజీవ్‌గాంధీ వర్ధంతి వేడుకలను జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. టీపీసీసీ జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాలులర్పించారు. భారతదేశ 6వ ప్రధానమంత్రిగా అతి తక్కువ వయసులో కేవలం 40 సంవత్సరాల వయస్సులో ప్రధాన మంత్రిగా బాధ్యతలు నిర్వహించారని అన్నారు. దేశాన్ని అనేక రంగాల్లో అభివృద్ధి చేసిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాయల శాంతయ్య, ఆంతోటి పాల్, జలీల్, కాలం నాగభూషనం, సుబ్బారెడ్డి, జరీనా, అక్బర్, కలిపాక సత్యనారాయణ, సారంగపాణి, పుల్లూరి కుమార్, తుంపురి వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు

*పినపాక ప్రభాతవార్త:*
మాజీ ప్రధాని, భారతరత్న రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గొడిశాల రామనాధం ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. మండల పరిధిలోని ఇ బయ్యారం గ్రామంలో గల రాజీవ్ గాంధీ విగ్రహానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం రామనాధం మాట్లాడుతూ.. భారతదేశాన్ని అభివృద్ధి పథంలో ముందుకు సాగేలా ఆనాటి దేశ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ ఎన్నో విప్లవాత్మకమైన ఆర్థిక ప్రణాళికలు రూపొందిచండం జరిగిందని ఆయన అన్నారు. పినపాక మండల రైతు కిసాన్ సెల్ అధ్యక్షులు ఏలూరి వెంకటేశ్వర రెడ్డి, పినపాక నియోజకవర్గం మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి.బసీరుద్దీన్, మండల కార్యదర్శి జక్కా వెంకటేశ్వర్లు, మండల ముస్లిం మైనార్టీ సెల్ అధ్యక్షులు మదర్, తదితరులున్నారు.

# వేసవి దుక్కులతో "ప్రయోజనాలెన్నో"

**సారవంతం కానున్న నేల**

**భూ పొరల్లో పెరగనున్న తేమ శాతం**

**భూమికోతకు గురికాకుండా అడ్డుకట్ట**

**ముందస్తు ప్రణాళికతో పెరగనున్న**

**పంట దిగుబడి**



కరకగూడెం,ప్రభాతవార్త:

రెండు నెలల్లో వానా వానాకాలం సీజన్ ప్రారంభం కానుంది.రైతాంగం ఇప్పటి నుంచే సాగు సన్నాహాలు చేసుకుంటే మేలు.ముందస్తు ప్రణాళికలతో అధిక దిగుబడులు మంచి లాభాలు పొందే అవకాశం ఉంది.భూసార పరీక్షలు, వేసవి దుక్కులు,చేను చదును,విత్తనాల ఎంపిక,విత్తన శుద్ధి,ఎరువుల వాడకం,పంటకు అనుగునంగా భూమిని సిద్ధం చేయడం తదితర పనులను ఒక ప్రణాళిక ప్రకారం చేపడితే అధిక దిగుబడులు సాదించోచ్చు, వర్షాలు పడేవరకు చూసి పనులను ప్రారంభించుకునే కంటే ముందు చూపుతో సాగుకు సన్నద్ధం చేసుకుంటే ఆశించిన దిగుబడులు పొందవచ్చు,

**ఎండాకాలంలో లోతుగా దున్నాలి :** వానాకాలం సాగుకు నెల రోజులు వేసవి దుక్కులు దున్నకోవాలి కానీ చాలామంది రైతులు పంటకోత అనంతరం పోలాన్ని అలానే వదిలేస్తారు.దీంతో తొలకరి వానలు పడగానే నీరు భూమిలోకి ఇంకి పోకుండా బయటకు వెళుతోంది వర్షాలకు ముందే భూమిని దున్నడం వల్ల తొలకరి వర్షాలు పడగానే నీరుభూమిలోకి ఇంకి భూమి కోతకు గురికాకుండా ఉంటుంది.దుక్కులు దున్నడంతో భూమి పై పొరలు కిందికి,కింది పొరలు తిరగ బడి నేల సారవంతంగా మారుతుంది.35నుంచి 40 సెంటీమీటర్ల లోతుగా దుక్కి దున్నడం వల్ల భూమిలో గటిటన పొర పగిలి నేల బాగా గుల్ల బారుతుంది.ఇలా భూమిలో తేమ శాతం పెరిగి భూసారం అభివృద్ధి,పురుగులు,తెగుళ్ల యాజమాన్యం కలుపు మొక్కలు నివారణ వగేరా ప్రయోజనాలు సమకూరుతాయి.వేసవి దుక్కులు దున్నే ముందు పశువుల పెంట,కంపోస్టు ఎరువు,మట్టిని వెదజల్లడం ద్వారా సారవంతమైన పంట దిగుబడితోపాటు తేమ శాతం పెరుగుతోంది.

**సాలుకు అడ్డంగా దున్నటం వలన ప్రయోజనం : .** వేసవి దుక్కులు లోతుగా,వాలుగా,అడ్డంగా దున్నుకోవాలి వాలుకు అడ్డంగా దున్నుకోవడం వల్ల వాన నీరు భూమిలోకి ఇంకేందుకు అనుకూల పరిస్థితి ఏర్పడుతుంది.భూమికూడా ఎక్కువ తేమను గ్రహించి నిల్వ చేసుకునే సామర్థ్యం పెరుగుతుంది.వేసవి దుక్కులు దున్నే ముందు పొలంలో గొర్రెలు,పశువుల మంద తోలండం వల్ల అవి విసర్జించిన వ్యర్తాలు భూమిలోకి చేరి సేంద్రియ ఎరువుగా తయారవుతుంది.పలితంగా భూసారం వృద్ధిలోఓ ఎంతగానో ఉపయోగ పడుతంది.సాదారణంగా రైతుల పంట చేతికందగానే పంటనుంచి వచ్చే ఎండు ఆకులు,చెత్త కాల్చివేయకుండా అవకాశమున్న వారు లోతుగా దుక్కులు దున్నాలి.దీంతో చెత్తచెదారం ఎండు ఆకులు.నేలపొరల్లో కలిసి పోయి ఎరువుగా మారి భూసారం పెరుగుతుంది.పంటకు కావల్సి న పోషక పదార్థాలు పుష్కలంగా లభిస్తాయి.

**చీడపురుగులకు సైతం చెక్ :** వేసవిలో చాలావరకు భూమి ఖాళీగా ఉంటుంది.అలాంటి సమయంలో పంట లను ఆవించే అనేక రకాల పురుగులు పంటకోత దశల్లో వాటి నిద్రావస్థ దశలను నేల ,చెత్త చెదారం,కొయ్య కాడల్లో గడుపుతాయి. తెగుళ్లను కలుగజేసే శిలీంద్రాలు తదితరమైనవి భూమిలోపల ఆశ్రయం పొందుతాయి,వీటి శిలీంద్ర బీజాలు భూమిలోని చీడ పురుగుల కోశాలు, లార్వా, గుడ్లను, పక్షులు, కొంగలు,కాకులు,తిని వాటిని నావనం చేస్తాయి.అదే విధంగా వేసవి దుక్కుల వల్ల భూమి లోపల పోరల్లో ఉన్న శిలీంద్ర బీజాలు మట్టితో పాటు నేలపైకి వస్తాయి.బయట అదిక ఉష్ణోగ్రతలకు అవి చనిపోతాయి.

**మట్టి పిరీక్షలు చేయించండం వలన కలిగే లాభాలు :** మనషిలో వ్యాధి నిర్ధారణకు ఏ విధంగానైతే రక్త,మూత్ర పరీక్షలు అవసరమో పంటలకు కూడా భూసార పరీక్షలు అంతే అవసరం భూసార పరీక్షలకు ముందు మట్టి నమూనాలు సరైన పద్దతిలో తీసకోవాలి.భూమిలో సారం ఎంత వరకు ఉంది.ఎలాంటి విత్తనాలు,ఎంత మోతాదులో ఎరువులు విడాలి అనేది తెలుసుకోవడానిక భూసార పరీక్షలు కీలకం.ఫలితాల ఆదారంగా పంటలనుత విత్తుకోవాలి.దీంతో భూమిలో సూక్ష్మ,స్థూల పోషకాల లోపాలు,మోతాదు పద్దతిలో ఎరువుల వాడకం ద్వారా అదనపు ఖర్చులు తగ్గించుకునే వీలుంది.భూమిలో భాస్వరం వినియోగాన్ని బట్టి పంటలను ఎంపిక చేసుకోవాలి.ఇసుక నేలలు,బంకమట్టి నేలలు తధితర నేలలకు అనుగునంగా పంట విత్తుకోవడంతో ఆశించిన దిగుబడులు పొందచ్చు.

**రైతులు వేసవిలోనే దుక్కులు దున్నుకోవాలి.**
**వ్యవసాయ శాఖ అధికారి చటర్జి**

వేసవిలో దుక్కులను లోతుగా దున్నకోవడం వల్ల రైతులకు వర్షాకాలంలో మంచి ఫలితాలు వస్తాయి.ఎండాకాలంలో సేంద్రియ ఎరువులను పోలాల్లో జల్లితే పంటల దిగుబడి బాగా వస్తుంది.సాగులో రైతులు వ్యవసాయ అధికారుల సలహాలు,సూచనలు పాటించి అధిక దిగుబడులు పొందాలి.

# ప్రజలు మార్పును కోరుకుంటున్నారు

**- నేను మొదలు పెట్టిన పనిని తామే చేశామని చెప్పడం హాస్యాస్పదం**

**- జెండా లేకుండా ఎజెండాతో ఆత్మీయ సమ్మేళనం**

**- నా హయాంలోనే నియోజకవర్గం అభివృద్ది చెందింది...**

**- నేను మాటలతో కాదు... చేతలతో చేసి చూపించాను...**

**- ప్రజలకు ఏది అవసరమో ఆ పనులే చేయించాను..**

**- దేశ, రాష్ట్ర రాజకీయాల్లో మార్పు కోరుకుంటున్న ప్రజలు...**

**- కొత్తగూడెం నుంచి నేనే పోటీ చేస్తా... ఇది ఫిక్స్**

**- కొత్తగూడెం నుంచి 150 క్వార్లతో భారీ ర్యాలీగా కదిలిన అభిమానులు**

**- దమ్మపేటలో జలగం ఆత్మీయ సమ్మేళనం సక్సెస్**



కొత్తగూడెం, మే 21 - ప్రభాతవార్త:

దేశ రాజకీయాలతో పాటు అన్ని చోట్ల ప్రజలు కొత్త మార్పులు కోరుకుంటున్నారు... తమ అవసరాలను తీర్చే ప్రజా ప్రతినిధిని ఎన్నుకోకపోతే ప్రజలు చాలా ఇబ్బందులు పడతారని కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు అన్నారు. కొత్తగూడెం మాజీ ఎమ్మెల్యే జలగం వెంకటరావు దమ్మపేటలో ఆదివారం ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనం సక్సెస్ అయింది. నియోజకవర్గం నుంచి ప్రజా ప్రతినిధులు, అభిమానులు, తాజా, మాజీ నాయకులు, ప్రజలు భారీ సంఖ్యలో తరలి వెళ్లారు. తొలిసారిగా జలగం ఆత్మీయ సమ్మేళనానికి 150 కార్లతో కొత్తగూడెం నరుంచి భారీగా కార్ల కాన్వాయ్ నిర్వహించారు. గతంలో ఎప్పుడూ తన మీటింగ్‌లు, సభలు, సమావేశాలకు కాన్వాయ్ అంటేనే ఇష్టపడిన జలగం తొలిసారిగా తన రూట్ మార్చినట్లుగా తెలుస్తోంది. కొత్తగూడెం నుంచి తానే పోటీ చేస్తానని, ఇది ఫిక్స్ అని అన్నారు. నేను మాటలతో కాదు చేతలతో చేసి చూపించానని, ప్రజలకు ఏది అవసరమో ఆ పనులు చేయించానని, అనవసరంగా ప్రభుత్వ సొమ్మును వృధా చేయలేదని అన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభ, అనంతరం విలేఖరులతో ఆయన పలు విషయాలను పంచుకున్నారు. రాజకీయాల్లో ఎవరు వస్తారు అనేది కాలమే నిర్ణయిస్తుంది. మన ప్రాంతంలో మిగతా ప్రాంతాలకన్నా అభివృద్ది ఎలా జరుగుతుంది. గుర్తింపు ఎలా ఉంది. మనం ముందుకెళ్తున్నామా లేదా, రానున్న రోజుల్లో మనం ఏం చేయనున్నాం అనే విషయాలను ఎవరికి వారు ప్రశ్నించుకుంటే సరైన నాయకత్వం కుర్చీ ఎక్కుతుందని, అలా కాకుండా అభిమానంతో, లేక ప్రలోభాలకు గురై ఓట్లు వేస్తే ప్రజలే నష్టపోతారని అన్నారు. గతంలో తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో చేసిన ప్రతిపాదన, కిన్నెరసాని నీరు నిరంతరాయంగా, ఎలాంటి ఆటంకాలు లేకుండా ప్రజలకు చేరేందుకు చేసిన ప్లాన్‌ను ఇప్పుడే మేమేం చేశామని తాజా ఎమ్మెల్యే చెప్తున్నారని, ఇది విన్నప్పుడు తనకు నవ్వేసిందని అన్నారు. నేను ఉన్నప్పుడు చెప్పిన విధానమే ఇప్పుడు అమలు చేస్తున్నారని, వారు కొత్తగా ఏమీ ఆలోచించుకోలేదని, అలాంటి ఆలోచనలు వారికి రావని అన్నారు. నా రూట్ ఎప్పుడూ సెపరేట్‌గానే ఉంటుందని, అసలు నేను ఇతరుల గురించి కామెంట్ చేయను. నేనేం చేస్తానో... ఏం చేస్తున్నానో అదే చెప్తాను. ఇతరులను తప్పుచేసి చూపించడం... వారు అది చేయలేదు... ఇది చేయలేదని చెప్పడం కంటే నేనేం చేశాను.. ఏం చేస్తాను, నా వల్ల ప్రజలకు ఎలాంటి మేలలు కలుగుతాయో చెప్తే సరిపోతుంది కదా... దీనికోసం గతంలో ఉన్న నాయకులు అది చేయలేదు... ఇది చేయలేదని చెప్పడం సరికాదన్నారు. ఇది నా విధానం అస్సలే కాదన్నారు. ఎప్పుడూ ప్రజలతో ఉండటం అంటూ... కార్యకర్తలు ఎటెళ్తున్నారు... నా వెంట ఎందుకు రావడం లేదు... ఎప్పుడూ వందల మంది చుట్టూ ఉండాలి... వారు నన్ను వదిలి ఎటూ పోవొద్దు... అలా పోతే ఫోన్‌లో బెదిరించడం ఇదంతా నాకు తగదని, అలాంటి వారు ఇప్పుడు పరిపాలిస్తున్నారని... ఇలా చేస్తేనే ప్రజలకు అందుబాటులో ఉన్నట్లా అని ప్రశ్నించారు. ఎవరైనా ఇబ్బందుల్లో ఉన్నామని చెప్తే వెంటనే వారికి అందుబాటులో ఉంటాను. అనవసరమైన విషయాలను నేను పట్టించుకోనని అన్నారు. సరైన నాయకుడిని ఎన్నుకునే ఆయుధం ప్రజల చేతుల్లోనే ఉంది. ప్రజల ఇబ్బందులను దూరం చేసే వారిని ఎన్నుకుంటే మంచిదని హితవు పలికారు. అసలు అజెండా అనేది పనిచేయని వాడిని అడగాలి... కానీ పనిచేసి చూపించే వాడిని అడగవద్దు... నా కార్యాచరణ నేను చేసే అభివృద్దిని చూస్తేనే అర్ధమవుతోందని అన్నారు. కాంపిటేషన్ బాగుందని అనుకుంటే ఎలా రన్నింగ్ రేస్‌లో టిక్కెట్ తీసుకున్నామంటే సరిపోదు కాదు... గెలిచేది ఒక్కరే... సరైన నాయకత్వం, ఎవరి ద్వారా అభివృద్ది జరుగుతుందో ప్రజలకు బాగా తెలుసు. మన అవసరాలను తీర్చే ప్రజా ప్రతినిధిని ఎన్నుకోకపోతే ప్రజలు చాలా ఇబ్బందులు పడతారు. దేశ వ్యాప్తంగా ప్రజలు భిన్నంగా ఆలోచిస్తున్నారు. వచ్చేరోజుల్లో తేడా అనేది మీకు తెలుస్తుంది. ప్రజలు కొత్త మార్పును కోరుకుంటున్నారు. పదవుల కోసం పాకులాడే వాళ్లం కాదు. పదవులున్నా పనిచేయని వాళ్ల చాలా మంది ఉన్నారు. మాకు పదవులు కాదు అభివృద్ది ముఖ్యం. ప్రజలకు మరింత మేలు చేసే నాయకుడే రావాలని, ఇన్నాళ్ల ప్రజలు అనుభవించిన కష్టాలు, బాధలు ఇక చాలని, ఇకనైనా సరైన నాయకుడు ఎవరో గుర్తించి వారిని గెలిపించుకుంటే నియోజకవర్గంతో పాటు ప్రజలు కూడా బాగుపడతారని అన్నారు. జలగం ఆత్మీయ సమ్మేళనంతో ఆయన అనుచరులు, అభిమానుల్లో నూతన ఉత్సాహం నెలకొంది.



# మెగా జాబ్ మేళాను ప్రారంభించిన మంత్రి పువ్వాడ

**-మొత్తం 150 కంపెనీలు,**

**8200 ఉద్యోగాలు**

**-పలువురికి నియామక పత్రాలు**

**అందజేసిన పువ్వాడ**

**-సీపీ విష్ణును అభినందించిన**

**మంత్రి పువ్వాడ**




ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:

ఖమ్మం జిల్లా నిరుద్యోగుల కోసం జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రవాణ శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ సహకారంతో ఎస్‌బీఐటీ



ఇంజనీరింగ్ కళాశాలలో ఆదివారం ఏర్పాటు చేసిన మెగా జాబ్ మేళాను మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ ప్రారంభించారు. మొత్తం 150 వివిధ రంగాల కంపెనీలు ఉద్యోగ నియామకాలు చేపట్టారు. అయా కంపెనీలలో వివిధ హోదాల్లో ఉన్న 8200 ఉద్యోగాలకు గాను 15 వేల మంది నిరుద్యోగులు నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా పలు కంపెనీలలో ఉద్యోగం సాధించిన అభ్యర్థులకు నియామక పత్రాలు మంత్రి పువ్వాడ అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి పువ్వాడ మాట్లాడుతూ.. విద్యను పూర్తి చేసిన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ ఉద్యోగం పొందలేరని, అలాంటి వారి కోసమే జాబ్ మేళాను నిర్వహించడం జరుగుతుందన్నారు. నేడు ఐటి రంగంలో ఖమ్మం అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు సాధించుకుందన్నారు. నిన్న విదేశాల్లో ఉన్న ఐటి దిగ్గజాలు అయిన ప్రవాస భారతీయులతో మంత్రి కేటీఆర్ ఖమ్మం ఐటి హబ్ గురించి ప్రస్తావించడం మనకు గర్వకారణం అన్నారు. యువత రాణించాలంటే ప్రభుత్వ రంగం, ప్రైవేట్ రంగంతోపాటు వ్యాపారాల్లో సైతం ఆయా అవకాశాలు అంది పుచ్చుకోవాలని ఆకాంక్షించారు. పోలీస్ శాఖ భద్రతతో పాటు నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించడం పట్ల పోలీస్ కమీషనర్ విష్ణు ఎస్. వారియర్‌ని. సిబ్బందిని మంత్రి పువ్వా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌బిఐటి విద్యా సంస్థల చైర్మన్ ఆర్‌జెసీ కృష్ణ, మేయర్ పునుకొల్లు నీరజ, డిసిసిబి చైర్మన్ కురాకుల నాగభూషణం, జెడ్పి చైర్మన్ లింగాల కమల్‌రాజ్, సుడా చైర్మన్ విజయ్‌కుమార్, జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్, మున్సిపల్ కమీషనర్ ఆదర్శ్ సురభి, ట్రైనీ ఐపీఎస్ అవినాష్, వివిధ కంపెనీల సీఈఓలు, డైరెక్టర్లు, హెచ్‌ఆర్ మేనేజర్‌లు పాల్గొన్నారు.

# పట్టా భూముల్లో ట్రెంచ్ కొట్టారు

**-మణుగూరు మండలం**

**తొగ్గూడెం గిరిజనులు**

మణుగూరు, ప్రభాతవార్త, మే 21:

మా పట్టా భూముల్లో ఫారెస్టు అధికారులు ట్రెంచ్ కొట్టారని 50 యేళ్లుగా గిరిజనులం సాగు చేసుకుని జీవనోపాధి పొందుతున్నామని తొగ్గూడెం గ్రామ సర్పంచ్ బొగ్గం రజిత, గ్రామ పెద్ద ఊకె వీరయ్యలు అన్నారు. ఆదివారం వారు స్థానిక తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో 30 మంది రైతులతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఇప్పటికే 12 ఎకరాల భూమికి సర్వే నిర్వహించారని అయినప్పటికీ ఫారెస్టు అధికారులు ట్రెంచ్ కొట్టారని ఆవేధన వ్యక్తం



చేశారు. గతంలో గ్రామంలో భూమి లేని పేదలందరూ 146 ఎకరాల పోడు భూమి కొట్టారని అంతా ఫారెస్టు అధికారులు మొత్తం ఆక్రమించుకుని 12 ఎకరాలకు మాత్రమే సర్వే నిర్వహించారన్నారు. ప్రభుత్వం పోడు భూములకు సర్వే నిర్వహించి పట్టాలు ఇచ్చేందుకు అన్ని రకాలుగా సిద్ధంగా ఉన్న నేపథ్యంలో ఫారెస్టు అధికారులు మా కడుపు కొట్టొద్దన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు మాకు అండగా ఉండాలని మా భూములు మాకు ఇచ్చే వరకు మాతో కలిసి రావాలని వారు కోరారు. సర్వే నెం.203లో 8 ఎకరాల సాగు భూమిలో ట్రెంచ్ కొట్టడం బాధాకరమన్నారు. ఈ సమావేశంలో ఆదినారాయణ, సీత, గోపమ్మ, విజయ, లక్ష్మీ, తిరుపతమ్మ, శ్రీదేవి, బుచ్చిబాబు తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో విస్తృతంగా పర్యటించిన కాంగ్రెస్ శ్రేణులు

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండలం బట్టిగూడెంలో ఆదివారంబూర్గంపహాడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కృష్ణా రెడ్డి, పిసిసి మెంబర్ తలురి చక్రవర్తి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు కణితి కృష్ణా విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే పోడు భూములకు పట్టాలు రైతులకు రెండు లక్షల రుణమాఫీ ఇందిరమ్మ ఇంటికి రూ.5లక్షలు, గ్యాస్ సిలిండర్ రూ.500లకే, ప్రతి కుటుంబానికి అన్ని సంక్షేమ పథకాలు అమలు అవుతాయని తెలియజేశారు. గ్రామానికి సంబంధించి మంచినీటి సమస్య తీవ్రంగా ఉన్నదని, వారానికి ఒకటి లేదా రెండు బిందెలు మాత్రమే నీళ్లు వస్తున్నాయని గ్రామస్తులు చెబుతున్నారని, ఇంటికి హక్కుపత్రాలు లేని, పోడు భూములకు పట్టాలు లేవని, రోడ్లు లేవని గ్రామస్తులు కన్నీలు పెడుతున్నారని, రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలలో వస్తుంది మీ సమస్యలు అన్నిటికీ పరిష్కారం అవుతుందని బూర్గంపహాడ్ మండల అధ్యక్షులు కృష్ణారెడ్డి, పినపాక నియోజకవర్గం నాయకులు కణితి కృష్ణ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు ఎస్‌కే.ఖాజా మీయ, నగులూర్ వీర రెడ్డి, కమేశ్వరి, గ్రామపెద్దలు, వేక బుజి, సమయ మండకం విరమ్య, కరం శ్రవణ్, తేజవత్ హరీష్, రామకృష్ణ, పుర్ణచారి తదితరులు పాల్గొన్నారు.

## పొంగులేటి, పాయం విస్తృత పర్యటన

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:

ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పినపాక మాజీ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు బూర్గంపహాడ్ మండలంలో పర్యటించారు. ఈ సందర్భంగా సారపాకలోని తాళ్లగొమ్మూరు ముత్యాలమ్మ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గాంధీనగర్ కాలనీకి చెందిన ఆగు సైదులు కుమారుని వివాహ వేడుకలో పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. అదే కాలనీకి చెందిన బాదం మాధవరెడ్డి నాగమణి దంపతుల కుమారుని ఇటీవలే వివాహమవ్వడంతో నవ దంపతులైన శివానందరెడ్డి, కీర్తి దంపతులను దీవించారు. నాగినేనిప్రోలు, రెడ్డిపాలెం సొసైటీ వైస్ చైర్మన్ ఆవుల నాగిరెడ్డి కుమారునికి ఇటీవల వివాహమైంది. వన దంపతులైన మణికంఠరెడ్డి ఐశ్వర్యలను ఆశీర్వదించారు. అనంతరం వైఎస్‌ఆర్‌టీయు కార్మిక సంఘ నాయకులు గాదె వెంకటరెడ్డిని పరామర్శించారు.

**-లక్ష్మీపురం గ్రామంలో :** ఇటీవల పొలం పనులు చేస్తూ ట్రాక్టర్ ప్రమాదంలో గాయపడిన మారం వెంకటరామిరెడ్డిని పరామర్శించారు. మూల సుబ్బారెడ్డి తిరుపతమ్మ కుమారినికి ఇటీవల వివాహం జరిగిన సంజీవరెడ్డి దంపతులను ఆశీర్వదించారు. మాజీ పిఎసిఎస్ చైర్మన్ పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, లక్ష్మీపురం ఉపసర్పంచ్ పోతిరెడ్డి వెంకటేశ్వర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ కైపు రోశిరెడ్డి, నాయకులు బిజ్జం వెంకటేశ్వరరెడ్డి, యడమకంటి రోశిరెడ్డి, గుజ్జు క్రాంతిరెడ్డి, కాటం వెంకట్రామిరెడ్డి, రాందాసు, గోపిరెడ్డి ఓబుల్‌రెడ్డి, ప్రశాంత్‌నాయుడు, ప్రభాకర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.




## సుడా నిధులు రూ.57 లక్షలతో చేపట్టిన అభివృద్ధి పనులను ప్రారంభించిన మంత్రి పువ్వాడ

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:



ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధలోని పలు డివిజన్‌లలో చేపట్టిన పలు అభివృద్ధి పనులను మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ విజయ్‌కుమార్‌తో కలిసి రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ ప్రారంభించారు. సుడా నిధులు మొత్తం రూ.57లక్షలతో వీడీఎఫ్ టెక్నాలజీతో నిర్మించిన సీసీ రోడ్స్‌ను వారు ప్రారంభించారు. నగరంలోని 5వ డివిజన్ బాలాజీ నగర్‌లో రూ.20లక్షలతో నిర్మించిన సీసీ రోడ్‌ను ప్రారంభించారు. నగరంలోని 6వ డివిజన్ ఖానాపూరంలో రూ.37 లక్షలతో నిర్మించిన రెండు సీసీ రోడ్స్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి, డిసిసిబి చైర్మన్ కురాకల నాగభూషణం, మున్సిపల్ కార్పొరేటర్‌లు నాగండ్ల కోటి, నాయకులు రమేష్, తొట్టి కొమరయ్య, జోగుపర్తి ప్రభాకర్, కంచర్ల దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం నగరంలో 27న నిరుద్యోగ మార్చ్‌కు బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ రాక

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:

భారతీయ జనతా పార్టీ ఖమ్మం అసెంబ్లీ కన్వీనర్ అల్లిక అంజయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి రుద్ర ప్రదీప్ మాట్లాడుతూ.. టిఎస్‌పీఎస్‌సీ ప్రశ్నాపత్రాల లీకేజీ విషయంలో ప్రభుత్వం యొక్క నిర్లక్ష్య వైఖరికి లక్షలాదిమంది నిరుద్యోగులు అనేక ఇబ్బందులు గురి అవుతూ ఆస్తులు అమ్ముకొని బంగారం అమ్ముకొని హైదరాబాద్‌లో కోచింగ్ తీసుకొని ఎగ్జామ్ రాస్తే ప్రభుత్వం నిర్లక్ష్యం వలన ప్రశ్నాపత్రాలు లీకేజీ వలన నిరుద్యోగులు అయోమయ పరిస్థితిలో ఉన్నారు. నిరుద్యోగులకు న్యాయం చేయాలని వారికి ఉచిత కోచింగ్‌తో పాటు ఉచిత వసతి, ఉచిత భోజనం ఏర్పాటు చేసి ఒక్కొక్కరికి రూ.లక్ష ఆర్థిక సాయం చేయాలని అదేవిధంగా ఎస్‌పీఎస్‌సీ ప్రశ్నపత్రాల లీకేజీకి బాధ్యత వహిస్తూ ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ మంత్రి పదవికి రాజీనామా చేయాలని అదేవిధంగా టిఎస్‌పీఎస్‌సీ లీకేజీ వ్యవహారాన్ని సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపి నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో 27వ తారీకు శనివారం రోజు ఖమ్మంలో జడ్పీ సెంటర్ నుండి పాత బస్టాండళ్ సెంటర్ వరకు సాయంత్రం 5 గంటలకు నిరుద్యోగ మార్చి ఏర్పాటు చేయడం జరిగింది. దీనికి బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్‌కుమార్, బీజేపీ రాష్ట్ర నాయకులు జాతీయ నాయకులు పాల్గొంటున్నారు. కావున ఖమ్మం, ఉమ్మడి ఖమ్మం జిల్లా సంబంధించినటువంటి నిరుద్యోగులు, ప్రజలు అందరు కూడా ఈ యొక్క నిరుద్యోగ మిలీనియం మార్చ్‌లో పాల్గొనాలని మనవి, ఈ సమావేశంలో బీజేపీ జిల్లా నాయకులు మంద సరస్వతి, కుమిలి శ్రీనివాస్, షేక్ యాకుబ్ పాషా, తాజ్నోట్ భద్రం తదితరులు పాల్గొన్నారు.






## ఘనంగా రాజీవ్‌గాంధీ 32వ వర్ధంతి

*అశ్వాపురం,మే21,ప్రభాతవార్త.*



భారతదేశ మాజీ ప్రధాని దివంగత రాజీవ్‌గాంధీ 32వ వర్ధంతిని ఆదివారం మండల కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. మొండికుంటలోని రాజీవ్‌గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. రాజీవ్‌గాంధీ అమర్ హై అంటూ కార్యకర్తలు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా పార్టీ సీనియర్ నాయకులు గాదె కేశవరెడ్డి మాట్లాడుతూ రాజీవ్‌గాంధీ దేశానికి ఎనలేని సేవలు చేశారని కొనియాడారు. రాజీవ్ హయాంలోనే దేశంలో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ రంగం అభివృద్ధికి కృషిచేశారని, అభివృద్ధిచెందిన దేశాల సరసన భారత్‌ను నిలిపేందుకు కృషి చేశారని గుర్తుచేశారు. బట్టా విజయ్‌గాంధీ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొని రావడానికి కృషిచేస్తున్న రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో పార్టీని బలోపేతం చేస్తామన్నారు. పార్టీ మండల అధ్యక్షుడు ఓరుగంటి బిక్షమయ్య, మల్లెలమడుగు ఎంపీటీసీ బేతం రామకృష్ణ, బట్టీలగుంపు సర్పంచ్ బట్టా సత్యనారాయణ, నాయకులు కొండాబత్తుల ఉపేందర్, గుత్తికొండ పాములు, తూము వీరరాఘవులు, బచ్చు వెంకటరమణ, మచ్చా నర్సింహారావు, బొల్లినేని సురేష్, నల్లపాటి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

*మణుగూరు, ప్రభాతవార్త, మే 21:*



మణుగూరు పట్టణంలోని వేణు రెస్టారెంట్ పంక్షన్ హాల్ నందు శ్రీవాణినికేతన్ స్కూల్ 2003 సంవత్సరం పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయసమ్మేళనం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. తొలుత 2003 బ్యాచ్ విద్యార్థులకు విద్యాబుద్దులు నేర్పిన స్కూల్ ఉపాధ్యాయులు వాసు, వాణి, కమలాకర్, శ్రీరాములు, మహ్మద్, అన్నపూర్ణ, పద్మావతిలకు పూల గుచ్ఛాలు అందజేసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఆటల పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు ఆర్టీసీ బస్‌పాస్‌లు

*మణుగూరు, ప్రభాతవార్త, మే 21:*



మణుగూరు పట్టణంలోని గాంధీబొమ్మ సెంటర్‌లో టీఎస్‌ఆర్టీసీ, బీఆర్‌ఎస్వీ ఆధ్వర్యంలో ఆదివారం 50 శాతం రాయితీ బస్‌పాస్‌లను దివ్యాంగులకు అందజేశారు. ఈ బస్‌పాస్‌లకు బీఆర్‌ఎస్వీ రాష్ట్ర కార్యదర్శి ఎన్‌ఎన్ రాజు 50 శాతం డబ్బులు చెల్లించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇట్టి చంద్రకళ, తోట వీరస్వామి, ఆర్టీసీ సిబ్బంది ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# హడావిడిగా ప్రారంభించారు

### అవగాహన కార్యక్రమం

### గాలికొదిలేశారు

*మణుగూరు రూరల్, మే 21 ప్రభాతవార్త:*



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని అంబేడ్కర్ సెంటర్‌లో మున్సిపాలిటీ అధికారులు, మెప్మా సిబ్బంది శనివారం మేరీలైఫ్-మేరా స్వచ్‌షెహర్ క్యాంపేయిన్ (ఆర్‌ఆర్‌ఆర్) వార్డు ప్రజలకు అవగాహన కార్యక్రమం, సెంటర్ అట్టహాసంగా టెంట్ వేసి మారీ ప్రారంభించారు.( మీ ఇంటిలో నిరుపయోగ- ఇతరులకు ఉపయోగపడు వస్తువుల సేకరణ కేంద్రం) ఇళ్ళలోని డ్రైవేస్ట్ అనగా పాత పుస్తకాలు, ప్లాస్టిక్ సామాన్లు అదేవిధంగా ఇతర డ్రై వస్తువులను తెచ్చి ఆర్‌ఆర్‌ఆర్ సెంటర్‌లో ఇచ్చేలా వార్డు ప్రజలకు అవగాహన కల్పించాలని మున్సిపల్ అడిమ్రినిస్ట్రేషన్, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు 10రోజుల పాటు జరగాల్సిన ఈ అవగాహన కార్యక్రమం అధికారులు, సిబ్బంది కొంతసేపు హడావిడి చేసి ఫోటోలకు ఫోజులిచ్చి మామా అనిపించారు. మొదటి రోజు శనివారం సాయంత్రం 6 గంటలు కావస్తున్న ఒక్క అధికారి, సిబ్బంది కూడా అవగాహన టెంట్ వద్ద కనిపించక పోవడం గమనార్హం. అదే ప్రదేశంలో ఆటో వాలాలు ఆటోలను నిలువుకున్నారు. టెంట్‌లో ఆర్‌ఆర్‌ఆర్ అవగాహన సెంటర్ అనే బ్యానర్ సైతం లేకుండా ఉదయమే తీసుకొని వెళ్లిపోయారంటే అధికారుల చిత్తశుద్ధి ఏలా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఈ విషయమై ప్రభాతవార్త :- మెప్మా సిబ్బందిని వివరణ కోరగా...వార్డులలో అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నాము. అంబేడ్కర్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన ఆర్‌ఆర్‌ఆర్ కేంద్రం నామ్‌కే వాస్తే (చూపించడానికి మాత్రమే) అని చెప్పడం విశేషం. రెండవ రోజు ఆదివారం కావడంతో ఆర్‌ఆర్‌ఆర్ కేంద్రంలో అధికారులు, సిబ్బంది ఎవరుఏ హాజరు కాలేదు.




# పొంచి ఉన్న పెనుప్రమాదం

### -కోతకు గురైన వాగు

### -తక్షణమే మరమ్మత్తులు

### చేపట్టకపోతే ఆస్తి,ప్రాణనష్టం

*మణుగూరు రూరల్, మే 21 ప్రభాతవార్త:*



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండల కేంద్రంలోని ప్రధాన రహదారి స్టేట్ బ్యాంక్‌కు ఆనుకొని ప్రవహిస్తున్న వాగు గత సంవత్సరం కురిసిన భారీ వర్షాలకు కోతకు గురైంది. కుంకుడుచెట్ల గుంపు, ఫైలెట్ కాలనీ ఎక్స్‌లెంట్ స్కూల్ ప్రాంతంలో నూతనంగా నిర్మించిన బ్రిడ్జి సమీపంలో వాగు కోతకు గురైంది. అభివృద్ధి పనుల్లో భాగంగా మణుగూరు మున్సిపాలిటీ అధికారులు, సిబ్బంది వాగులో పూడికతీత పనులు ఆ ప్రాంతంలోని బ్రిడ్జి వరకు పనులు చేసి వదిలేశారు. కానీ వాగు కోతకు గురైన ప్రాంతాన్ని పట్టించుకోలేదని స్థానిక రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వర్షాకాలం దగ్గర పడుతున్న నేపథ్యంలో ఆలస్యమయ్యే కొద్ది మరింత వాగు కోతకు గురైయ్యే అవకాశాలు ఉన్నాయని..వరదలు సంభవించి వాగు కట్ట ఏ రాత్రి వేళలో కోతకు గురైతే (తెగిపోతే) సుందరయ్యనగర్, సినిమాహాల్ సెంటర్ ప్రాంతాలు నీట మునిగే ప్రమాదం ఉందన్నారు. ఆస్తి నష్టంతో పాటు ప్రాణ నష్టం కూడ జరగవచ్చునన్నారు, ఇప్పటికైనా సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించాలని కుంకుడు చెట్ల గుంపు రైతులు, స్థానిక ప్రజలు కోరుతున్నారు.



## సీనియర్ జర్నలిస్ట్ కుమారుడిని పరామర్శించిన పొంగులేటి

*అశ్వాపురం,మే21,ప్రభాతవార్త.*

మొండికుంటకు చెందిన సీనియర్ జర్నలిస్ట్ తూము సత్యనారాయణ కుమారుడు రితీశ్ నివాస్‌కు ప్రమాదవశాత్తు కాలువిరిగి ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలుసుకున్న ఖమ్మం మాజీ పార్లమెంటుసభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదివారం వారి ఇంటికివెళ్ళి పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. పరామర్శించిన వారిలో పినపాక మాజీ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, మొండికుంట ఎంపీటీసీ కమటం నరేష్, నెల్లిపాక ప్రాధమిక వ్యవసాయ సహకారసంఘం అధ్యక్షులు తుక్కాని మధుసూదన్‌రెడ్డి తదితరులున్నారు.



## పర్యావరణహిత జీవనశైలిపై అవగాహన

*మణుగూరు, ప్రభాతవార్త, మే 21:*




సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా జీఎం కార్యాలయంలో పర్యావరణహిత జీవనశైలిపై ఆదివారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏరియా జీఎం దుర్గం రామచందర్ పాల్గొని మాట్లాడుతూ ప్రతి ఒక్కరు పర్యావరణహిత జీవనశైలిపై అవగాహన కలిగి ఉండి తమ జీవనశైలి మార్చుకోవాలని సూచించారు. తొలుత ఏరియా పర్యావరణ అధికారి జె.శ్రీనివాసరావు, మిషన్ లైఫ్ పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఎస్వోటూ జీఎం డి.లలిత్‌కుమార్, ప్రాజెక్టు ఆఫీసర్లు జి.నాగేశ్వరరావు, శ్రీనివాసచారి, ఏరియా ఇంజనీయర్ నర్సిరెడ్డి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 27న ఖమ్మంలో నిరుద్యోగ మార్చ్:కోనేరు



**ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త :**
దగాపడ్డ నిరుద్యోగ యువత కోసం భరోసా ఇచ్చేందుకు భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 27 ఖమ్మం పట్టణంలో నిరుద్యోగ మార్చ్ నిర్వహించనున్నట్లు భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు కోనేరు సత్యనారాయణ (చిన్ని) తెలిపారు. ఇల్లెందు పట్టణంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఖమ్మంలో భారీ ఎత్తున నిరుద్యోగుల కోసం మయూరి సెంటర్ నుంచి జెడ్పీ సెంటర్ వరకు మార్చ్ నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ మార్చ్‌కి బీజేపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ నాయకత్వం వహిస్తారని ఆయన తెలిపారు. ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో నిరుద్యోగులకు బాసటగా నిలుస్తూ మార్చ్ చేస్తున్నామని వివరించారు. తెలంగాణ కోసం యువకులు, నిరుద్యోగులు రాష్ట్రం వస్తే తమ బతుకులు బాగుపడతాయని ఉద్యోగాలు వస్తాయని పోరాటం చేసి రాష్ట్రాన్ని సాధించుకున్నారని వివరించారు. నిరుద్యోగ మార్చ్‌లో నాలుగు డిమాండ్లతో చేస్తున్నారని తెలిపారు. టీఎస్‌పీఎస్‌సీలో అనేక మంది నిరుద్యోగులు కష్టపడి చదివి తీరా పరీక్షలు రాస్తే లీకేజీలతో నిరుద్యోగులు బజారున పడ్డారని అన్నారు. లీకేజీలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలి, ముఖ్యమంత్రి బాధ్యతతో రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. పరీక్షల కోసం కష్టపడి చదివితే నేడు ఇబ్బందులు పడుతున్నారని వారందరికీ రూ.లక్ష చొప్పున పరిహారం ఇవ్వాలని ఆయన కోరారు. నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పి కూడా ఎక్కడా అమలు చేసిన పాపాన పోలేదని విమర్శించారు. ఎమ్మెల్యేలు ఈ ప్రభుత్వంలో విచ్చలవిడిగా వ్యవహరిస్తున్నారని అన్నారు. ఏ పరీక్ష పెట్టినా లీకేజీలు జరుగుతున్నాయని, బీజేపీ వస్తేనే ప్రజలకు, నిరుద్యోగులకు, యువతకు భరోసా ఇస్తుందని స్పష్టం చేశారు. ఇల్లెందు ప్రాంతం నుంచి ఎక్కువ సంఖ్యలో నిరుద్యోగ మార్చ్‌కు తరలిరావాలని ఆయన కోరారు. విలేకరులకు ఇళ్ల స్థలాలు ఇవ్వడంలో కూడా ప్రభుత్వం విఫలం అయిందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇస్తామని చెబితే కేసీఆర్ ఒప్పుకోవడం లేదని, భద్రాద్రి జిల్లాలోని అందరు విలేకరులకు ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు కృషి చేస్తామని తెలిపారు. ముఖ్యమంత్రి ఎనిమిదేళ్ల క్రితం రోళ్లపాడు వద్ద జలాశయం నిర్మిస్తామని శంకుస్థాపన చేసి దానిని సత్తుపల్లి ప్రాంతానికి తరలిస్తున్నారని, ముఖ్యమంత్రి ఇచ్చిన మాటే నిలబెట్టుకోలేదనడానికి ఇదే నిదర్శనమని విమర్శించారు. రోళ్లపాడు వద్దే సీతారామా ప్రాజెక్టు జలాశయం ఏర్పాటు చేయాలని కోనేరు డిమాండ్ చేశారు. విలేకరుల సమావేశంలో నియోజకవర్గ ఇన్‌చార్జి గోపీకృష్ణ, జిల్లా అధికార ప్రతినిధి గుగులోత్ రామచంద్రనాయక్, నాయకులు మురళీకృష్ణ, రజిత్‌కోరి, జరుపుల రామారావు, ఈసం వెంకటేశ్వర్లు, ఊకె శ్రీనివాసరావు, విజయ తదితరులు పాల్గొన్నారు.

# విత్తన దుకాణాలు తనిఖీ స్టేట్ టాస్క్‌ఫోర్స్ అధికారులు

**కామేపల్లి, మే 21, ప్రభాతవార్త :**
కామేపల్లి మండలంలో పలు విత్తన దుకాణాలను స్టేట్ టాస్క్‌ఫోర్స్ బృందం ఆదివాంర ఆకస్మికంగా తనికీ చేశారు. ఈ సందర్భంగా వారు డీలర్లు అందరూ విధిగా రిజిస్టర్లను అప్‌డేట్ చేయాలని, స్టాక్ బోర్డ్స్ ప్రదర్శించాలని సూచించారు. విత్తన ప్యాకెట్లపై ధరలు, గడువు కాలం విత్తనాల నాణ్యతతో పాటు స్టాక్ రికార్డులను పరిశీలించారు. ఎంరైనా నకిలీ విత్తనాలు అమ్మితే దుకాణాల లైసెన్స్‌లు రద్దుతో పాటు పీడీ యాక్ట్ కేసులు నమోదు చేస్తామని కమిషనరేట్ ఏడీఏ శివానంద్ హెచ్చరించారు. రైతులు రశీదు లేకుండా విత్తనాలు కొనుగోలు చేయరాదని అన్నారు. విత్తన డీలర్స్ అందరూ సీడ్ యాక్ట్ 1966కు బడి వ్యాపారం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కమిషనరేట్ ఏడీఏఆర్ శివానంద్, ఖమ్మం డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు ఏ శ్రీనివాసరావు, టి వెంకటేశ్వరరావు, ఏసీపీ టాస్క్‌ఫోర్స్ కె శ్రీనివాసచారి, ఎస్ఐ టాస్క్‌పోర్స్, మండల వ్యవసాయ అధికారి బి తారాదేవి, సీడ్ సర్టిఫికేషన్ ఆఫీసర్ టీ వేణుమాధవ్, టెక్నికల్ ఏవో రాజు, వ్యవసాయ విస్తరణాధికారి బి జగదీశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



# అకాలవర్షం ఉరుములు, మెరుపులకు విలువైన వస్తువులు ధ్వంసం

**కామేపల్లి, మే 21, ప్రభాతవార్త :**
కామేపల్లి మండలం మద్దులపల్లిలో వడగాల్పులు, అకాలవర్షం ఉరుములు, మెరుపులు ప్రభావం వల్ల మొరిమేకల శ్రీను, చింతల శ్రీను, ఎస్‌కె రజియా, ఇల్లులు నేలమట్టమయ్యాయి. ఇంట్లో ఉన్న చిన్న పిల్లలు కుటుంబ సభ్యులు ప్రమాదం నుంచి బయటపడ్డామని ఊపిరి పీల్చుకున్నారు. ఇంట్లో ఉన్న విలువైన వస్తువులు ధ్వంసం అయిపోయాయి. వర్షానికి ఇండ్లు కూలిపోగా ప్రస్తుతం ఎండల ప్రభావం చాలా తీవ్రంగా ఉంది. ఇటి విషయాన్ని స్ధానిక ఎమ్మార్వో పరిశీలన చేసి జిల్లా యంత్రాంగానికి రిపోర్ట్ ఇచ్చి ఆదుకోవాలని, ఇల్లు పోయే డబుల్ బెడ్ రూమ్ ఇల్లు రాకపోయే మేము ఏలా ఉండాలంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్న కుటుంబ సభ్యులు రాష్ట్ర





ప్రభుత్వం తక్షణమే డబుల్ బెడ్ రూమ్ ఇల్లు మంజూరు చేయాలని నష్టపోయిన కుటుంబ సభ్యులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. కేసీఆర్ మాయ మాటలు మాత్రమే చెప్తున్నారు. కానీ డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ప్రస్తావించడం లేదు. ఎందరో నిరుపేదలు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కోసం చూసి చూసి కళ్ళు కాయలు కాస్తున్నాయి. ఇల్లందు ఎమ్మెల్యే హరిప్రియ నియోజకవర్గం మొత్తం మీద బీసీలకు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇచ్చిన చరిత్ర లేదు. ఇకనైనా స్ధానిక ఎమ్మెల్యే స్పందించి డబుల్ బెడ్ రూమ్ ఇల్లు నిరుపేదలకు లబ్ది చేకూరేలా ప్రస్తావించాలని భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు జాలే శ్రీను యాదవ్ చేస్తున్నారు.

# వైఎస్ఆర్ యువసేన కోఆర్డినేటర్‌గా సత్తిరెడ్డి

**కామేపల్లి, మే 21, ప్రభాతవార్త :**
ఖమ్మం జిల్లా ఇల్లందు నియోజకవర్గం రెడబోతు సత్తిరెడ్డిని వైఎస్ఆర్ యువసేన తెలంగాన స్టేట్ కో ఆర్డినేటరట్‌గా వుంగరాల లక్ష్మణరావు ఆదేశాల మేరకు తెలంగాణ స్టేట్ సమన్వయ కమిటీ చైర్మన్ వైఎస్ఆర్ యువసేన మొహ్మద్‌భాషా నియమించారు.






# ఇల్లెందులో రాజీవ్‌గాంధీకి ఘన నివాళి



**ఇల్లెందు, ప్రభాతవార్త :**
ఇల్లెందు పట్టణ, మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దివంగత నేత మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ 32వ వర్ధంతిని ఆదివారం ఘనంగా నిర్వహించారు. పార్టీ కార్యాలయంలో చిత్ర పటానికి పూలమాలలు వేశారు. జగదాంబ సెంటర్లోని రాజీవ్‌గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దేశం కోసం పేద బడుగు బలహీన మధ్యతరగతి ప్రజల కోసం ఎన్నో సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు తీసుకొచ్చిన మహనీయుడని కొనియాడారు. ఆయన స్ఫూర్తితో రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్‌ను అత్యధిక మెజార్టితో గెలిపించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పట్టణ, మండల అధ్యక్షులు దొడ్డ డానియల్, పులి సైదులు వర్కింగ్ ప్రెసిడెంట్లు సుదర్శన్‌కోరి, హరికృష్ణ, ఎండి జాఫర్, జెట్టి కిశోర్, ఐజాక్, మసూద్, లింగాల జగన్నాథం, కె.లక్ష్మణరావు, మహమూద్, జీవీ భద్రం, ఈశ్వర్‌గౌడ్, గడ్డి మహేందర్‌రెడ్డి, కాయం వెంకటేశ్వర్లు, కృష్ణ, సోనులోద్, శ్యామ్‌లు పాల్గొన్నారు.

# సింగరేణిలో ఉగ్రవాద వ్యతిరేక దినోత్సవం



**ఇల్లెందు, ప్రభాతవార్త :**
సింగరేణి సంస్థ నిర్వహిస్తున్న ఆజాది కా అమృత్ మహోత్సవం 115వ వారం కార్యక్రమంలో భాగంగా ఉగ్రవాద వ్యతిరేక దినోత్సవాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేమురాజు మాట్లాడుతూ ప్రతి ఏడాది మే 21న ఉగ్రవాద వ్యతిరేక దినంగా నిర్వహించుకుంటామని, యువతకు తీవ్రవాదం, మానవ బాధలు, జీవితాలపై దాని ప్రభావం గురించి అవగాహన కల్పిస్తున్నామన్నారు. ప్రతీ రోజూ ఏదో ఒక ఉగ్రవాద చర్య గురించి మనం వింటున్నామని, ప్రాథమికంగా ఉగ్రవాదులు సామాన్యుల మదిలో భయాందోళనలు సృష్టించాలని ఎలాంటి పశ్చాతాపం లేకుండా మనస్సాక్షి లేని కారణంగా వేలది మందిని చంపేస్తున్నారని, మానవత్వం, శాంతి సందేశ్యాన్ని ప్రచారం చేయడం అవసరం కనుక ఉగ్రవాద కార్యక్రలాపాలకు వ్యతిరేకంగా పోరాటం చేయడం యొక్క ప్రాముఖ్యతను ప్రచారం చేయడం ఎంతో అవసరమన్నారు. కార్యక్రమంలో ఏరియా రక్షణాధికారి పంజాల శ్రీనివాసు, డీజీఎం పర్సనల్ జీవీ మోహన్‌రావు, డీజీఎం ఫైనాన్స్ రామచంద్ర, ఎన్విరాన్మెంట్ అధికారి ధనుంజయ్‌రెడ్డి, సెక్యూరిటీ అధికారి అంజిరెడ్డి, సీనియర్ పర్సనల్ అధికారి సాయిస్వరూప్, ఎస్.రంగనాథ్‌లు పాల్గొన్నారు.

# జేకే-5 ఓసీలో పర్యావరణంపై అవగాహన

**ఇల్లెందు, ప్రభాతవార్త :**
సింగరేణి ఇల్లెందు ఏరియాలోని జేకే-5 ఉపరితలగనిలో ఆదివారం పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని మిషన్‌లైఫ్‌పై అవగాహన నిర్వహించారు. ప్రాజెక్టు ఆఫీసర్ బొల్లం వెంకటేవ్వర్లు మాట్లాడుతూ వాతావరణ మార్పులతో కలిగే వినాశనకరమైన పర్యవసనాల నుంచి భూ గ్రహాన్ని రక్షించేందుకు భారత్ నేతృత్వంలో మిషన్ లైఫ్ ప్రారంభించారని తెలిపారు. వాతావరణ మార్పులతో హిమానీనదాలు కరిగి పోతున్నాయని, నదులు ఎండి పోతున్నాయని తెలిపారు. జీవనశైలిలో కొన్ని మార్పులు తీసుకొస్తే పర్యావరణానికి మేలు జరుగుతుందని ఆయన వివరించారు. కార్యక్రమంలో గని మేనేజర్ పూర్ణచందర్, ఇన్‌చార్జి ప్రాజెక్టు ఇంజనీర్ నరసింహారావు, ఎన్విరాన్మెంట్ అధికారి ధనుంజయరెడ్డి, డిప్యూటీ పర్సనల్ మేనేజర్ గుర్రం శ్రీహరి, పర్యావరణ అధికారి కిషన్, ఎస్.రంగనాథ్‌లు పాల్గొన్నారు.

# ఆంతర్యం బయటపెట్టని జలగం

## మండలంలో కార్యకర్తలతో కలిసి విందులో పాల్గొన్న జలగం

దమ్మపేట రూరల్ ,మే 21 ప్రభాతవార్త

కొత్తగూడెం మాజీ శాసనసభ్యులు,బిఆర్‌యస్ నాయకులు జలగం వెంకటరావు ఆదివారం మండల పరిదిలోని పట్వారిగూడెం శివారు పామాయిల్ తోటలో తన అనుచర ముఖ్య కార్యకర్తలతో సమావేశం అయ్యారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఎప్పుడు ఏ రాజకీయ నాయకుడు తన అనుచరులతో కలిసి రాజకీయ వ్యూహాలు పన్నుతున్నారో అనేది ఇటు అధిరాజకీయ నాయకులలోనూ, కార్యకర్తలలోనూ ప్రాధాన్యత చోటుచేసుకుంటున్న క్రమంలో , తాజాగా జలగం వెంకటరావు ఏర్పాటుచేసిన ఆత్మీయ కలయిక రాజకీయ నేపధ్యాన్ని సంతరించుకుంది. అందరూ ఏమిటా అని ఊహించుకొని సన్షేషనల్ వార్తలను ప్రజలకు అందించవచ్చుననుకునేవారికి నిరాశలే



మిగిల్చింది. ఇంతకీ విషయం ఏమంటే వెంకటరావు అభిమానులు కొందరు గండిముత్యాలమ్మతల్లి వద్ద ఏర్పాటు చేసుకున్న ప్రైవేట్ కార్యక్రమానికి సత్తుపల్లి ,అశ్వారావుపేట నియోజకవర్గంలోని జలగం అభిమానులను కొందరిని విందుకు ఆహ్వానించారు. ఈ క్రమంలోనే ఇటీవల దమ్మపేట పర్యటనకు వచ్చిన జలగం తో ఈ విందులో పాల్గొనేందుకు హాజరవ్వాలని కోరగా అందుకు సరేనన్న జలగం కొత్తగూడెం నియోజకవర్గం నుండి మరికొంతమంది అనుచర కార్యకర్తలతో హాజరయ్యారు. ఈ హడావిడి అంతా చూసి కొందరు సామాజిక మాధ్యమాలలో జలగం తన అనుచరులతో ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేశారని, త్వరలోనే పార్టీ మారబోతున్నట్లు, కొత్తగూడెం స్థానానికి అధికార పార్టీ నుండి టికెట్ రాకుంటే వేరే పార్టీ జెండా కప్పుకోనున్నట్లు ప్రచారాలు మొదలయ్యాయి. నేరుగా ఆయన మాటల్లోనే అడిగి తెలుసుకుంటే ఇంకా కాలం చాల ఉంది. తొందర పడటం జలగం సిద్దాంతం కాదన్నారు. టికెట్ వస్తుందా...? రాదా...? అంటే కాలం నిర్ణయిస్తుందంటూ సున్నితంగా సమాధానం ఇవ్వడం విషేశం. ఎటువంటి రాజకీయ ప్రసక్తి లేని సమావేశానికి ఆర్బాటాలను కలిపి ప్రాచుర్యం కల్పించడమే తప్ప అక్కడ జరిగిందేమీ లేదు. ఏవిషయం కూడా జలగం నోట బయటకు రాలేదనేది అక్షరసత్యం. ఈ కార్యక్రమంలో జలగం వెంకటరావు అభిమానులు పాల్గొన్నారు.

## రాజీవ్‌గాంధీకి ఘన నివాళి



కామేపల్లి, మే 21, ప్రభాతవార్త :

దివంగత నేత మాజీ ప్రధాని భారతరత్న రాజీవ్‌గాంధీ 32వ వర్దంతి సందర్బంగా కామేపల్లి మండల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో స్దానిక మండల కేంద్రంలో గల వారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన మండల కాంగ్రెస్ కమిటీ ఈ సందర్బంగా మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి మాట్లాడుతూ.... రాజీవ్‌గాంధీ భారత దేశ అభివృద్ధి కోసం ఎన్నో ప్రభుత్వ రంగ సంస్థలు స్దాపించి దేశ అభివృద్ధికి నిరుద్యోగ నిర్మూలనకు కృషి చేశారు. భారతదేశంలో ఐటీ రంగాన్ని మొట్ట మొదటగా ప్రవేశ పెట్టింది. రాజీవ్‌గాంధీ అని నేడు మనం అందరం వాడే టెక్నాలజీకి ఆద్యుడు వారని గుర్తు చేశారు. ఈ దేశ ప్రజల కొరకు ప్రాణాలర్పించిన మహా నాయకుడని గ్రామ పంచాయితీలకు జవహర్ రోజ్గార్ యోజన పథకాన్ని ప్రవేశపెట్టి గ్రామ పంచాయితీలను ఆర్దికంగా బలోపేతం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మలపాటి సత్యనారాయణ, మండల ఉపాద్యక్షులు రేడబోతు గోపిరడెడ్డి, ఎంపీటీసీ సభ్యులు రామ్‌రెడ్డి జగన్నాథరెడ్డి, నల్లమోతు లక్ష్మయ్య, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు భూక్యా లాలునాయక్, ఇల్లందు నియోజకవర్గ యూత్ ప్రధాన కార్యదర్శి ముక్తి సాంబశివరావు, ఉప సర్పంచ్‌లు అజ్మీర అర్జున్, బానోత్ బాబు, కాంగ్రెష్ నాయకులు బండి నర్సింహారావు, నల్లమోతు వెంకటనర్సయ్య, కొర్ర రాములు, భూక్యా బాలునాయక్, తంగేళ్ళపల్లి తిరుపతయ్య, పుచ్చకాయల అప్పారావు, చామంతుల విశ్వనాదం, యయూత్ కాంగ్రెస్ నాయెకులు గండు సాగర్, అజ్మీర రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన పట్టు వస్త్రాల అలంకరణ వేడుక

కామేపల్లి, మే 21, ప్రభాతవార్త :



గడిడేపల్లి గ్రామంలో బట్టు రవి శాంతిల పుత్రికా, పుత్రుడి పుష్పాలంకరణ, నూతన పట్టు వస్త్రాల అలంకరణ వేడుకలో మండల కాంగ్రెస్ కమిటీ పాల్గొని చిన్నారులను అక్షింతలు వేసి ఆదివారం దీవించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ కమిటీ అద్యక్షులు గింజల నర్సింహారెడ్డి, ఎంపీటీసీ సభ/్యలు రామ్‌రెడ్డి జగన్నాథ్‌రెడ్డి, నల్లమోతు లక్ష్మయ్య, ఇల్లందు నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు డా॥ భూక్యా రామచంద్రనాయక్, సర్పంచ్ దారావత్ రాంజీ, కామేపల్లి కాంగ్రెస్ గ్రామ శాఖ అద్యక్షులు భూక్యా లాలునాయక్, తంగేళ్ళపల్లి తిరుపతయ్య, యువజన కాంగ్రెస్ నాయకులు బోడ రాజేష్, బట్టు నాను, గ్రామ శాఖ అద్యక్షులు గుగులోతు గోపి, వల్లభనేని అశోక్, శిలా సాగర్పు నాగేశ్వరరావు, అజ్మీర రమేష్, కుర్ర శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ గాంధీ 32 వర్ధంతి



అన్నపురెడ్డిపల్లి, మే 21, ప్రభాతవార్త

రాజీవ్ గాంధీ 32 వర్ధంతిని ఆదివారం మండల కేంద్రంలో కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షులువనమా గాంధీ ఆధ్వర్యంలో నిర్వహించారు, రాజీవ్‌గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించినఅనంతరం ఆయన మాట్లాడుతూ రాజీవ్ గాంధీ బాటలో రాహుల్‌గాంధీ నడుస్తూ దేశప్రజలకు సేవ చేయాలనేఆశయంతో అహర్నిశలు కష్టపడుతున్నారని, దేశం అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్‌ను ఆదరించాలని కోరారు. ఈ సందర్భంగా రాజీవ్‌గాంధీ సేవలను గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో యస్‌సి సెల్ మండల అధ్యక్షులు జమలయ్య,నర్సింహ, మహేష్, చెన్నారావు, రాంబాబు, రాజు తదితరులు పాల్గొన్నారు.

## మోటార్ సైకిళ్ళ ఢీ నలుగురికి గాయాలు



కామేపల్లి, మే 21, ప్రభాతవార్త :

ఎదురెదురుగా వస్తున్న మోటార్ సైకిళ్ళు ఢీ కొనడంతో నలుగురు వ్యక్తులు తీవ్రంగా గాయపడిన సంఘటన కామేపల్లి మండలంలో ఆదివారం చోటు చేసుకుంది. అందుకు సంబంధించిన వివరాలు స్దానికుల కథనం మేరకు ఇలా ఉన్నాయి. కొత్తలింగాల నుండి డోర్నకల్ వైపు వెలుతున్న మోటార్ సైకిల్, డోర్నకల్ నుండి కొత్తలింగాల వైపు వెలుతున్న మోటార్ సైకిల్ వేగంగా వచ్చి ఒకదాన్ని మరొకటి పాత లింగాల స్టేజి సమీపంలోని మిల్లు వద్ద ఢీ కొన్నాయి. ఈ సంఘటనలో బానోత్ బానియా, గుగులోతు నరేష్, బాలుడు, మరొకరు గాయపడ్డారు. గాయపడిన వారిని చికిత్స నిమిత్తం స్దానికులు ఖమ్మం వైద్యశాలకు తరలించారు.




## రాజకీయ అడుగులు వేస్తున్న అధికారులు

### ఎంఎల్ఏ వ్యతిరేక నాయకులతో కలిసి ప్రణాళికలు

దమ్మపేట రూరల్ ,మే 21 ప్రభాతవార్త :

చేసేది ప్రభుత్వ ఉద్యోగం. అధికార ప్రభుత్వానికి సానుకూలంగా తమ ప్రవర్తనలు లేకపోయినా పర్వాలేదుగానీ స్థానిక అధికార పార్టీ శాసనసభ్యునికి వ్యతిరేకంగా నడిచేవారికి వెన్నుదన్నుగా ఉంటడం ఎంతవరకు సమంజసమని పట్టణానికి చెందిన పలువురు బిఆర్‌యస్ నాయకులు చర్చించుకుంటున్నారు. రహస్య ప్రదేశాలలో, రహస్యంగా ఒకరొకరు తమ కార్లలో కలుసుకొని వ్యూహాలు రచించడంలో నిమగ్నమవుతున్నారు. అసలు చేయవలసిన ప్రభుత్వ ఉద్యోగ భాద్యతలను ఎప్పటికప్పుడు మొబైల్ ద్వారా కొనసాగిస్తున్నారని బిఆర్‌యస్ కార్యకర్తలు కొందరు ఆరోపిస్తున్నారు. పార్టీ ఐతే అధికార పార్టీయే గానీ స్థానిక శాసనసభ్యులు ఏ అధికారిక కార్యక్రమంలో హాజరైనా కొందరు నాయకులు మాత్రం కంటికి కనిపించరు. చెప్పుకొనేందుకు అధికార పార్టీ పేరే ఉపయోగిస్తారని బిఆర్‌యస్ కార్యకర్తలు విమర్శలు చేస్తున్నారు. ఎంఎల్ఏ మెచ్చా నాగేశ్వరరావు ఇప్పటికైనా మండలాల వారీగా ఎవరెవరు ఎలా ఉంటున్నారో, ? ఏ పార్టీకి మ్రొగ్గు చూపుతున్నారో...? ఇందుకు అధికారులు ఎవరెవరు సహకారం అందిస్తున్నారో...? వీళ్ళ వ్యూహాలను, ప్రతి వ్యూహాలను పరిశీలన చేయకపోతే వచ్చే ఎన్నికలలో తప్పనిసరిగా ఎదురుదెబ్బ తగిలే అవకాశం ఉందని స్థానిక బిఆర్‌యస్ నాయకులు కొందరు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. తప్పనిసరిగ్గా వీరిపై ఎంఎల్ఏ దృష్టి సారించాలని పలువురు బిఆర్ఎస్ నాయకులు తమ ఆవేధనను వ్యక్తం చేస్తున్నారు. చేతులు కాలిన తర్వాత ఆకులు పట్టుకుంటే ఏ మాత్రం లాభం ఉండదు కాబట్టి ముందుగానే సంబంధిత వ్యక్తులను గమనించి వారిపై అధికారిక చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

## దమ్మపేటలో రాజీవ్‌గాంధీ వర్ధంతి కార్యక్రమం



దమ్మపేట, మే 21 ప్రభాతవార్త:

మండల కేంద్రం దమ్మపేటలో భారతరత్న, మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. టిపిసి సభ్యురాలు సున్నం నాగమణి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మద్దిశెట్టి సత్యప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రాజీవ్‌గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. రాజీవ్‌గాంధీ ఊపిరి ఉన్నంత వరకూ దేశం కోసం అవిశ్రాంతంగా శ్రమించిన ధీరుడు అని, నిరుపేదలకు అండగా నిలిచిన ఆపద్బాంధవుడు అని, దేశాన్ని ప్రగతిబాటలో నడిపిన అజరామరుడు అని అన్నారు. ఈ కార్యక్రమంలో కూకులకుంట నాగబాబు, చీకటి శ్రీనివాసరావు, ఎస్‌కె షకూర్, వెలివెలి శ్రీనివాసరావు, చిలకా శ్రీనివాసరావు, భాస్కరరావు, గుంజి వెంకటేశ్వరావు, గుత్తి సత్యం, సర్వేశ్వరావు, తేజావత్ శ్రీనివాసరావు, బత్తుల గోపి తదితరులు పాల్గొన్నారు.

## చెట్లను తొలగించిన కెప్టెన్ బంజర సర్పంచ్

కామేపల్లి, మే 21, ప్రభాతవార్త :



ఈదురు గాలులతో కురిసిన భారీ వర్షంకు ప్రధాన రహదారికి ఇరువైపులా విరిగిపడిన చెట్లను, చెట్ల కొమ్మలను కెప్టెన్ బంజర సర్పంచ్ గుంపెనవల్లి అనంతరాములు ఆదివారం తొలగించారు. 3కిలోమీటర్ల పొడవున పడిపోయిన చెట్లను, కొమ్మలను జేసీబీ ద్వారా తొలగించి నిలిచి పోయిన రాకపోకలను పునరుద్దరించి ప్రజలు, ప్రయాణీకుల ఇబ్బందులను తొలగించారు. ఈ విషయంలో సర్పంచ్ అనంతరాములు కృషిని గ్రామస్తులు, ప్రయాణీకులు ప్రశంసించారు.



# తడిచిన వరి ధాన్యాన్ని కొనుగోలు చేయాలి: బొంతు



వైరా, మే21,ప్రభాతవార్త: అకాల వర్షానికి తడిచిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల్లో వెంటనే కొనుగోలు చేయాలని రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బొంతు రాంబాబు డిమాండ్ చేశారు. వైరా వ్యవసాయ మార్కెట్‌యార్డ్‌లో అకాల వర్షానికి తడిచిన వరి ధాన్యాన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని రైతు సంఘాల ఆధ్వర్యంలో వ్యవసాయ మార్కెట్‌యార్డ్ ఎదురుగా రాస్తారోకో చేశారు. రాస్తారోకోలో రైతు సంఘం నాయకులు బొంతు రాంబాబు, కాంగ్రేస్ పార్టీ జిల్లా నాయకులు మాలోతు రాందాస్‌నాయక్, కిసాన్‌ఖేత్ జిల్లా నాయకులు వెంకటనర్సి రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైరా వ్యవసాయ మార్కెట్‌యార్డ్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయడంలో విఫలమయ్యారని విమర్శించారు. వరి ధాన్యం తేమశాతం పేరుతో రోజుల తరబడి రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని, అకాల వర్షాలకు వరి ధాన్యం తడిచి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. మార్కెట్‌లో ఉన్న ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. రాస్తారోకో సందర్భంగా వైరా–మధిర ప్రధాన రహదారిపై వాహనాలు ట్రాఫిక్‌లో నిలిచిపోయాయి. ఈ సందర్భంగా ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. రాస్తారోకో సంఘటనపై జిల్లా అధికారులకు తెలియజేయడంతో మార్కెట్ చైర్మన్ బిడికె.రత్నం సంఘటనా స్థలానికి చేరుకొని రైతులకు హామీ ఇవ్వడంతో ధర్నాను విరమించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రేస్ పార్టీ నాయకులు మాలోతు రాందాస్‌నాయక్, సిపిఎం పార్టీ నాయకులు నాగేశ్వరరావు, రైతు సంఘం నాయకులు, రైతులు పాల్గొన్నారు.


# మూడో రోజుకు చేరిన 14వ వార్డు ఎస్సీ కాలనీవాసులు

### బల్వతి ఇనాం భూముల పోరాటం



వైరా, మే21ప్రభాతవార్త: వైరా మున్సిపాలిటీ పరిధిలో ఉన్న 14వ వార్డు ఎస్సీ కాలనీ సోమవరం రెవెన్యూలో సర్వే నెంబర్ 83, 91లకు సంబంధించిన బల్వతి ఇనాం పట్టాదారుల భూముల్లో 7ఎకరాల 16 కుంటలు సమగ్ర విచారణ జరిపి అక్రమ కట్టడాలను తొలగించి ఇనామ్ పట్టాదారుల వారసులకు ఇవ్వాలని రిలే నిరహార దీక్ష చేపట్టిన 9 మంది మాదిగ ఇనాం పట్టాదారు వారసులు దీక్షలో కూర్చొన్నారు. వెంటనే సంబంధిత అధికారులు స్పందించి సమగ్ర దర్యాప్తు చేసి వారి భూములను తిరిగి స్వాధీనపర్చాలని,లేనియెడల ఈ దీక్షను మరింత ఉధృతం చేస్తామని, 9 మంది ఇనామ్ పట్టాదారు వారసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పమ్మి తిరుమలరావు, కొమ్ము నాగేశ్వరరావు, మోదుగు విజయ్, పమ్మి ప్రేమ్‌కుమార్, కొమ్ము రాంబాబు, కాంపల్లి భూపతిరావు, కర్లకంటి నవీన్, పమ్మి దాసు, కొమ్ము విజయ్, పమ్మి మరియమ్మ, కొమ్ము బంగారమ్మ, కొమ్ము సుగుణమ్మ, కొమ్ము వెంకటమ్మ, కర్లకంటి కోటయ్య, పమ్మి సీతమ్మ, పమ్మి దేవకర్ణ, మోదుగు వాసు, పమ్మి వాఉ, పమ్మి వెంకటేశ్వర్లు, వివిధ పార్టీల నాయకులు, టిడిపి పార్టీ మండల అధ్యక్షులు చెరుకూరి చలపతిరావు, పట్టణ టిడిపి అధ్యక్షులు కిలారి సురేందర్, టిడిపి ఎస్సీ విభాగ మండల అధ్యక్షులు పమ్మి అర్జున్‌రావు, సిపిఐ(ఎంఎల్) పార్టీ వైరా డివిజన్ కార్యదర్శి కంకణాల అర్జున్‌రావు, బహుజన సమాజ్ పార్టీ నాయకులు నారపోగు ఉదయ్, స్వేరో మాదుగుల శరత్, యంగల వెంకీ, గడ్డల నాగరాజు తదితరులు సంపూర్ణ మద్దతు తెలిపారు.

# సాంకేతిక విప్లవానికి నాంది పలికిన రాజీవ్



కారేపల్లి, ప్రభాతవార్త, మే 21 దేశంలో సాంకేతిక విప్లవానికి నాంది పలికి నేడు మారుతున్న సాంకేతిక పరిజ్ఞానానికి మాజీ ప్రదాని రాజీవ్ అనుసరించిన విధానాలే కారణమని మండల కాంగ్రెస్‌అధ్యక్షులు తలారి చంద్రప్రకాష్, మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల అన్నారు. మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 32వ వర్ధంతిని పురస్కరించుకుని ఆదివారం కారేపల్లి బస్టాండ్ సెంటర్‌లో రాజీవ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ మాజీ ప్రదాని రాజీవ్ గాంధీ బడుదు బలహీనవర్గాల కోసం అట్టడుగు వర్గాల ఉన్నతికి ఎంతో కృషి చేసారన్నారు. ఆయన పరిపాలన విధానాలే నేటి సాంకేతిక మార్పులకు పునాది లాంటిదన్నారు. అభివృద్ధి చెందుతున్న దేశాల సరసన భారత దేశాన్ని నిలిపిన ఘనత అయనదేనన్నారు. దేశంలో బీదరికాన్ని పారదోలి సమసమాజ స్తాపనకు చేసిన కృషి మరువలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో తోటకూరి అనంతరామయ్య, సురేందర్ మణియార , మండల ఎస్‌టి సెల్ అధ్యక్షులు వాంకుడోతు గోపాల్, మజీ ఎంపిటిసి గడ్డం వెంకటేశ్వర్లు, చాంద్‌పాషా, తాజుద్దీన్, కైక, పోలగాని శ్రీనివాసరావు, రాములు, తదితరులు పాల్గొన్నారు.

### చదువుతోనే ఉజ్వల భవిష్యత్: ఎస్ఐ

కారేపల్లి, ప్రభాతవార్త, మే 21 చదువుతోనే ప్రతి ఒక్కరికి ఉజ్వల భవిష్యత్ ఉంటుందని కారేపల్లి ఎస్ఐ పి రామారావు అన్నారు. కారేపల్లిలో గల జిల్లా పరిషత్‌ఉన్నత పాఠశాలలో 2004–05 విద్యాసంవత్సరానికి సంబందించి 10వ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు మండల పంచాయతీ కార్యదర్శుల సంఘ అధ్యక్షులు భూక్యా తిలక్‌కిషోర్ పర్యవేక్షణలో నిర్వహించిన సమావేశంలో ఎస్ఐ మాట్లాడుతూ తల్లిదండ్రుల తరువాత విద్యను బోదించే గురువే మన జీవితానికి ఆదర్శంగా నిలుస్తారన్నారు. నేడు సమాజంలో ఉన్నత సా ్థనం పొందాలంటే విద్యతోపాటు నలుగురికి సేవ చేసే గుణం అలవర్చుకోవాలన్నారు ప్రధానంగా సమాజ ఉన్నతికి ప్రతి ఒక్కరి అవసరం ఉంటుందని దానిలోబాగంగానే ఇతరులకు సహాయం అందించటం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. నేటికీ అనేక మంది తమ ప్రతిభా పాటవాలు కలిగి ఉన్నా ఆర్దిక పరంగా ఇబ్బందులు పడుతున్న క్రమంలోవారికి తోడ్పాలని సూచించారు. ఈ కార్యక్రమంలో





పూర్వవిద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన పొంగులేటి వర్గీయులు

కారేపల్లి, ప్రభాతవార్త, మే 21 సింగరేణి మండలం బోటితండాకు చెందిన ధర్మసోతు బిక్కి కుటుంబాన్ని ఆదివారం పొంగులేటి వర్గీయులు, వైరా నియోజకవర్గ ఎంఎల్ఏ అభ్యర్ది బానోతు విజయాబాయి పరామర్శించారు

ఈ సందర్బంగా బిక్కు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు ఇమ్మడి తిరుపతిరావు, మల్లెల నాగేశ్వరరావు, ఎండి హనీఫ్, ఎస్‌కె సైదులు, బానోతు రవీందర్ తదితరులు పాల్గొన్నారు






### మధు విద్యాలయం పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక



వైరా, మే21,ప్రభాతవార్త: వైరాలోని మధు విద్యాలయంలో 1993–94 బ్యాచ్‌కి చెందిన పదో తరగతి విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చైతన్య విద్యాసంస్థల చైర్మన్ మల్లెంపాటి వీరభద్రరావు ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ తమ విద్యాలయంలో చదివిన అనేక మంది విద్యార్థులు ఉన్నతస్థాయిలో ఉండటం సంతోషకరంగా ఉందని అన్నారు. అనంతరం పూర్వ విద్యార్థులు ఒకరినొకరు తమ పాత జ్ఞాపకాలను పంచుకొని ఆనందంగా, ఉల్లాసంగా గడిపారు. ఈ ఆత్మీయ సమ్మేళనానికి దేశ విదేశాల నుంచి పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మల్లెంపాటి ప్రసాద్, రంజిత్, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

### ఆర్యవైశ్య మహిళా సభ్యులు ఆర్థిక సాయం

వైరా, మే21,ప్రభాతవార్త: వైరా ఆర్యవైశ్య పట్టణ, మండల కమిటీ మహిళల సభ్యుల ఆధ్వర్యంలో తిరువూరులో సిఐ ఆఫీస్ దగ్గరలో వైరాకు చెందిన నర్సింహారావు వంట మాస్టర్‌గా పనిచేసూనత నివసిస్తున్నాడు. మేస్త్రి ఇటీవల వైరాలో ఒక గుడిలో వంట చేస్తున్న సమయంలో గంజి కాలు మీద పడి శరీరం కాలిపోయింది. వాళ్ళ భార్యకి కొన్ని సంవత్సరాలుగా పక్షవాతం, కొడుకు, కూతుళ్ళు పట్టించుకోరు, భార్యని చూసుకోవడానికి ఆయన తపనప ఎవరూ లేరని తెలుసూకని జరిగిన ప్రమాదం తెలుసుకొని మహిళా సభ్యులు ముందుకు వచ్చి వైద్య ఖర్చుల నిమిత్తం రూ.7700లను కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ, మండల కమిటీ ఆర్యవైశ్య మహిళా సభ్యులందరూ పాల్గొన్నారు.

### వంట మేస్త్రికి ఆర్థిక సహాయం



లయన్స్‌క్లబ్ ఆప్ వైరా వారి ఆధ్వర్యంలో ఇటీవల వైరాలో వంట చేస్తున్న నర్సింహారావుకు గంజి కాలు మీద పడి అనారోగ్యానికి గురయ్యాడు. విషయం తెలుసుకున్న సభ్యులు ఆర్యవైశ్య సంఘ నాయకులు కలిసి రూ.10వేలను వారి కుటుంబ సభ్యులకు అందజే శారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ అధ్యక్షులు చింతోజు నాగేశ్వరరావు, పిడిజి డాక్టర్ కాపా మురళికృష్ణ, విడిజి2ఈ నంబూరి మధుసూదనరావు, జిఎంటి యు.శ్యామ్‌బాబు, డాక్టర్ భూమాత కృష్ణమూరినత, రామాలయం చైర్మన్ మిట్టపల్లి సత్యంబాబు, మిట్టపల్లి నాగేశ్వరరావు, వనమా వెంకటమల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు. ఫోటో నెం: 1

### దశదిన కర్మకు హాజరైన బిఆర్ఎస్ నేతలు

కారేపల్లి, ప్రభాతవార్త, మే 21 బోటితండా సర్పంచ్ దరమ్‌సోతు మౌనిక అత్త ధర్మసోతు బిక్కి దశదిన కర్మకు ఆదివారం బిఆర్ఎస్ నేతలు హాజరై చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మాలోతు శకుంతల, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్ష కార్యదర్శులు పెదబోయిన ఉమాశంకర్, ఇస్లావత బన్సీలాల్, సర్పంచ్‌లు మాలోతు కిషోర్, బానోతు కుమార్, బానోతు శంకర , మర్సకట్ల రోశయ్య భూక్యా రాంకిషోర్, బానోతు కుమార్, బానోతు వీరన్న (చక్రం) పాల్గొన్నారు.

# ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలి



తల్లాడ, మే 21, ప్రభాతవార్త

శనివారం రాత్రి కురిసిన భారీ వర్షానికి తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు తాతా భాస్కరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల పరిధిలోని కలకొడిమ గ్రామంలో తడిసిన ధాన్యాన్ని ఆదివారం రైతు సంఘం ఆధ్వర్యంలో పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ గత నెల రోజుల నుంచి రైతుల ధాన్యాన్ని ప్రతి గింజ కొనుగోలు చేస్తామని చెప్పిన ప్రభుత్వం ఇంత వరకు ధాన్యం కొనుగోలు చేయని కారణంగా శనివారం రాత్రి కురిసిన వర్షానికి ధాన్యం తడిసి ముద్దయిందని, వెంటనే ధాన్యాన్ని కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. కలకొడిమ సహకార సంఘం సీఈఓతో మాట్లాడి రైతులకు నష్టం జరగకుండా సకాలంలో లారీలు తీసుకువచ్చి, మిల్లర్లతో మాట్లాడి ధాన్యం తరలించాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు పులి కృష్ణయ్య, ఆదూరి జీవరత్నం, పావకంటి లాజర్, కంచెపోగు ముత్తయ్య, వడ్డే రమేషన, ఆదూరి శ్రీను, వెంకటి, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను సన్మానించిన వీఆర్ఏలు



కల్లూరు, మే 21, ప్రభాతవార్త

కల్లూరు ఎంపిడిఓ కార్యాలయంలో ఆదివారం సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్యను వీఆర్ఏల సంఘం తరఫున ఘనంగా సన్మానించారు. అసెంబ్లీలో తమ సమస్యలపై మాట్లాడి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లడంతో క్రమ బద్ధీకరించాలని దీని పట్ల మా కుటుంబాల్లో ఎంతో లబ్ది, వెలుగు చేకూరిందని ఎమ్మెల్యేను ఏనాటికి, ఎప్పటికీ మరవబోమని జిల్లా అధ్యక్షులు అజీజ్, కార్యదర్శి లింగరాజులు అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ వీఆర్ఏల సంఘం అధ్యక్షులు జానీ, మండల అధ్యక్షులు భూక్య శ్రీనివాసరావు, జిల్లా, మండల వీఆర్ఏలు పాల్గొన్నారు.

## వానరాలను పెంచి పోషిస్తున్న ఎన్ఎస్‌పి సిబ్బంది



కల్లూరు, మే 21, ప్రభాతవార్త

కల్లూరులోని ఎన్ఎస్‌పి, నీటి పారుదల శాఖ పర్యవేక్షక ఇంజనీర్ వారి కార్యాలయ ఆవరణలో సిబ్బంది కోతులను మధ్యాహ్న సమయంలో ఆహారం వేసి పెంచి, పోషిస్తున్నారు. మధ్యాహ్న భోజన సమయంలో భోజనం తిన్న తరువాత మిగిలి పోయిన ఆహారాన్ని కోతులకు వేస్తున్నారు. సుమారుగా వెయ్యికి పోగా కోతులు మధ్యాహ్న సమయంలో భోజన సమయానికి అక్కడికి వస్తాయి. ఎస్ఈ కార్యాలయంలో పనిచేస్తున్న సిబ్బంది సుమారుగా 20 మంది మధ్యాహ్న సమయంలో కొద్ది గొప్పో మిగిలిన ఆహారాన్ని వాటికి వేస్తూ మూగజీవాలను పెంచి పోషిస్తున్నారు.

## ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి

హోలియా, ప్రభాతవార్త, మే 21:

స్వర్గీయ రాజీవ్ గాంధీ వర్ధంతి కార్యక్రమాన్ని అనుముల మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో హాలియా మున్సిపాలిటీ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి అధ్యక్షతన ఆదివారం హాలియాలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ భారతదేశంలో ఐటీ రంగానికి పునాదాలు వేసి విప్లవాత్మకమైన మార్పులు తీసుకువచ్చి నిరుపేదలకు అండగా నిలిచినది రాజీవ్‌గాంధీ అని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా సహాయ కార్యదర్శి పొదిల కృష్ణ, పీసీఎస్ డైరెక్టర్ కుందూరు శ్రీనివాస్‌రెడ్డి, మాజీ సర్పంచ్ జాపల్లి శ్రీనివాస్, మాజీ ఉపసర్పంచ్ పాంపాటి శ్రీనివాస్, పిల్లి అంజనేయులు, గడ్డం రమణయ్య, నామిని సుధాకర్, హనుమంతరావు, వర్కాల మల్లారెడ్డి, గుర్రం అమరేందర్‌రెడ్డి, బొంగరాల ఏసురాజు, గోపిశెట్టి వెంకన్న, దండెం రాంరెడ్డి, నకిరేకంటి సైదులు, మురళి, సింగారపు నగేష్, యడవల్లి రంజిత్, వసంత్‌కుమార్, దేవేందర్, సురభి నరేందర్, కడమంచి శ్రీనివాస్, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## దేశంకోసం రాజీవ్ కుటుంబం త్యాగం



మహబూబాబాద్ రూరల్, మే21, ప్రభాతవార్త

దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత కాంగ్రెస్‌పార్టీ ఎంతో అభివృద్ధి చేయడంలో కీలకభూమిక పోషించిందని అందులో మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్‌గాంధీ కుటుంబం ఎంతో త్యాగం చేశారని టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్నం శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. ఆదివారం రెడ్యాల గ్రామంలో రాజీవ్‌గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. రాజీవ్‌గాంధీ ఉగ్రవాదుల దాడుల్లో మరణించారని పండింట్ జవహర్‌లాల్ నెహ్రూ నుండి ఇందిరాగాంధీ తర్వాత దేశానికి ఆయన చేసిన కొన్ని సంస్కరణలు ఇప్పుడు ఎంతో ఉపయోగపడుతున్నాయని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో నునావత్ రాధ, ఎదేళ్ల యాదవరెడ్డి, కత్తిస్వామి, బైరు అశోక్‌గౌడ్, నర్సింగ్ శ్రీనివాస్, గొల్లపల్లి ప్రభాకర్, గంజి గోవర్ధన్, అంబాల శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పేదల గుడిసెలను కూల్చిన అధికారులు

మహబూబాబాద్, మే21, ప్రభాతవార్త

మున్సిపాలిటీ పరిధిలో నూతన కలెక్టరేట్ భవన సమీపంలోని ప్రభుత్వ భూమిలో పేదలు వేసుకున్న గుడిసెలను ఆదివారం అధికారులు తొలగించారు. దీంతో అక్కడి వాతావరణం ఒక్కసారిగా ఉద్రిక్తతకు దారితీసింది. పోలీసుబలగాలు, మున్సిపల్, రెవిన్యూ సిబ్బంది మోహరించి జెసిబి సహాయంతో కూల్చివేశారు. దీంతో మహిళలందరు జెసిబికి అడ్డంగా తిరిగడంతో సిబ్బంది వారిని తొలగించి పేదలు వేసుకున్న గుడిసెలను



పూర్తిగా నెలమట్టం చేశారు. మహబూబాబాద్ జిల్లాలో వేల ఎకరాల ప్రభుత్వ భూమిని అధికారపార్టీ, ఇతర పార్టీ నాయకులు కబ్జాచేస్తే చూసిచూడనట్టు వ్యవహరించిన అధికారులు మాత్రం పేదలు తలదాచుకోవడం కోసం మురెడు స్థలంలో గుడిసెలు వేసుకుంటే వారు వేసుకున్న గుడిసెలను నిర్దాక్షణ్యంగా తొలిగించడం ఏంటని గుడిసెవాసులు వాపోతున్నారు. నిరుపేదలైన వారు అప్పుచేసి వేసుకున్న గుడిసెలను ఇలా తొలగించడంతో తమకు దిక్కులేకుండా పోయిందని కన్నీరుమున్నీరు అవుతున్నారు. అధికారులను బ్రతిమిలాడిన కనికరం చూపకుండా, చిన్నపిల్లలు, వృద్ధులు, వికలాంగులు ఉన్నా పట్టించుకోకుండా ఇలా చేయడం బాధాకరంగా ఉందన్నారు. గుడిసెలు తొలగించిన తర్వాత ఎర్రటి ఎండలో ఉండాల్సి న దుస్థితి ఏర్పడిందని ఇదేనా బంగారు తెలంగాణ అని వారు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం చొరవచూపి తమకు న్యాయం చేయాలని వేడుకుంటున్నారు.

## కుక్కల స్వైర విహారంతో బెంబేలెత్తుతున్న గ్రామస్థులు

మరిపెడ, మే21, ప్రభాతవార్త

మండలంలోని ఆనేపురం శివారు వెంకట్యతండా, మేగ్యతండాలలో ఆదివారం పిచ్చికుక్కలు స్వైరవిహారం చేసి 15మందిపై దాడి చేశాయి. అందులో చిన్నపిల్లలు ఎక్కువగా ఉన్నారు. కుక్కలు రోడ్లపై స్వైరవిహారం చేస్తూ కనిపించిన వారిని కనిపించినట్లు గాయపరిచాయి. వెంకట్యతండా సర్పంచ్ సూరానాయక్ యువకులు, గ్రామస్థులు కలిసి దాడికి పాల్పడ్డ కుక్కలను చంపేశారు. కుక్కకాటుకు గురైన వారందరు మరిపెడ పిహెచ సిలో వ్యాక్సిన్ వేసుకున్నారు. ఎండలు ముదరడంతో గ్రామాలలో వీధి కుక్కలు పిచ్చిగా ప్రవర్తిస్తూ కనిపించిన వారిని కరుస్తున్నాయని చిన్నపిల్లలు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సర్పంచ్ కోరారు.




## ఘనంగా రాజీవ్‌గాంధీ వర్ధంతి వేడుకలు



తల్లాడ, మే 21, ప్రభాతవార్త

మాజీ మంత్రి, ఏఐసిసి సీనియర్ ఉపాధ్యక్షులు, ఏఐసిసి మెంబర్ సంభాని చంద్రశేఖర్ ఆదేశాల మేరకు మండల కేంద్రమైన తల్లాడలో స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్‌గాంధి 32వ వర్ధంతి వేడుకలను మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్తగూడెం రోడ్‌లో గల రాజీవ్‌గాంధి విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. మండల కాంగ్రెస్ అధ్యక్షులు కాపా సుధాకర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దగ్గుల రఘుపతిరెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కటికి కిరణ్‌కుమార్, కిసాన్ సెల్ అధ్యక్షులు ఎర్రి కృష్ణారావు, జిల్లా ఎస్ఎస్ఎల్ కన్వీనర్ బలవంతపు రవీంద్ర, పట్టణ అధ్యక్షులు నాగిరెడ్డి, మండల ఎస్సీ సెల్ నాయకులు తాళ్ళ వెంకటేశ్వర్లు, ఎస్టీ సెల్ అధ్యక్షులు అంజయ్య, కోసూరు వెంకటేశ్వర్లు, గొల్లగూడెం మాజీ సర్పంచ్ గుండ్ల వెంకటేశ్వర్లు, భూషణం, ఎక్కిరాల శ్రీను, షేక్ జమాల్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విత్తన దుకాణాల్లో స్టేట్ సీడ్ టాస్క్ ఫోర్స్ టీమ్ తనిఖీలు



తల్లాడ, మే 21, ప్రభాతవార్త

మండల కేంద్రమైన తల్లాడలో ఆదివారం పలు విత్తన దుకాణాలను స్టేట్ సీడ్ టాస్క్ ఫోర్స్ టీమ్ తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా వ్యవసాయశాఖ కమీషనరేట్ ఏడిఏ శివానంద్ రికార్డులను తనిఖీ చేసి, విత్తన డీలర్లకు తగు సూచనలు చేశారు. విత్తన డీలర్లు రిజిస్టర్లను అప్‌డేట్ చేసుకోవాలని, తప్పనిసరిగా స్టాక్ బోర్డు ప్రదర్శించాలని, అనుమతి ఉన్న విత్తనాలను మాత్రమే విక్రయించాలని, రైతులకు కొనుగోలు చేసిన విత్తనాలకు బిల్లు ఇవ్వాలని డీలర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏసిపి టి. వెంకటేశ్వర్లు, మండల వ్యవసాయ అధికారి ఎండి. తాజుద్దీన్, సీడ్ సర్టిఫికేషన్ ఆఫీసర్ వేణుమాధవ్, ఏఓ టెక్నికల్ రాజు, ఎఎస్ఐ శ్రీనివాస చారి తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ డీలర్ల సమస్యలను పరిష్కరించాలి

హాలియా, ప్రభాతవార్త, మే 21:

రేషన్ డీలర్ల సమస్యలను పరిష్కరించి తమ న్యాయమైన డిమాండ్లను నేరవేర్చాలని రేషన్ డీలర్ల సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పొరెడ్డి నాగరాజు, వైద్యుల సత్యనారాయణ ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం తెలంగాణ రాష్ట్ర రేషన్ డీలర్ల ఐక్య కార్యచరణ కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు ఎమ్మెల్యే నోముల భగత్‌కు వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ రేషన్ డీలర్లకు వేతనం ఇవ్వాలని, రాష్ట్రంలోని సుమారు 168 గోదాం పాయింట్లలో వేబ్రిడ్జిలు ఏరాపటు చేయాలన్నారు. త్రి రేషన్ డీలర్‌కు పది లక్షల ఇన్సురెన్స్ కల్పించాలని, కారుణ్య నియామకాల గరిష్ఠ వయోపరిమితి 50 సంవత్సరాలకు పెంచాలని, డీలర్ మరణించినప్పుడు దహన సంస్కారణలకు 50వేల రూపాయలను ప్రభుత్వమే చెల్లించాలని, ఇతర నిత్యవసర సరుకులు రేషన్ షాపుల ద్వారా పంపిణీ చేయాలని వినతి పత్రంలో కోరారు. కార్యక్రమంలో మిర్యాలగూడ డివిజన్ అధ్యక్షులు పగిళ్ల వెంకటేశ్వర్లు, అయా మండలాల అధ్యక్షులు కోట్ల అశోక్, యూసుఫ్, మోహన్, దత్తు, వెంకటేశం, దామోదర్, రామలింగయ్య, ధనలక్ష్మి, శ్రీనివాస్, మదన్, మోహన్, తదితర డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

# భారతరత్న మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు




నర్సంపేట, మే 21, ప్రభాతవార్త

ఘనంగా భారతరత్న మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలను నర్సంపేట కాంగ్రెస్ నాయకులు నిర్వహించారు. దేశంలో కంప్యూటర్ యుగానికి ఆద్యుడు ఓటు హక్కు వయస్సు 21 సంవత్సరాల నుండి 10 సంవత్సరాలకు కుదించి యువతకు ఓటు హక్కు కల్పించి దేశంలో పంచాయతీ రాజ్ వ్యవస్థ తీసుకువచ్చి గ్రామాలకు ఒక రూపు తీసుకువచ్చిన మహానుభావుడు భారతదేశంలో ఐటి రంగానికి పునాదులు వేసిన మార్గదర్శి దివంగత ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా నర్సంపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు బత్తిని రాజేందర్ ఆధ్వర్యంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వారి చిత్రపటానికి పూల మాలల వేసి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ చింతల సాంబరెడ్డి, వరంగల్ జిల్లా ఓబీసీ అధ్యక్షులు ఒర్సు తిరుపతి, కౌన్సిలర్ ఎలకంటి విజయ్ కుమార్, ఓబీసీ జిల్లా అధ్యక్షులు మెరుగు సాంబయ్య, ముత్తినేని వెంకన్న, నూనె పద్మ, ఇస్లావత్ పద్మ, ఆడెపు రమాదేవి, కంచర్ల వెంకన్న, ఒర్సు సాంబయ్య, నాదేం నగేష్, మోటం రవికుమార్, గొర్రె నవీన్, పొన్నం నరసింహారెడ్డి, రమేష్, వెంకటేశ్వర్లు, కృష్ణ, సంధ్య, రజిత, సాయి పటేల్ తదితరులు పాల్గొన్నారు.

చెన్నారావుపేటలో...

చెన్నారావుపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ కార్యాలయంలో ఆదివారం మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు నన్నెబోయిన రమేష్ యాదవ్ రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు హంస వీరేంద్రనాథ్, బీజీ సెల్ మండల ఉపాధ్యక్షులు ఆకుల అశోక్, నాయకులు జెపాల్ రెడ్డి, వనపర్తి చేరాలు, దొంతి బాబు, హంస బ్రద్రయ్య, మోహన్ రెడ్డి, యువ నాయకులు లక్క విజేందర్, హంస నవీన్ తదితరులు పాల్గొన్నారు.

నెక్కొండలో..

నెక్కొండ మండల కేంద్రంలో నెక్కొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రాజీవ్ గాంధీ సెంటర్లో రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసిన నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్ నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజకొండ రఘు, రెడ్లవాడ మరియు గొల్లకుంట ఎంపీటీసీలు మాలోతు రవి నాయక్, కునుసోతు సరోజ శంకర్, ఓబీసీ మండల అధ్యక్షులు మాతాటి శ్రీనివాస్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి, కొల్లి సుబ్బారెడ్డి, ఈదునూరి సాయికృష్ణ, మూసిన శ్రీనివాస్, గంధం సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆ భూమి పట్టాభూమే..!

నర్సంపేట, మే 21, ప్రభాతవార్త

పట్టణంలోని 204 సర్వే నెంబర్లో ఉన్న 20 గుంటల భూమి పట్టా భూమే అని బాధితులు తెలిపారు. నర్సంపేటకు చెందిన నంగునూరి మహబూబ్‌రెడ్డి 1961లో ఈ సర్వే నెంబర్లో ఉన్న ఆరు ఎకరాల 28 గుంటల భూమిలో నుండి ఆరు ఎకరాల 8గుంటల భూమి మాత్రమే అప్పటి గవర్నర్‌కు డాక్యుమెంట్ నెంబర్ 31/62 ప్రకారం గిఫ్ట్ రిజిస్ట్రేషన్ చేయించడం జరిగింది. ఈ భూమిలో గిరిజన అభివృద్ధి సంస్థ ప్రభుత్వ జూనియర్ కళాశాలను నిర్మించడం జరిగింది. మిగతా 20 గుంటల భూమిని మహబూబ్‌రెడ్డి కుమారుడైనా నంగునూరి శ్రీనివాస్ పేరుమీద 1997లో హైకోర్టు నుంచి లీగల్ ఆర్డర్ తీసుకొని పట్టా చేయించుకున్నాడు. అప్పటి కలెక్టర్, ఆర్డీవో ఎంఆర్వోలు, పూర్తి విచారణ చేసి నంగునూరి శ్రీనివాస్ పేరుమీద పట్టా అందించగా అతడు తన అవసరం నిమిత్తం కొంత మంది ప్రైవేటు వ్యక్తులకు భూమిని విక్రయించాడు. అయితే ఇటీవల కాలంలో కొంత మంది నిరుపేదలు 204 సర్వే నెంబర్లో ఖాళీగా ఉన్న భూమిలో గుడిసెలు వసుకొని నివాసం ఉంటున్నారు. ఖాళీగా ఉన్న భూమిని శ్రీనివాస్‌రావు నుంచి కొనుగోలు చేసిన వారు చదును చేస్తుండగా ఇది కూడా ప్రభుత్వ భూమే అని కొంత మంది తిరగబడుతున్న సంఘటన జరుగుతుంది. కానీ ఇట్టి భూమి ని కొనుగోలు చేసిన వ్యక్తులు రెవిన్యూ రికార్డులో తమ పేర ఎక్కించుకోవడం జరిగింది. సంబంధిత తహసీల్దార్ చేత కూడా పట్టాలు చేయించుకొని ఇటీవల తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన 58, 59 జీవో ప్రకారం అట్టి భూమికి ఎల్ఆర్ఎస్ కట్టుకొని అనుమతులు తీసుకున్నారు. ఇట్టి భూమి ప్రభుత్వ భూమి కాదని ముమ్మాటికి పట్టా భూమే అని బాధితులు వాపోయారు. కొంత మంది కావాలనే ప్రభుత్వ భూమి అని ప్రచారం చేస్తూ అడ్డుపడటం సరికాదని ఇట్టి భూమిపై వాస్తవాలు తెలుసుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు.

# లింగగిరిలో విగ్రహాల ప్రతిష్టాపన మహోత్సవ వేడుకలు

చెన్నారావుపేట, మే 21, ప్రభాతవార్త

మండలంలోని లింగగిరి గ్రామంలో శ్రీ కంఠ మహేశ్వర స్వామి విగ్రహాల ప్రతిష్టాపన మహోత్సవ వేడుకలు ఆదివారం జరిగాయి. స్థానిక గీత పారిశ్రామిక సహకార సంఘం వారి ఆధ్వర్యంలో కంఠ మహేశ్వర స్వామితో పాటు సురమాంబ, ఎల్లమ్మతల్లి, వనమైసమ్మ దేవతల విగ్రహాల పునఃప్రతిష్టాపన వేడుకలకు జడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. స్థానిక గౌడ కులస్తులతో కలిసి వేడుకల్లో పాల్గొని విగ్రహాల పునఃప్రతిష్టాపన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కుల సంఘాలకు రాష్ట్ర ప్రభుత్వం తగిన సహకారం అందిస్తుందన్నారు. కులవృత్తిని నమ్ముకొని జీవిస్తున్న గౌడ కులస్తులకు తగిన ప్రాధాన్యత ఇస్తామన్నారు. తమ యొక్క ఇష్టదైవమైన కంఠ మహేశ్వరస్వామి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. కాగా ఈ వేడుకలకు విచ్చేసిన జడ్పీ ఫ్లోర్‌లీడర్‌ను స్థానిక గౌడ సంఘం పెద్దలు సన్మానించారు. ఈ కార్యక్రమంలో జడ్పీకోఆప్షన్ సభ్యులు ఎండి.రఫి, గౌడ సంఘం బాధ్యులు, పులి చిన్నరమేష్, పులి పెద్ద రమేష్, పరకాల రాజన్న, పరకాల వెంకటమల్లు, మల్లం సాగర్, పులి సుమన్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు కుండె మల్లయ్య, అనుముల కుమారస్వామి, బూరుగు రాజశేఖర్, మాజీ జడ్పీటీసి, మాజీ ఎంపిపిలు జున్నుతుల రాంరెడ్డి, జక్క అశోక్, బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు మాదారపు శ్రీనివాస్, మెడబోయిన కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## జల్లిలో గొడవ పలువురిపై కేసు నమోదు

చెన్నారావుపేట,: మండలంలోని జల్లి గ్రామంలో జరిగిన గొడవలో పలువురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ మహేందర్ తెలిపారు. స్థానిక మున్నూరుకాపు సంఘం గ్రామ అధ్యక్ష ఎన్నికలు ఆదివారం నిర్వహించారన్నారు. చిన్నపాటి గొడవతో ఇరు వర్గాలుగా విడిపోయి ఒకరిపై ఒకరు దాడికి దిగారు. దీంతో పలువురికి గాయాలు కాగా పరస్పరం ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఇరు వర్గాలపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

## రెడ్డి ఆత్మీయ సమ్మేళనం విజయవంతం చేయాలి



నర్సంపేట, మే 21, ప్రభాతవార్త

స్థానిక నర్సంపేట పట్టణము యందు ఆదివారం రెడ్డి కార్యాలయ వేదిక యందు రెడ్డి సంక్షేమ పరపతి సంఘం అధ్యక్షులు కంది గోపాల్ రెడ్డి, ఎర్ర యాకుబ్‌రెడ్డిల ఆధ్వర్యంలో రెడ్డి ఆత్మీయ సమ్మేళనం పోస్టర్ ఆవిష్కరణ ఏర్పాటు చేయగా ముఖ్య అతిథిగా రెడ్డి సంఘం రాష్ట్ర అధ్యక్షులు గోపు జైపాల్ రెడ్డి పాల్గొని పోస్టర్ ఆవిష్కరణ విడుదల చేసి మాట్లాడుతూ చట్ట భద్రతతో కూడిన రెడ్డి కార్పొరేషన్‌ను వేంటనే ఏర్పాటు చేయాలని మరియు ఇతర అభివృద్ధి కార్యక్రమాల గురించి ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ రెడ్డి ఆత్మీయ సమ్మేళన సమావేశం రెడ్డి సంఘాల ఐక్య కార్యచరణ కమిటీ (రెడ్డి ఐకెపి) ఉమ్మడి వరంగల్ జిల్లా ఆధ్వర్యంలో జూన్ 1వ తారీకు గురువారం హన్మకొండ జిల్లా మడికొండలో రెడ్డి కన్వెన్షన్ హాల్ నందు జరిగే ఆత్మీయ సమ్మేళనానికి రెడ్డి కుల బాంధవులు ప్రతి గ్రామంలో నుండి ఏకమై అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మోతె తిరుపతి రెడ్డి, మల్లాడి రవీందర్ రెడ్డి, బొమ్మిన పెల్లి కేశవరెడ్డి, పల్లె శ్రీనివాస్ రెడ్డి, చెరుకుపల్లి గోపాల్ రెడ్డి, బొద్దిరెడ్డి నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఏఐసీసీ సభ్యులు దొంతి



నెక్కొండ, మే 21, ప్రభాతవార్త

నెక్కొండ మండలం పెద్ద కొర్పోల్ గ్రామం నెక్కొండ మండల కిసాన్ సెల్ అధ్యక్షులు గై లక్ష్మణ్ కుమార్తె ఎంగేజ్మెంట్ కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులను ఏఐసీసీ సభ్యులు నర్సంపేట మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో డోర్నకల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కో ఆర్డినేటర్ నర్సంపేట నియోజకవర్గం టీపీసీసీ సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి, నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు, తోకల శ్రీనివాస్ రెడ్డి, బోడ శ్రీకాంత్, లావుడియా తిరుమల్, వేముల ఇంద్రదేవ్, ఎర్రోళ్ల బాబు తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాలు అమ్మితే చర్యలు తప్పవు

నర్సంపేట, మే 21, ప్రభాతవార్త



నకిలీ విత్తనాలు అమ్మితే విత్తన షాపుల యజమానులపై చర్యలు తప్పవని ఏడీఏ, కమిషనర్ ఆఫీసర్ శ్రీదేవి, వినయ్‌కుమార్ అన్నారు. ఆదివారం వ్యవసాయ శాఖ తెలంగాణ కమిషనర్ ఆదేశానుసారం రాష్ట్రస్థాయి సీడ్ టాస్క్ ఫోర్స్ బృందం నర్సంపేట మండలంలోని ముగ్ధుంపురం గ్రామంలో గల శ్రీరామ విత్తనోత్పత్తి సంఘం యొక్క ప్రాసెసింగ్ ప్లాంట్‌ను తనిఖీ చేశారు. అదేవిధంగా నర్సంపేటలో వివిధ విత్తన దుఖాణాలను తనిఖీ చేశారు. ఈ తనిఖీలో భాగంగా పత్తి, మిరప, మొక్కజొన్న విత్తన నిల్వలను స్టాక్ రిజిస్టర్లను గోదుమలను పరిశీలించారు. ఈ తనిఖీలో స్థానిక మండల వ్యవసాయ అధికారి, టి.కృష్ణకుమారి పాల్గొన్నారు.

# రాజకీయాల్లో కూడా రిటైర్మెంట్ అవసరం

- ఎమ్మెల్యే వనమా ఇక రిటైర్మెంట్ తీసుకోండి..
- తండ్రి అధికారాన్ని అడ్డం పెట్టుకొని ఇంకెన్ని రోజులు బెదిరిస్తావు
- వృద్దాప్యంలో పెద్దవారిని కష్టపెట్టకుండా రెస్ట్ ఇవ్వాలి
- ఈ సారి ఎన్నికల్లో పోటీ చేస్తా.. సూచన ప్రాయంగా చెప్పిన గడల
- జీఎస్ఆర్ ట్రస్టు అధినేత, హెల్త్ డైరెక్టర్ గడల శ్రీనివాసరావు



కొత్తగూడెం, మే 21 – ప్రభాతవార్త:

ఎవరైనా సరే తమ తల్లిదండ్రులు వృద్దాప్యంలో ఉంటే వారితో సేవలు చేయించుకోవడానికి ఇష్టపడరు... వారికి కావాల్సినంత విశ్రాంతిని ఇవ్వడానికే ఎక్కువగా ఆలోచిస్తారు... అలానే వృద్దాప్యంలో ఇంకెన్ని రోజులు కష్టపడి పదవిని అనుభవిస్తారు... ఇక మీరు సెలవు తీసుకుంటే యువరక్తం రాజకీయాల్లోకి అడుగుపెట్టి మరింత అభివృద్ధి చేసి చూపిస్తారు... ప్రభుత్వ కొలువుల్లో ఉన్నట్లుగానే రాజకీయాల్లో కూడా రిటైర్మెంట్ చాలా అవసరం అని రాష్ట్ర హెల్త్ డైరెక్టర్, జీఎస్ఆర్ ట్రస్టు అధినేత గడల శ్రీనివాసరావు హితవు పలికారు. పాల్వంచ మండలంలోని ఉల్వనూరు గ్రామంలో నిర్వహించిన వాలీబాల్ పోటీల ముగింపు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని విజేతలకు బహుమతులు అందించారు. ఈ సందర్భంగా పాల్వంచ జనహిత కార్యాలయం నుంచి ఉల్వనూరు వరకు జీఎస్ఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. డాక్టర్ గడల శ్రీనివాసరావు ఫోటోతో ఉన్న ఫేస్ మాస్కులను ధరించి యువత పాల్గొనడం విశేషం. అట్టహాసంగా జరిగిన ఈ భారీ ర్యాలీలో అడుగడుగునా నృత్యాలతో, పూల దండలతో, మంగళ హారతులతో గడలకు జనం స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జరిగిన సభలో గడల శ్రీనివాసరావు ఘాటైన విమర్శలు చేశారు. కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు మీరు ఇక రిటైర్మెంట్ తీసుకోవాల్సిందేనని, 80 ఏళ్ల వయస్సులో మిమ్మల్ని ఇంకా కష్టపెట్టడం సరికాదని అన్నారు. తండ్రి అధికారాన్ని అడ్డం పెట్టుకొని ఆయన తనయుడు ఇంకెన్ని రోజులు జనాలను బెదరిస్తారని, వారి ఆగడాలకు ప్రజలకు చెక్ పెట్టే రోజులు దగ్గరపడ్డాయని చెప్పారురు. గత ఎన్నికలే లాస్ట్.. ప్లీజ్ ఒక్కసారి ఓటేసి గెలిపించండి అంటూ ఎమ్మెల్యే వనమా చెప్పిన మాటలు అందరికీ గుర్తున్నాయని, కానీ ఈ సారి కూడా తానే పోటీ చేస్తానని చెప్పడం విడ్డూరంగా ఉందని, ఇంకా ఎంతకాలం వృద్దాప్యంలో పెద్దవారిని కష్టపెట్టడం అంటూ చెప్పారు. తాను ప్రజలకు మంచి చేయడానికి వస్తే అడ్డుకుంటారా అని ప్రశ్నించారు. మంచి చేయాలనుకునే వారిని అనుసరించాలనుకునే వారిని అడ్డుకోవడం ఏం నీటి అన్నారు. అందరినీ ఫోన్‌లో బెదిరిస్తున్నారని ఆరోపించారు. 50 ఏళ్లలో చేయాల్సిన అభివృద్ధి ఇదేనా అంటూ ఎమ్మెల్యేను ప్రశ్నించారు. ఆదివాసీ ప్రాంతాల్లో తన తండ్రి 50 ఏళ్లు ఆయుర్వేదిక్ డాక్టర్‌గా తిరుగుతూ మంచి చేసే వారన్నారు. ఆదివాసీలు తమను గుండెల్లో పెట్టుకున్నారని, వారి రుణం తీర్చుకోలేనిదని, తండ్రీ, కొడుకులు అధికారాన్ని అడ్డుపెట్టుకొని ఇంకా ఎంత కాలం బెదిరిస్తారని గడల ప్రశ్నించారు. బలివంతమైన సర్పము చలిచీమల చేత చిక్కి చావదే సుమతి... అన్న శతకాన్ని వినిపించారు. మరో నాలుగు నెలలు ఓపిక పట్టండి ... అన్ని సెట్ అవుతాయని చెప్పారు. గడల ప్రోగ్రాంకు వెళ్తే పదవులు పీకేస్తారా... దళిత బందు ఆపుతారా... అది చేస్తా ఇది చేస్తా అనే బెదిరింపులు ఇంకెన్నాళ్లు సాగవని ఆయన ఘాటుగా సమాధానం ఇచ్చారు. కొత్తగా కొత్తగూడెంను చూద్దామని, కొత్తగా మన నియోజకవర్గాన్ని నిర్మించుకుందామని, మీరంతా నాతో కలిసి నడవడానికి సిద్దంగా న్నారా... ఉన్నవాళ్లు చేతులెత్తండి అనగానే అక్కడి జనమంతా గడలకు మద్దతు పలికారు. ఎంతో కాలంగా అవసరమైన 24 గంటల ఉల్వనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వారం రోజుల్లోనే అమలులోకి





వస్తుందని, ఇంకా సరైన వైద్యుల పర్యవేక్షణలో మంచి సిబ్బందిని పంపిస్తామని అన్నారు. విద్య, ఆరోగ్యం, ఉపాధి, ఉజ్వల భవిష్యత్తు అందించాలనే లక్ష్యంతో ఏర్పాటు చేసిన జీఎస్ఆర్ ట్రస్టు ద్వారా గత రెండు సంవత్సరాలుగా జిల్లా పరిసర ప్రాంతాల్లో అనేక సేవా కార్యక్రమాలు చేశామని గుర్తు చేశారు. ఎంతమంది ఎన్ని ఆటంకాలు సృష్టించినా తమ ట్రస్టు ప్రజా సేవ కార్యక్రమాలు ఆగవని, తన జీవితం ప్రజా సేవకే అంకితం చేశామని ఆయన పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో ఉల్వనూరు సర్పంచ్ వాసం రుద్ర, ఉప సర్పంచ్ బర్ల లక్ష్మణ్‌రావు, జీఎస్ఆర్ ట్రస్టు సభ్యులు, అభిమానులు, స్థానికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# గ్రూప్ 4 పరీక్ష నిర్వహణకు పరీక్షా కేంద్రాలు ఏర్పాటు, సౌకర్యాలపై ప్రతిపాదనలు అందజేయాలి

- అధికారులను ఆదేశించిన జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు



కొత్తగూడెం ఎడ్యుకేషన్, మే 21 – ప్రభాతవార్త:

జూలై 1వ తేదీన తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించనున్న గ్రూప్ 4 పరీక్ష నిర్వహణకు పరీక్షా కేంద్రాలు ఏర్పాటు, కేంద్రాల్లో సౌకర్యాలపై ప్రతిపాదనలు అందజేయాలని అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు అన్నారు. గ్రూప్ 4 పరీక్ష నిర్వహణకు పరీక్షా కేంద్రాలు ఎంపికపై ఆదివారం రెవెన్యూ, విద్యా, డీపీవో, డీఆర్‌డీవో, జెడ్పీ సీఈవో, మున్సిపల్ కమిషనర్లు, తహసీల్దార్లు, ఎంపీడీవోలు, ఎంపీవోలతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. పరీక్ష నిర్వహణకు ఎంపిక చేయాల్సిన కళాశాలలు, పాఠశాలలు పరిశీలన చేసి నివేదిక అందజేయాలని అన్నారు. పరీక్ష నిర్వహణకు జిల్లాలో సుజాతనగర్, చుంచుపల్లి, కొత్తగూడెం, లక్ష్మీదేవిపల్లి, పాల్వంచ, మణుగూరు, ఇల్లెందు, భద్రాచలంలో పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ పరీక్షలకు దాదాపు 30 వేల మంది అభ్యర్థులు హాజరయ్యే అవకాశం ఉందని, పేర్కొన్న మండలాల్లో కళాశాలలు, పాఠశాలలు తనిఖీ చేపట్టి జారీ చేసిన చెక్ లిస్టు ప్రకారం ధృవీకరణ నివేదికలు అందజేయాలని అన్నారు. పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయనున్న కేంద్రాల్లో విద్యుత్, కుర్చీలు, ఫ్యాన్లు, ప్రహరీగోడలు, సీసీ కెమేరాలు, మరుగుదొడ్లు తదితర సౌకర్యాలను నివేదికలో తెలియజేయాలని అన్నారు. ఎంపిక చేసిన కేంద్రాల చిరునామా పకడ్బందీగా తెలియజేయాలని, పరీక్షకు హాజరయ్యే అభ్యర్థుల హాల్ టిక్కెట్లలో పరీక్షా కేంద్రం చిరునామా ప్రచురించనున్నందున, అభ్యర్థులు పరీక్షా కేంద్రాలు సులభంగా తెలుసుకోవడానికి వీలుగా చిరునామా స్పష్టంగా తెలియజేయాలని అన్నారు. పూర్తి నివేదికలను సోమవారం వరకు అందజేయాలని ఆదేశించారు.

ప్రతిపాదించిన పాఠశాలలు, కళాశాలల్లో పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టి పరిశుభ్రం చేపించాలని పంచాయతీ, మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. ఈ టెలీకాన్ఫరెన్స్‌లో డీఈవో సోమశేఖరశర్మ, డీపీవో రమాకాంత్, డీఆర్‌డీవో మధుసూధన్ రాజు, జెడ్పీ సీఈవో విద్యాలత, కొత్తగూడెం, ఇల్లెందు, మణుగూరు కమిషనర్లు రఘు, అంకుషావలి, ఉమా మహేశ్వరరావులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి కేసీఆర్‌ను కలిసిన ప్రభుత్వ విప్ రేగా

మణుగూరు, ప్రభాతవార్త, మే 21ః



రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావును హైదరాబాద్‌లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయం నందు ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు కలిసినట్లు ఆదివారం తెలిపారు. పినపాక నియోజకవర్గంలోని పులుసు బొంత ప్రాజెక్టు నిర్మాణంతోపాటు కొత్త చెక్‌డ్యామ్‌లను మంజూరు చేయాలని కోరినట్లు అదేవిధంగా కరకట్ట నిర్మాణ పనులు వరద బాధితుల పెడింగ్ సహాయం తదితర అంశాలను సీఎం దృష్టికి తీసుకెళ్లినట్లు అన్నింటిని పరిష్కరించాలని అధికారులకు సీఎం ఆదేశించినట్లు ఆయన తెలిపారు.

# నాగోబా దేవాలయంలో ప్రభుత్వ విప్ రేగా ప్రత్యేక పూజలు

మణుగూరు, ప్రభాతవార్త, మే 21ః



ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ఆదివారం ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండలం కేశ్లాపూర్ నాగోబా దేవాలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొలుత ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ విప్ రేగా కాంతారావుకు ఘన స్వాగతం పలికారు. సీఎం కేసీఆర్‌తోపాటు రాష్ట్రంలో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ ఉద్యోగుల సాంస్కృతిక సంక్షేమ సంఘం డివిజన్ అధ్యక్షులు పొలెబోయిన అనిల్‌కుమార్, ఉపాధ్యాయులు పడిగె అంజయ్య, సర్పంచ్ రాము, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ మార్చ్‌ను విజయవంతం చేయండి

భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త:



భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 27వ తేదీన ఉమ్మడి ఖమ్మం జిల్లా కేంద్రంలో జరిగే నిరుద్యోగ మార్చ్‌ను విజయవంతం చేయాలని బీజేపీ రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే కుంజా సత్యవతి పిలుపునిచ్చారు. భద్రాచలం పట్టణ కేంద్రంలో పార్టీ కార్యాలయంలో ఆదివారం జరిగిన నియోజకవర్గ ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడుతూ.. నిరుద్యోగ మార్చ్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్‌కుమార్ పాల్గొంటారని తెలిపారు. టీఎస్పీఎస్సీ పేపర్ లీకేజీ కేసును సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని, ఎగ్జామ్స్ రాసిన నిరుద్యోగులకు రూ.1లక్ష నష్టపరిహారం చెల్లించాలని, మంత్రి కేటీఆర్‌ను మంత్రి వర్గం నుండి బర్తర్ చేయాలనే ప్రధాన డిమాండ్లతో నిరుద్యోగ మార్చ్ నిర్వహించడం జరుగుతుందని అన్నారు. అవిపీతి. లీకేజ్, లిక్కర్ మాఫియా, కుటుంబ పాలనను అంతమొందించడం కోసం నిరుద్యోగులు, విద్యార్థులు, యువతి, యువకులు, బీజేపీ కార్యకర్తలు, అభిమానులు కదిలివచ్చి నిరుద్యోగ మార్చ్‌ను విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ అసెంబ్లీ కన్వీనర్, బిట్రగుంట క్రాంతికుమార్, మండల అధ్యక్షులు ములిశెట్టి రామ్మోహన్‌రావు, ప్రధాన కార్యదర్శి ఎక్స్‌ఎక్స్‌ఎక్స్ చక్రవర్తి, చెలుబోయిన వెంకన్న, యడవల్లి శేషగిరిరావు, మండల కార్యదర్శి కే.శ్రీను, కిసాన్ మోర్చా అధ్యక్షులు జి.జయరాజు, దళిత మోర్చా అధ్యక్షులు క్రాంతిబాబు, ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షులు పీసీ కేశవ, సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ బోడ సత్యనారాయణ, సుదర్శన్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.